9-12Pg1exHMNWJQE 1 ONG_9-12Pg1exHMNWJQE.qxd 09/Dec/25 1:04 AM Page 1


గత వారం ఢిల్లీలో బెస్ట్ సెల్లర్స్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఒంగోలు

: fb.com/vaartha Digital

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

9-12-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 308 పేజీలు: 12 వెల: 6.50



మీ ఆర్థిక అవసరాల ఆశయసాధన
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
45 years
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం



# విధ్వంసం నుండి అభివృద్ధిలోకి

**వ్యవస్థలను మళ్లీ దారిలోకి తెస్తున్నాం**

**కేంద్ర జిడిపి కంటే రాష్ట్రంలో వృద్ధిరేటు అధికం**

**పరిశ్రమల రంగంలో 12.20%, సేవల రంగంలో 11.30% వృద్ధి**

**సుపరిపాలన, సూపర్ సిక్స్‌తో సంక్షేమం: సిఎం చంద్రబాబు**



**విజయవాడ,డిసెంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** విధ్వంసమైన ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను మళ్లీ గాడిలో పెడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. టిడిపి అనేక విజయాలను చవిచూసినప్పటికి 2024 విజయం నమ్మకం, విశ్వాసంమీద వచ్చిందనితెలిపారు. సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశామన్నారు. పరీక్ష రాసినప్పుడు పిల్లలు ఎంత టెన్షన్‌గా ఉంటారో తాము అంతే టెన్షన్‌గా ఉంటామని చెప్పుకొచ్చారు. జిఎస్డీపీ విషయంలో ఎప్పటికప్పుడు సమీక్షి ంచుకుంటున్నా మని తెలిపారు. రాష్ట్రంలో గత ప్రభుత్వ నిర్వా కంతో ఐదేళ్లపాటు అభివృద్ధి ఆగిపోయిందని, ఆదాయం తగ్గిపోయిందని సిఎం చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం ఓ వైపు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తూ ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. సోమవారం సచివాల యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పలు అంశాలను ఆయన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. గత ప్రభుత్వం కేంద్ర పథకాల్లో అవకతవకలకు పాల్పడిందని, కేంద్ర నిధులను ఇతర పథకాలకు మళ్లించిందని అన్నారు. అదేవిధంగా కక్షపూరిత రాజకీయాలతో గత పాలకులు ప్రజాధనాన్ని నష్టం చేశారని చంద్రబాబు ధ్వజమెత్తారు.

2024-19 మధ్య 13.5 శాతంగా ఉన్న వృద్ధిరేటు 2019-24 మధ్య కాలంలో 10.32 శాతానికి పడిపోయిందని తెలిపారు. గత ప్రభుత్వం వారస త్వంగా ఇచ్చి వెళ్లిన 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించడానికే ఎక్కువ సమయం పడుతోందన్నారు. జనవరి 1 నాటికి ఎక్కడా చెత్త లేకుండా చేయాలని లక్ష్య ్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతీ త్రైమాసికం, ఆర్థిక సంవత్సరంలో సాధిస్తున్న రాష్ట్రస్థూల ఉత్పత్తిని ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తున్నామన్నారు. ప్రజల కోసం ఎంత కష్ట మైనా సరే బాధ్యత తీసుకుని అభివృద్ధి చేస్తామని సిఎం చంద్రబాబు స్పష్టంచేశారు. ఆస్తులను, భవి ష్యత్ ఆదాయాన్ని కూడా తాకట్టు పెట్టి గతంలో అప్పులు తెచ్చారన్న ఆయన, మూలధన వ్యయం చేయకపోవటంతో గతంలో ఎక్కడా ప్రాజెక్టులు ముందుకు వెళ్లలేదని విమర్శించారు. కూటమి అధికారంలోకి వచ్చాకే వాటిని ముందుకు తీసుకు వెళ్లగలిగామన్నారు. స్వల్ప,మధ్య, దీర్ఘకాలిక ప్రాజె క్టులపై మూల ధన వ్యయాన్ని గణనీయంగా పెంచి ప్రాజెక్టులు చేపట్టామని చంద్రబాబు తెలిపారు.

**తొలి, రెండో త్రైమాసికం ఫలితాలు విడుదల**

అలాగే 2025-26 తొలి అర్ధ సంవత్సరం (ఏప్రిల్ నుంచి సెప్టెంబర్), >>2



## వందేమాతరం.. భారత్ వికాస మంత్రం

- స్వాతంత్ర్య ఉద్యమానికి ఆ గీతమే ప్రేరణ
- నేటి తరానికి అదే నిరంతర స్ఫూర్తి
- లోక్‌సభ ప్రత్యేక చర్చలో ప్రధాని మోడీ
- జాతీయగీతాన్ని నెహ్రూ ముక్కలు చేశారని విమర్శ
- ఎమర్జెన్సీని చీకటి అధ్యాయమన్న ప్రధాని
- కాంగ్రెస్ సభ్యుల తీవ్ర అభ్యంతరం
- ఆందోళనల మధ్యే కొనసాగిన ప్రధాని ప్రసంగం

**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** వందేమాతర మంత్రం స్వాతంత్ర్య సమరోత్సాహ సమయంలో యావత్ దేశ ప్రజలకు శక్తిని, ప్రేరణను ఇచ్చింది. వందేమాతరం కేవలం రాజకీయ స్వేచ్ఛ కోసం జపించిన మంత్రం కాదని, భరత మాతను వలసవాద అవశేషాల నుంచి విముక్తి చేయడానికి రూపొందించిన పవిత్ర యుద్ధ నినాదమని ప్రధాని మోడీ అన్నారు. వందేమాతరం 150 ఏళ్ల ఉత్సవాలపై లోక్‌సభలో ప్రధాని మోడీ ప్రత్యేక చర్చ ప్రారంభించిన ఆయన, యేడాది పొడవునా వందేమాతరం వేడుకలు జరుపుకొంటున్నట్లు వివరించారు. ఇవాళ్టి చర్చలు భవిష్యత్తు తరానికి స్ఫూర్తిగా నిలుస్తాయన్న ప్రధాని, స్వాతంత్ర్య ఉద్యమానికి శక్తి, ప్రేరణనను ఇచ్చిన వందేమాతరం 150 ఏళ్ల వేడుకల్లో మనం భాగం కావడం గర్వకారణమన్నారు. వందేమాతరం.. ఆజాద్ భారత్‌కు విజన్‌గా మారిందని వెల్లడించారు. >>2

# సంక్రాంతినుంచి అన్ని సేవలు ఆన్‌లైన్

## డ్రోన్ సేవలు మరింత విస్తృత పరచాలి: ఆర్టీజిఎస్ సమీక్షలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** వచ్చే సంక్రాంతి నుంచి రాష్ట్రంలో పౌరులకు అన్ని సేవలూ ఆన్‌లైన్‌లోనే అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఈ దిశగా ఆయా శాఖలన్నీ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్టీజీఎస్‌పై సిఎం సోమవారం సమీక్ష నిర్వహించారు. సంక్రాంతి నుంచి ప్రజలకు అన్ని సేవలు ఆన్ లైన్‌లోనే అందజేయాలన్నారు. ఆన్‌లైన్‌లో సేవలు అందించడం ద్వారా ప్రజలకు సేవలు పారదర్శకంగా అందడంతో పాటు వారిలో ప్రభుత్వ పని తీరు పట్ల సంతృప్త స్థాయి పెరుగుతుందన్నారు.

ఇప్పటికీ కొన్ని శాఖలు భౌతికంగానే సేవలందిస్తున్నాయని అలాంటి శాఖలు వెంటనే తమ పంథా మార్చుకుని ప్రజలకు ఆన్‌లైన్‌లో సేవలందించేలా ఏర్పాట్లు చేసుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు. ప్రజలకు కావాల్సిన ప్రభుత్వ సేవలన్నీ, ప్రభుత్వ కార్యాలయాలకు తిరగనవసరం లేకుండా మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందజేస్తున్నామని, దీనిపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి చెప్పారు. రిజిస్ట్రేషన్ల అనంతరం డాక్యుమెంట్లు కొరియర్ ద్వారా నేరుగా సంబంధిత వ్యక్తుల ఇళ్లకే పంపే ఏర్పాట్లు చేయాలన్నారు. ఆర్టీసీ సేవలు మరింత మెరుగయ్యేలా చూడాలన్నారు. బస్టాండు ప్రాంగణం, పరిసరాలు, టాయ్‌లెట్ల వద్ద పరిశుభ్రత పాటించే విధంగా చర్యలు ఉండాలని సీఎం అన్నారు. డ్రోన్ సేవలు మరింత విస్తృత పరిచాలని, ఇందుకోసం ప్రత్యేకంగా ఒక మాస్టర్ ప్లాన్ రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

భవిష్యత్తులో డ్రోన్ల ఉపయోగం గణనీయంగా పెరుగుతుందన్నారు. పురుగు మందుల వినియోగం తగ్గించేందుకు డ్రోన్లను ఎలా వాడుకోవచ్చోననే అంశంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పారిశుధ్యం నిర్వహణ ద్వారా వ్యాధుల వ్యాప్తి లేకుండా చేయవచ్చని తెలిపారు. కొన్ని జిల్లాల్లో కొంతమంది అధికారులు మంచి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని... అలాగే కొందరు అవలంభించే మంచి పద్ధతులను గుర్తించి మిగిలిన జిల్లాల్లో కూడా అమలయ్యేలా చూడాలని సీఎం సూచించారు. ఈ సమీక్షలో సీఎస్ విజయానంద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**పి4 జీరో పావర్టీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష..**

పి4జీరో పావర్టీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష అధికారులతో సమీక్షను నిర్వహించారు.పి4 అమల్లో బంగారు కుటుంబాలకు అవసరమైన సాయంపై నిర్వహించిన సర్వేపై అధికారులతో సిఎం సమీక్షలో పలు అంశాలపై మార్గదర్శకాలు చేసారు. మార్గదర్శకులు ఈ కార్యక్రమంలో మరింతగా ముందుకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.పీ4 సర్వేలో వైద్యసాయం, ఉద్యోగం, చిరు వ్యాపారాల విస్తరణ, వ్యవసాయం, నూతన ఆవిష్కరణలు, ఉన్నత విద్య, నైపుణ్యాల పెంపుపై సాయం >>2

# నిరుపయోగ స్థలాలు ఇక వాడకం

## వాటినుంచి ఆదాయం పొందేలా ప్రణాళికలు: ప్రభుత్వం

**విజయవాడ, డిసెంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది.ఈ నిర్ణయాన్ని అనుసరించి రాష్ట్రంలో నిరుపయోగంగా ఉన్న పట్టణ. నగరపాలక సంస్థలకు చెందిన విలువైన భూములు, స్థలాలు వినియోగంలోకి రానున్నాయి. వీటి ద్వారా ఆదాయం పొందేలా పట్టణ .నగర అభివృద్ధిశాఖ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం (పిపిపి)లో వీటిని నివాస, వాణిజ్య అవసరాలకు కేటాయించనున్నారు.

రాష్ట్రంలో 123 పట్టణ స్థానిక సంస్థలు, 17 పట్టణ అభివృద్ధి సంస్థలకు వేల ఎకరాల్లో భూములు, భవనాలు ఉన్నాయి. ఇవి ఆక్రమణలకు గురవుతున్నాయి. భవనాలు నిర్వహణ లేక శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. వీటిని గుర్తించి పిపిపి విధానంలోనే కేటాయించనున్నారు. ఇప్పటికే ఆరు పట్టణాభివృద్ధి సంస్థల్లో 685.81 ఎకరాల భూములను అధికారులు గుర్తించారు. వీటిలో వివిధ వ్యాపారాల నిర్వహణ జరిగే విధంగా ఏర్పాట్లు చేయనున్నారు. ఇందుకుగానూ ఆసక్తి గల సంస్థల నుంచి ప్రతిపాదనలు ఆహ్వానిస్తున్నారు. దీనికి సంబంధించి నెలాఖరుకు మరో 10 పట్టణాభివృద్ధి సంస్థల్లో భూములు సిద్ధం చేయనున్నారు.

**ఖాళీ స్థలాల గుర్తింపు:**

పట్టణ స్థానిక సంస్థలు ప్రభుత్వంపై ఆధారపడకుండా ఉన్న వనరుల సద్వి నియోగం చేసుకోవాలి. తద్వారా ఆదాయం సాధించాలి. దీనికి సంబం ధించి సిఎం చంద్రబాబు ఆదేశాలు జారీచేశారు. పురపాలక, పట్టణాభి >>2

## ఇండిగోదే తప్పు : సిఎం చంద్రబాబు నాయుడు 2లో


మీ పాత బ్యాంక్ అకౌంట్స్‌లో ఉన్న డబ్బుని మర్చిపోయారా?



మీ సొమ్ముని తిరిగి పొందడానికి ఆర్‌బిఐ మీకు సహాయపడుతుంది.

మీ బ్యాంకులో ఉన్న (2 సంవత్సరాలకు పైగా మరియు 10 సంవత్సరాల వరకు నిష్క్రియంగా ఉన్న) ఉపయోగంలో లేని ఖాతాలలోని డబ్బు / క్లెయిమ్ చేయని డిపాజిట్లు (10 సంవత్సరాలకు పైగా) ఆర్‌బిఐ యొక్క డిఇఏ ఫండ్‌కి బదిలీ చేయబడుతుంది. మీరు లేదా మీ చట్టపరమైన వారసులు ఎప్పుడైనా దాన్ని క్లెయిమ్ చేసుకోవచ్చు.

మీ డబ్బును క్లెయిమ్ చేసుకోవడానికి 3 సులభమైన విధానాలు

1. మీ రెగ్యులర్ బ్రాంచ్ కాకపోయినా, ఏదైనా మీ బ్యాంక్ బ్రాంచ్‌ని సంప్రదించండి.
2. కెవైసి పత్రాలతో (ఆధార్, పాస్‌పోర్ట్, ఓటరు ఐడి లేదా డ్రైవింగ్ లైసెన్స్) ఫారమ్‌ను సమర్పించండి.
3. ధృవీకరణ తర్వాత మీ డబ్బును వడ్డీతో సహా స్వీకరించండి.

మీ క్లెయిమ్ చేయని డిపాజిట్లను కనుగొనడానికి

మీ బ్యాంక్ వెబ్‌సైట్‌లో వెతకండి లేదా ప్రస్తుతం 30 బ్యాంకులను కలిగి ఉన్న ఆర్‌బిఐ యొక్క UDGAM పోర్టల్ (https://udgam.rbi.org.in) లో చూడండి.

అక్టోబర్ నుండి డిసెంబర్ 2025 వరకు దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో నిర్వహించబడుతున్న అన్‌క్లెయిమ్డ్ ఆస్తులపై ప్రత్యేక శిబిరాలను సందర్శించండి.

ఆర్‌బిఐ అంటుంది... విషయాలు తెలుసుకోండి, జాగరూకంగా ఉండండి!

మరిన్ని వివరాల కోసం, https://rbikehtahai.rbi.org.inని సందర్శించండి
అభిప్రాయం కోసం, rbikehtahai@rbi.org.inకు వ్రాయండి.
క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేయండి
అధికారిక వాట్సాప్ నం. 9999041935

ప్రజా హితార్థం జారీ చేయబడింది
भारतीय रिज़र्व बैंक
RESERVE BANK OF INDIA
www.rbi.org.in


### గూడ్స్ రవాణా బంద్! నేటి నుంచి లారీ యజమానుల ఆందోళన

**విజయవాడ,డిసెంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి లారీ యజమానుల సంఘం ఆందోళన బాట పట్టింది. వాహనాల టెస్టింగ్, ఫిట్‌నెస్ ఫీజులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నిర్ణయానికి నిరసనగా.. డిసెంబరు 9 నుంచి షిప్ యార్డులు, రైల్వే షెడ్లలో గూడ్స్ రవాణా నిలిపివేస్తామని ఎపి లారీఓనర్ల సంఘం హెచ్చరించింది. 13 ఏళ్లు దాటిన వాహనాల టెస్టింగ్, ఫిట్‌నెస్ ఫీజులను కేంద్రం ఇటీవల పెంచింది. ఆ మేరకు నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే ఈ ఫీజులను తగ్గించాలని లారీ యజమానులు కోరుతున్నారు. కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్ వెంటనే నిలుపుదల చేయాలని కోరుతున్నారు. నోటిఫికేషన్ నిలుపుదల చేయక పోతే మంగళవారం అర్ధరాత్రినుంచి షిప్ యార్డులు, రైల్వేషెడ్లలో గూడ్స్ రవాణా నిలిపి వేస్తామని హెచ్చరించారు. మరోవైపు వాహనాల టెస్టింగ్, ఫిట్‌నెస్ ఫీజులపై కేంద్రం విడుదల చేసిన నోటిఫికేషన్ నిలిపి >>2

### నకిలీ మద్యం కేసు నలుగురు నిందితులు అబ్కారీ కస్టడీకి

**విజయవాడ, డిసెంబరు 8, ప్రభాతవార్త ప్రతినిధి:** నకిలీ మద్యం కేసులో నలుగురు నిందితులను కస్టడీకి అప్పగిస్తూ విజయవాడ కోర్టుఆదేశాలు జారీ చేసింది. అబ్కారీ అధికారులు నిందితులను పదిరోజులు తమ కస్టడీకి పంపాలని కోర్టును అభ్యర్థించగా.. న్యాయస్థానం అంగీక రించింది. కోర్టు ఆదేశాల మేరకు నిందితులు.. కట్టా రాజు, సయ్యద్ హాజీ, అంథా దాస్, మిథున్ దాస్‌లను ఈ నెల 11 >>2



సోమవారం ఆలయ దోపిడి వివరాలను మీడియాకు వివరిస్తున్న డిఎస్పీ శివనారాయణ స్వామి

# ఇఒ చోరీ ఘటనపై సిఎం సీరియస్

## సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు

## మురళీకృష్ణను అరెస్టు చేసిన పోలీసులు


**కదిరి, డిసెంబరు 8 ప్రభాతవార్త:** కదిరి రూరల్ పరిధిలోని గంగమ్మ గుడిలో విలువైన వస్తువులను ఇఒనే చోరీ చేసిన ఘటనపై ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో ఇఒ మురళీకృష్ణను సస్పెన్షన్ చేస్తూ దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఆలయంలోని వెండి ఆభరణాలు, విలువైన చీరలతో సహా ఇతరాత్ర విలువైన వస్తువులను అదే దేవాలయంలో ఎగ్జిక్యూటివ్ అధికారిగా విధులు నిర్వహించే మురళీకృష్ణ, కుటుంబ సభ్యులతో కలిసి ఆటోలో తీసుకెళ్తూ రెడ్ హ్యాండెడ్‌గా గ్రామస్తులకు దొరికిపోయాడు. ఆలయ ఇఒ ఇలాంటిఘటనకు పాల్పడటంపై సిఎం చంద్రబాబునాయుడు >>2

## జనవరి 19న దావోస్‌కు సిఎం చంద్రబాబు 2లో

### ముఖ్యమంత్రి పర్యటన షెడ్యూలు ఖరారు

9-12pg2exHMNWJQE 2_9-12pg2exHMNWJQE.qxd 09/Dec/25 12:55 AM Page 1




సోమవారం న్యూఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఇండిగో ప్రయాణికుల లగేజ బ్యాగ్‌లు

# ఇండిగోదే తప్పు: సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ నిబంధనలు పాటించకపోవడం వల్ల విమానాల రద్దు, ప్రయాణికుల ఇబ్బందులు ఏర్పడ్డాయని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు అన్నారు. ఇది ఎయిర్‌లైన్ మేనేజ్‌మెంట్ లోపమని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు ఎపి సెక్రటేరియట్‌లో జరిగిన ప్రెస్ మీట్‌లో ఇండిగో ఎయిర్‌లైన్స్ సంక్షోభంపై స్పందించారు. డిజిసిఎ వ్యవధి ఇచ్చినా ప్రమాణాలను ఇండిగో పాటించలేదు. దీంతో విమానాలు రద్దు అయ్యాయి, ఇబ్బందులు వచ్చాయి. క్షమాపణలు చెప్పినా ప్రయాణికులకు అసౌకర్యం కలిగిందని అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. నా హెలికాప్టర్ కూడా నిబంధనల మేరకు కొన్ని గంటలే ప్రయాణం చేస్తుందని గుర్తు చేశారు. తాము ఈ వ్యవహారాన్ని పర్యవేక్షి ంచడం లేదని చంద్రబాబు స్పష్టం చేశారు. జాతీయ మీడియాతో మాట్లాడిన ఓ టిడిపి నేత.. నారా లోకేష్ కూడా మానిటర్ చేస్తున్నారని చెప్పడం వివాదాస్పదమయింది. ఈ అంశంపై చంద్రబాబు క్లారిటీ ఇచ్చారు. తాము మానిటర్ చేయడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ సంక్షోభాన్ని త్వరలోనే పరిష్కరిస్తుందన్నారు.

# రూ.827 కోట్లు రిఫండ్

**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** ఇండిగో విమానాల టికెట్ల రీఫండ్‌కు సంబంధించి కేంద్ర విమానయాన మంత్రిత్వ శాఖ కీలక వివరాలు వెల్లడించింది. సంక్షోభం కారణంగా రద్దైన, ఆలస్యమైన విమానాల టికెట్ల రిఫండ్‌కు సంబంధించి ఇప్పటి వరకూ రూ.827 కోట్లను ఇండిగో చెల్లించినట్లు ప్రకటించింది. రెండు వారాల్లోనే ఈ మొత్తం రిఫండ్ చేసినట్లు తెలిపింది. నవంబర్ 21 నుంచి డిసెంబర్ 7 మధ్య రెండువారాల్లో మొత్తం 9,55, 591 టికెట్ల రద్దుకు సంబంధించి రూ.827 కోట్లను తిరిగి చెల్లించినట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. డిసెంబర్ 1 నుంచి డిసెంబర్ 7 మధ్య ఆరు లక్షల టిక్కెట్ల రద్దుకు సంబంధించి రూ.569 కోట్లను తిరిగి రీఫండ్ చేసినట్లు తెలిపాయి. 9,000 బ్యాగుల్లో ప్రభావిత ప్రయాణికులకు ఇప్పటి వరకూ 4,500 సామగ్రిని ఇండిగో తిరిగి ఇచ్చినట్లు పేర్కొన్నాయి. రాబోయే 36 గంటల్లో బ్యాలెన్స్ బ్యాగులను డెలివరీ చేయడమే లక్ష్యంగా ఉన్నట్లు ఎయిర్‌లైన్స్ వర్గాలు వెల్లడించాయి.

**మరికొంత గడువు కావాలి....**

విమానసర్వీసుల అంతరాయంపూ వివరణ ఇవ్వాలని డిజిసిఎ జారీచేసిన షోకాజ్‌నోటీసులకు ఇండిగో స్పందించింది. తాముచేసిన పొరపాటుకు క్షమాపణలుచెపుతున్నామని వివరించింది. ఖచ్చితమైన కారణాలు గుర్తిం చేందుకు మరికొంత సమయం కావాలనికోరింది. కొన్ని ప్రాథమిక కారణా లను అదిస్తున్నట్లు డిజిసిఎకువివరించింది. సిఇఒ, సిఒఒ సంతకాలతో కూడిన వివరణ సోమవారం డిజిసిఎకు అందించింది. పరిస్థితి సంక్లిష్టత, కార్యకలాపాలను విస్తరించిన దృష్ట్యా కచ్చితమైన కారణాలను స్పష్టంగా చెప్పలేమని తెలిపింద.ఇ మూల కారణాలు విశ్లేషించేందుకు తమకు మరింత గడువుకావాలని కోరింది. మాన్యువల్‌లో షోకాజ్ నోటీసుకు 15 రోజుల గడువు ఉందని గుర్తుచేసింది. ఆర్‌సిఎ పూర్తి అయిన వెంటనే వివరాలు అందచేస్తామని ఇండిగో తెలిపింది.

## ఖచ్చితమైన కారణాలు ఇప్పుడే చెప్పలేం: ఇండిగో

## అంతర్గత సమస్యలతోనే సంక్షోభం: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

**అంతర్గత సమస్యలతోనే ఇండిగో సంక్షోభం**

అంతర్గత సమస్యలతోనే ఈ ఇండిగో సంక్షోభం తలెత్తినట్లు కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు చెప్పారు. పార్లమెంట్ శీతా కాలసమావేశాల సందర్భంగా రాజ్యసభలో ఎంపీ ప్రమోద్ తివారీ లేవనెత్తిన ప్రశ్నకు రామ్మోహన్ నాయుడు సమాధానమిచ్చారు. ఇండిగో సంక్షోభాన్ని తేలిగ్గా తీసుకోవడంలేదు. దీనిపై ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించాం. పరిస్థితులకు అనుగుణంగా చర్యలు తీసుకున్నాం. సమస్య పరిష్కారానికి వెంటనే అప్రమత్తం చేశాం. ఇండిగో సంక్షోభానికి దాని సిబ్బంది రోస్టరింగ్, అంతర్గత ప్రణాళిక వ్యవస్థలోని సమస్యలే కారణం. ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్ నియమాలతో ఎలాంటి సమస్యలూ లేవు. అందరితో చర్చించాకే ఎఫ్‌డీటీఎల్ నిబంధనలను రూపొందించాం. నెలవరకూ సజావుగానే విమాన సర్వీసులు నడిచాయి. ఈనెల 1న జరిగిన సమావేశంలోనూ ఇండిగో ఎలాంటి సమస్యనూ లేవనెత్తలేదు. మూడవతేదీనుంచే సమస్య మొదలైంది. ఇండిగో విమానాలరద్దు, ఆలస్యం కారణంగా లక్షలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రయాణికులకు కలిగిన ఈ అసౌకర్యానికి చింతిస్తున్నాం అని అన్నారు. అదేవిధంగా ప్రస్తుత సంక్షోభం నేపథ్యంలో టికెట్ ధరలు పెంచకుండా పరిమితి విధించినట్లు ఆయన తెలిపారు.

# అన్ని సేవలు ఆన్‌లైన్

>> కోరిన బంగారు కుటుంబాలకు ఆ దిశలో మార్గదర్శకుల నుంచి సాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పేదరిక నిర్మూలన దిశలో మనం చేపట్టిన ఈ కార్యక్రమం ఇప్పటికే మంచి ఫలితాలను ఇస్తుందన్నారు. 10లక్షలకు పైగా మార్గదర్శకులు ఈ కార్యక్రమంలోకి రావాలనే లక్ష్యదిశను అధిగమించడంతో పాటు ఇప్పటికే ఉన్న బంగారు కుటుంబాలతో పాటు రెట్టింపు సంఖ్యలో కుటుంబాల అవసరతల తీరాలన్నారు.

# జనవరి 19న దావోస్‌కు సిఎం చంద్రబాబు

**విజయవాడ, డిసెంబరు 8 ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దావోస్ పర్యటన షెడ్యూల్ ఖరారైంది. వచ్చే ఏడాది జనవరి 19వ తేదీ నుంచి 23వ తేదీ వరకు దావోస్‌లో సిఎం చంద్రబాబు పర్యటించ నున్నారు. ఈ టూర్‌లో దావోస్ ఎకనామిక్ ఫోరం సదస్సుకు సిఎం హాజరుకానున్నారు. చంద్రబాబుబృందంలో మంత్రులు నారా లోకేశ్, టిజి భరత్ ఉన్నారు. ఈ మేరకు సిఎం దావోస్ పర్యటన షెడ్యూల్‌ను ఖరారైనట్లు అధికారికంగా ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. దావోస్ పర్యటనలో పలువురు పారిశ్రామికవేత్తలను సిఎం చంద్రబాబు కలిసే అవకాశాలు ఉన్నాయి. ఎపిలో పెట్టుబడులపై పారిశ్రామిక వేత్తలతో చంద్రబాబు చర్చించే అవకాశముంది.

# అబ్కారీ కస్టడీకి

>> నుంచి 15 వరకు కస్టడీలోకి తీసుకోనున్నారు ఎక్సైజ్ అధికారులు. నకిలీ మద్యం తయారీ, పంపిణీకి సంబంధించి లోతైన సమాచారాన్ని రాబట్టే దిశగా అధికారులు దర్యాప్తు చేపట్టను న్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన ఈ నకిలీ మద్యం కేసులో.. అన్నమయ్య జిల్లా సహా పలు ప్రాంతాల్లో నకిలీ మద్యం తయారీ కేంద్రాలు బయటపడటంతో ప్రభుత్వం దీనిపై విచారణకు సిట్‌ను ఏర్పాటుచేసింది. ఈకేసులో ఇప్పటికే పలు వురు నిందితులు అరెస్ట్ అయ్యారు. వారిలో జోగి రమేష్, జోగిరాము సోదరులూఉన్నారు. తాజాగా.. మరో నలుగురు నిందితుల కస్టడీద్వారా ఈ కేసుపై మరింతలోతైన విచారణజరిగి కీలక అంశాలు బయటపడే అవకాశమున్నట్లు తెలుస్తోంది.

## వారం - వర్జ్యం

09-12-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, కృష్ణపక్షం
పంచమి మ.2.35,
ఆశ్లేష రా.2.26, జ్యేష్ఠ కార్తె
వర్జ్యం : మ.2.37-4.14
దు.ఉ.8.40-9.25, 2) రా.10.04-10.49
శుభసమయం : ఉ.10.15-11.00
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం:** దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు. అనుకున్న పనులలో విజయం సాధిస్తారు. భూవివాదాలు పరిష్కార దశకు చేరుకుంటాయి.

**వృషభం:** దూరప్రాంతాల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. సాంకేతిక విద్యలపై ఆసక్తి చూపుతారు. ఉద్యోగులకు పదోన్నతులు.

**మిథునం:** శత్రువులు సైతం మిత్రులుగా మారతారు. తనఖాలు విడిపిస్తారు. వివాహాది కార్యక్రమాలలో పాల్గొంటారు.

**కర్కాటకం :** కొత్త ఋణాలు చేస్తారు. పాత ఋణాలు తీరుస్తారు. ఇంటా బయట అనుకూలంగా ఉంటుంది. ధన లాభం.

**సింహం:** స్వజనుల వలన కొన్ని ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తుంది. పనులు నిదానంగా పూర్తి చేస్తారు. నూతన విద్యావకాశాలు లభిస్తాయి.

**కన్య:** ఎవ్వరినీ ఎదిరించకుండా సర్దుకు పోవటానికే ప్రయత్నించండి. ఆరోగ్య సమస్యలు ఎదురై అధిగమిస్తారు. స్థిరాస్తి విలువ పెరుగుతుంది.

**తుల :** వృత్తి ఉద్యోగ వ్యాపార విద్యారంగంలో ఫలితాలు సానుకూలంగానే ఉంటాయి. వస్తువులు కొనుగోలు చేస్తారు.

**వృశ్చికం:** మన పని మనం చేసుకుపోతే ఏనాటికయినా అనుకూల ఫలితాలు వస్తాయని భావిస్తారు. విదేశీయాన అవకాశాలు కలిసివస్తాయి.

**ధనుస్సు:** ఇష్టం లేకపోయినా తాత్కాలి ప్రయోజనాల కొరకు కొందరితో కలసి పనిచేయక తప్పనిసరి పరిస్థితులు ఏర్పడుతాయి.

**మకరం:** పనులలో ఆటంకాలు ఎదురై చికాకు కలిగించవచ్చును. కుటుంబ సమస్యలు ఎదురౌతాయి. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడుతాయి.

**కుంభం:** పట్టుదలతో ముఖ్యమైన వ్యవహారాలు పూర్తి చేస్తారు. ఆలోచనలు మాత్రం స్థిరంగా వుండవు. వివాదాలకు దూరంగా వుండండి.

**మీనం :** కొత్త వస్త్రాలు, గృహం, స్థలం కొనుగోలు యత్నాలు వాయిదా వేస్తారు. ఋణ వత్తిడులు ఉంటాయి. ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


ఇఒ నుంచి స్వాధీనం చేసుకున్న వెండి, బంగారు, చీరెలు

# సిఎం సీరియస్

>> సీరియస్‌గా తీసుకున్నారు. ఘనటనకు పాల్పడిన ఇఒ మురళీకృష్ణను సస్పెండ్ చేయాలని దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఇఒను సస్పెన్షన్ చేస్తూ దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు ఇచ్చారు. దేవాదాయ శాఖ ఇనస్స్పెక్టర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇఒపై కేసు నమోదు చేశారు.

**ఇఒ అరెస్టు రూ.6,23,600 విలువ చేసే వస్తువులు స్వాధీనం : డిఎస్పీ శివనారాయణస్వామి**

కదిరి రూరల్ పరిధిలోని ఎర్రదొడ్డి గంగమ్మ ఆలయ ఇఒ మురళీకృష్ణను అరెస్టు చేసి అతని నుంచి రూ.6,23,600 విలువ చేసే వెండి, విలువైన చీరలు స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ శివనారాయణస్వామి తెలిపారు. సోమవారం స్థానిక రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను డిఎస్పీ వెల్లడించారు. ఎర్రదొడ్డి గంగమ్మ ఆలయంలో ఉన్నతాధికారుల ఆదేశాలు లేకుండా భక్తులు కానుకల రూపంలో ఇచ్చిన వెండి, బంగారు, చీరలను కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ ఇఒ ఆటోలో తీసుకెళ్తుండగా గ్రామస్తులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఈ విషయంపై దేవాదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఆలయ ఇఒను అదుపులోకి తీసుకుని పూర్తిస్థాయిలో విచారించి ఆలయ ఇఒ చోరీకి పాల్పడినట్లు తమ విచారణలో వెల్లడైంద న్నారు. ఇఒపై కేసు నమోదు చేసి ఐదు కెజిల వెండి రెండు గ్రాముల బంగారం, 15 చీరలు స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ తెలిపారు. ఆలయ ఇఒ మురళీకృష్ణ గతంలోకూడా తాను విధులు నిర్వహించిన తాడిపత్రిలో ఇలాంటి అక్రమాలకు పాల్పడినట్లు తెలిసిందని, ప్రస్తుతం పాలపాటిదిన్నె ఆంజినేయస్వామి, ఎర్రబదొడ్డి గంగమ్మ ఆలయంలో గతంలో హుండీ చోరీ జరిగిందని, ఇందులో కూడా అతని పాత్ర ఉన్నట్లు అనుమానాలు ఉన్నాయన్నారు. ఆలయ ఇఒ అవినీతి ఆరోపణలపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటామని డిఎస్పీ తెలిపారు. సమావేశంలో రూరల్ సిఐ నిరంజన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# గూడ్స్ రవాణా బంద్!

వేసే అధికారం రాష్ట్రాలకు ఉందని.. లారీ ఓనర్ల సంఘం చెప్తోంది. 13 ఏళ్ల దాటిన పాత వాహనాలపై ఫీజులను భారీగా పెంచడం సరికాదని.. దీనివలన గూడ్స్ రవాణా చేసే వాహనాల యజమానులపై పెనుభారం పడుతుందని లారీ ఓనర్ల సంఘం వాదిస్తోంది. నోటిఫికేషన్ నిలిపివేసే అధికారం రాష్ట్రాలకు ఉన్న నేపథ్యంలో సీఎం చంద్రబాబు నాయుడు.. దీనిపై నిర్ణయం తీసుకోవాలని లారీ ఓనర్ల సంఘం కోరింది. లేని పక్షంలో రాష్ట్రంలోని 10వేల గూడ్స్ లారీలు నిలిపివేస్తామని హెచ్చరించింది. తమపై భారం పడకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చూడాలని లారీ ఓనర్ల సంఘం కోరింది.

ఏపీ లారీ ఓనర్స్ అసోసియేషన్ తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్ర రవాణా వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపనుంది. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై.వి. ఈశ్వరరావు ప్రకటించిన వివరాల ప్రకారం, ఈ నెల 9వ తేదీ అర్ధరాత్రి నుంచి రాష్ట్రవ్యాప్తంగా రైల్వే గూడ్స్ షెడ్లు, షిప్ యార్డుల నుంచి నడిచే సుమారు 10 వేలకు పైగా గూడ్స్ రవాణా వాహనాలను ఎక్కడికక్కడ నిలిపివేయనున్నారు. లారీలు రోడ్డెక్కకపోతే ఎగుమతులు, దిగుమతులు పూర్తిగా స్తంభించిపోయి వ్యాపార వర్గాలకు, సామాన్య ప్రజలకు ఇబ్బందులు తప్పేలా లేవు. బీఎస్2, బీఎస్3 వంటి పాత వాహనాలు ఉంటే, వాటి స్పేర్ పార్ట్స్ దొరక్క ఆటోమేటిక్‌గా మేమే ఆపేస్తుంటాం. ఇప్పుడు 15 ఏళ్ల క్రితం నాటి వాహనాలు కూడా రోడ్డు ప్రమాదాలకు గురై స్క్రాప్ కిందకు వెళ్లిపోతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో పాత వాహనాలపై అదనపు భారం వేయడం తగదు. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని మార్చుకోవాలి. లేకపోతే 9వ తేదీ అర్ధరాత్రి నుంచి దాదాపు పది వేల వాహనాల కార్యకలాపాలు నిలిపివేస్తామని లారీ యాజమానుల సంఘం నాయకుడు ఈశ్వరరావు స్పష్టం చేసారు.

# నిరుపయోగ స్థలాలు ఇక వాడకం

>> వృద్ధిశాఖ కార్యాచరణ సిద్ధం చేసింది. ఈ మేరకు పుర, నగరపాలక, పట్టణాభివృద్ధి సంస్థలకు చెందిన వినియోగంలోని ఖాళీ స్థలాలు, భూములను సంబంధిత అధికారులు గుర్తిస్తున్నారు. పట్టణ నగరపాలక సంస్థల స్థలాలు, భూములను వివిధ వ్యాపారాల నిర్వహణకు కేటాయించనున్నారు. ప్రత్యేకించి శివారు ప్రాంత భూముల్లో రెసిడెన్షియల్ లేఔట్ల ఏర్పాటుకు అనుమతులు ఇవ్వనున్నారు. గోదాములు, లాజిస్టిక్ హబ్‌లు, పరిశ్రమలు, సోలార్ ప్లాంట్లు కూడా ఏర్పాటుచేసే అవకాశం ఉంది. నగరాలు, పట్టణాల మధ్యలోని విలువైన స్థలాల్లో పెట్రోలు బంకులు, దుకాణాలు, షాపింగ్ మాళ్లు, హోటళ్ల అభివృద్ధి చేసేందుకు భూములను కేటాయించనున్నారు.ఆ విధంగా పట్టణ స్థానిక సంస్థలకు తగిన ఆదాయం రానుందని అధికారులు చెబుతున్నారు. తిరుపతి, అనంతపురం, కడప, కాకినాడలో గుర్తించిన స్థలాలకు మంచి డిమాండ్ ఉంది. వీటిలో వ్యాపారాల నిర్వహణకు ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారు. విశాఖ, విజయవాడ, కర్నూలు, నెల్లూరు, గుంటూరు తదితర నగరాల్లో రెండో విడతలో వివిధ ప్రాజెక్టుల ఏర్పాటుకు టెండర్లు సైతం పిలవనున్నారు.

# 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025'కు సిఎం చంద్రబాబు శుభాకాంక్షలు

**విజయవాడ, డిసెంబరు 8, ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025కు సిఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సదస్సు విజయవంతం కావాలని ఆయన మనస్ఫూర్తిగా ఆకాంక్షి ంచారు. ఈ మేరకు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ప్రత్యేక పోస్టు పెట్టారు. "తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025కు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ వేదిక తెలంగాణ రాష్ట్రంలో వృద్ధి, ఆవిష్కరణలు, పురోగతికి సరికొత్త మార్గాలను తెరుస్తుందని ఆశిస్తున్నాను" అని ట్వీట్ చేశారు. పొరుగు రాష్ట్రంలో జరుగుతున్న కీలకమైన సదస్సుకు ఏపీ ముఖ్యమంత్రి అభినందనలు తెలపడం రాజకీయ వర్గాల్లో సానుకూల వాతావరణాన్ని సూచి స్తోంది. ఇరు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలకు ఇటువంటి సంకేతాలు దోహదం చేస్తాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## ఇసుక కుంభకోణం కేసుకు సంబంధించి సుప్రీంకోర్టులో కీలక పరిణామం

**విజయవాడ,డిసెంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో గత ప్రభుత్వం హయాంలో జరిగిన ఇసుక కుంభకోణం కేసుకు సంబంధించి సుప్రీంకోర్టులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఎన్జీటీ విధించిన రూ.18 కోట్ల జరిమానాపై జేపీ వెంచర్స్ సోమవారం సుప్రీంలో ఐఏ దాఖలు చేసింది. ఎన్జీటీ విధించిన జరిమానాను తాము చెల్లించాల్సిన అవసరం లేదంటూ సుప్రీంలో జేపీ వెంచర్స్ వాదనలు వినిపించింది. ఇసుక తవ్వకాలకు పర్యావరణ అనుమతులు తీసుకున్నది ప్రభుత్వమే కాబట్టి తాము జరిమానా ఎందుకు చెల్లించాలని వాదించింది. చిత్తూరు జిల్లాలోని ఆరణీయార్ నదీ పరీవాహక ప్రాంతాల్లో బి2 కేటగిరీలో 18 రీచ్‌లలో అక్రమంగా ఇసుక తవ్వకాలు జరిపినందుకు జేపీ వెంచర్స్‌కు ఎన్జీటీ రూ.18కోట్లు జరిమానా విధించింది. ఈ క్రమంలో ఎన్జీటీ తీర్పుపై సుప్రీంను జేపీ వెంచర్స్ ఆశ్రయించింది. ఎన్జీటీ విధించిన జరిమానాను సుప్రీంకోర్టులో డిపాజిట్ చేయాలని జేపీ వెంచర్స్‌కు ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. అయితే సుప్రీం ఆదేశాలలో సవరణ కోరుతూ తాజాగా జేపీ వెంచర్స్ ఐఏను దాఖలు చేసింది.

# జాతీయ సంస్కృత వర్సిటీ వివాదంపై హోంమంత్రి ఆగ్రహం

## ఒడిశాకు ప్రత్యేక పోలీసు బృందం

**తిరుపతి,డిసెంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో మొదటి సంవత్సరం విద్యార్థినిపై అసోసియేట్ ప్రొఫెసర్ లైంగిక వేధింపులపై హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రంగా పరిగణించారు. ఈ ఘటనకుదారితీసిన పరిస్థితులు, విద్యార్థిని ఫిర్యాదు, తదుపరి పోలీసు కేసు నమోదు విషయాలను తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడుని అడిగి తెలుసుకున్నారు. సోమవారం ఉదయం ఆమె ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడారు. లైంగిక వేధింపుల ఘటనపై ఆమె తీవ్రంగా స్పందించారు. దీంతో ఓ ప్రత్యేక పోలీసుబృందాన్ని ఒడిశాకుపంపి బాధితవిద్యార్థినితో మాట్లాడి మరిన్ని వివరాలు తెలుసుకోవాలని ఆదేశించారు. ఈ బృందం వచ్చిన తరువాత జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో వేధింపులకు గురిచేసిన అసోసియేట్ ప్రొఫెసర్‌పై చర్యలకు ఉపక్రమించాలని ఆదేశించారు. ప్రాథమిక దర్యాప్తులో బాగంగా సాక్ష్యాధారాలు, కీలక సమాచారం సేకరించాలని ఎస్పీని ఆదేశించారు.

# విధ్వంసం నుండి అభివృద్ధిలోకి

>> వృద్ధి సాధించామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రూ. 4లక్షల 377 కోట్ల విలువైన జిఎస్డీపీ నమోదు అయ్యిందని వెల్లడించారు. ఇదే సమయానికి భారతదేశ జిడిపి 8.7 శాతంగా ఉందని గుర్తుచేశారు. ఈ త్రైమాసికంలో జిఎస్డీపీ గత యేడాదితో పోల్చుకుంటే 1.11 శాతం పెరిగిందన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ అనుబంధ రంగాల జివిఎ 10.70 శాతం, పరిశ్రమల రంగం 12.20 శాతం, సేవల రంగం 11.30 శాతం వృద్ధి నమోదైందని తెలిపారు. గత పాలకుల విధ్వంస పాలన వల్ల గ్రోత్ రేట్ తగ్గి రూ.7 లక్షల కోట్ల జిఎస్డీపీ కోల్పోయామని ఆగ్రహం వ్యక్తంచేశారు. గ్రోత్ రేట్ లేకపోవటం వల్ల రూ. 76,195 కోట్ల ఆదాయం కోల్పోయామన్నారు. గత ప్రభుత్వంలో ఎక్కువ వడ్డీలకు అప్పులు తేవటం వల్ల ప్రజాధనానికి నష్టం కలుగుతోందని ఆక్షేపించారు. రుణాల రీషెడ్యూలింగ్ చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. బ్రాండ్ తగ్గి, వడ్డీ రేటు పెరిగటం వల్ల రెవెన్యూ జీఎస్డీపీలో రాష్ట్రం చాలా నష్టపోయిందని చంద్రబాబు తెలిపారు.

**ప్రజల చేతుల్లోకి పాలన :**

సుపరిపాలన ద్వారా ప్రజల వద్దకు వెళ్లామని, వాట్సప్ గవర్నెన్సు ద్వారా ప్రజల చేతుల్లోకి పాలనను తీసుకెళ్లామని గుర్తుచేశారు. గత ప్రభుత్వం పిపిఎలు రద్దు చేయడం వల్ల ఎలాంటి విద్యుత్ వాడుకోకుండా రూ.9 వేల కోట్లు చెల్లించాల్సి వచ్చిందని ఆరోపించారు. 950 టిఎంసిల నీరు నేటికి రిజర్వాయర్లలో నిల్వఉందన్నారు. ఎస్ఐపిబిల ద్వారా రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులకు పైగా ఆమోదం తెలిపామన్నారు. అస్తవ్యస్తం చేసిన విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు సంస్కరణలు తీసుకువచ్చామన్నారు. గత పాలకులు విద్య శాఖలోనూ బిల్స్ పెండింగ్ పెట్టారని మండిపడ్డారు. పల్లెపండుగ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. 25 ఏళ్ల క్రితం రూపొందించిన పాలసీల కారణంగా తెలంగాణ రాష్ట్రం ఇప్పుడు ఆదాయం సాధిస్తోంది. విభజన తర్వాత వ్యవస్థీకృతంగా ఎపికి వచ్చిన ఇబ్బందులను సరి చేసే సమయంలో వైఎస్సార్సీ వచ్చి రాష్ట్రాన్ని విధ్వంసం చేసింది. తెలుగు రాష్ట్రాలు ఎప్పుడూ అభివృద్ధి సాధించాలని ఇవాళ కూడా ట్వీట్ చేశాను. ఎక్కువ వడ్డీకి అప్పులు తెచ్చి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు. ఇప్పుడు రీషెడ్యూలు చేస్తున్నాం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, విద్యుత్ సహా వివిధ మౌలిక సదుపాయాలు కల్పించటం వల్ల పరిశ్రమల రంగంలో వృద్ధి నమోదైంది. రాష్ట్రంలో నీటి భద్రత, అగ్రిటెక్, లాజిస్టిక్స్ వ్యయం తగ్గింపు, ప్రాడెక్టు పర్ఫెక్షన్, డీప్ టెక్ లాంటి 10 సూత్రాలను సమర్థంగా అమలు చేస్తున్నామని అన్నారు.

**ఎపి బ్రాండ్ పునరుద్ధరణ**

వచ్చే ఏడాది కూడా విద్యుత్ చార్జీలు పెంచకుండా సమర్థత పెంచుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. భూమినే జలాశయంగా మార్చుకుని భూగర్భజలాలు పెంచుతున్నామన్నారు. ఎపి బ్రాండ్ పునరుద్ధరించి తిరిగి పెట్టుబడులు రాబడుతున్నట్లు వివరించారు. గత ప్రభుత్వం విధ్వంసం చేసిన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టే యత్నం చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర విభజన తరువాత టిడిపి అయిదేళ్ల అధికారంలో ఉందన్నారు. ఇక్కడ సరాసరి జీఎస్టీ 13.5 శాతం సాధించామని... కేంద్ర జిఎస్డీపీ కన్నా ఎక్కువ సాధించామని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక 12.02 శాతం వృద్ధి సాధించామని.. ఆల్ ఇండియా లెవల్‌లో 9.8 శాతంగా ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

**సుపరిపాలన, సూపర్ సిక్స్ సమన్వయం**

ఈ ఆర్థిక సంవత్సరం రెండో క్వార్టర్ జూలైసెప్టెంబర్ మధ్య జిఎస్డీపీ ఫలితాలు వచ్చాయని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గాడిన పడుతుందా అని ఎందరో అనుమానం వ్యక్తం చేశారని గుర్తుచేశారు. చేయలేమని పారిపోమని మాత్రం హామీ ఇచ్చి నిరంతరం కష్టపడ్డామని చెప్పారు. సుపరిపాలన, సూపర్6 రెండింటినీ సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్తున్నామని వెల్లడించారు. వ్యక్తులు చేసిన తప్పులకు వ్యవస్థల్లో మార్పులకు కేంద్రం శ్రీకారం చుట్టిందన్నారు. నిరుపయోగం చేసిన 93 కేంద్ర ప్రభుత్వ పథకాలను తిరిగి పునరుద్ధరించామని సిఎం చంద్రబాబు తెలిపారు.

**రాజకీయ ముసుగులో నేరాలు**

బురద చల్లితే కడుక్కునే పరిస్థితుల్లో లేమని, ప్రక్షాళన చేసేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంచేశారు. రాజకీయ ముసుగులో నేరాలు చేసిన వ్యక్తుల పై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. పరకామని చోరీని ఎవ్వరూ సమర్థించరని తేల్చిచెప్పారు.

దేవుడి డబ్బుల కాపలా దారులు తప్పులు చేస్తే ఎలా అని ప్రశ్నించారు. దేవుడి మీద నమ్మకం ఉంది కాబట్టే ఒక వ్యాపారి రూ.122 కోట్లు బంగారం వెంకటేశ్వర స్వామికి ఇచ్చారని గుర్తుచేశారు. ఓ దేవాలయంలో ఇఒ చోరీ చేస్తే తక్షణం సస్పెండ్ చేశామని చంద్రబాబు తేల్చిచెప్పారు. కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి ఆలయంలోనే చోరీ జరిగితే అది చిన్నదని ఎలా సమర్థిస్తారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

నాసిరకం ప్రసాదాన్ని భక్తులకు ఇచ్చిన దానిని కూడా సమర్థిస్తారా అని నిలదీశారు. ఇలాంటి వాటినా సమర్థిస్తున్న వ్యక్తులు ప్రతిపక్షంలో ఉన్నారని ఆక్షేపించారు. ఇలాంటి వారితో రాజకీయం చేయడానికి సిగ్గు అనిపిస్తోందని ఆవేదన వ్యక్తంచేశారు. హైదరాబాద్ నుంచి మద్యం సేవిస్తూ వచ్చి ప్రమాదంలో మరణిస్తే, ఆ ఘటనను కూడా హత్యకింద చిత్రీకరించే ప్రయత్నం చేశారని దుయ్యబట్టారు. వైఎస్సార్సీ తలాతోకలేని పార్టీ అన్నారు. జగన్ కేవలం అభివృద్ధిని చూసి దుగ్ధతో మాట్లాడుతున్నారన్నారు.

# భారత్ వికాస మంత్రం

>> జననీ జన్మభూమిశ్చ అన్న రాముడి మాటలకు మరోరూపం వందేమాతరం అంటూ భావోద్వేగానికి గురయ్యారు. 1875లో బంకించంద్ర చటోపాధ్యాయ రాసిన ఈ పాట ప్రయాణాన్ని స్వాతంత్ర్య పోరాటంలో దాని పాత్ర, వందేమాతరం దేశాన్ని ఐక్యంగా బంధించే భావోద్వేగ ప్రవాహంగా మారిందని మోడీ వివరించారు. వందేమాతరంకు 50 ఏళ్లు నిండిన సమయంలో దేశంలో అప్పుడు బ్రిటీషు పాలనలో ఉందని, ఇక వందేళ్లు నిండిన సమయంలో అప్పుడు దేశంలో ఎమర్జెన్సీ ఉందని ప్రధాని పేర్కొన్నారు. ఇవాళ మనం ఇక్కడ కూర్చున్నామంటే, లక్షలాది మంది వందేమాతం ఆలపించడం వల్లే అని, వాళ్లంతా స్వాతంత్ర్యం కోసం పోరాడారని తెలిపారు. బ్రిటీష్ పాలకులు గాడ్ సేవ్ ద క్వీన్ అన్నగీతాన్ని ప్రతిఇంటికి తీసుకెళ్తున్న సమయంలో వందేమాతరం గీతాన్ని రాసినట్లు ప్రధాని మోడీ తెలిపారు. వందేమాతరం కేవలం రాజకీయ స్వేచ్ఛా మంత్రం కాదు అని, బ్రిటీష్ పాలకుల ఆధీనం నుంచి భరతమాత స్వేచ్ఛ కోసం జరిగిన పవిత్ర యుద్ధం అన్నారు. వందేమాతరం రచించిన సమయంలో భారతదేశంలోని ప్రతీ ఇంట్లో బ్రిటిష్ జాతీయ గీతమైన "గాడ్ సేవ్ ద క్వీన్"ను ఆలపించేలా చేయాలని యత్నించారని మోడీ గుర్తుచేశారు. వందేమాతరానికి 50 ఏళ్లప్పుడు దేశం బ్రిటిష్ పాలనలో ఉందని, అది వందేళ్లు పూర్తిచేసుకున్నప్పుడు దేశం ఎమర్జెన్సీలో ఉందని వివరించారు. ఆ విధంగా బెంగాల్ మేధో సంపత్తి దేశానికి ప్రేరణనిచ్చిందన్న మోడీ, బ్రిటిష్ దాన్ని విచ్ఛిన్నం చేయాలనే కుట్రతో విభజించు పాలించు విధానాన్ని తీసుకువచ్చారని తెలిపారు. 1905లో వారు బెంగాల్‌నైతే విభజించారు, కానీ వందేమాతరం ఒక దృఢమైన రాయిలా నిలిచి దేశ ఐక్యతకు స్ఫూర్తినిచ్చిందని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే వందేమాతరం గేయంపై కవితలు చదివి వినిపించారు.

**కాంగ్రెస్‌పైనా, నెహ్రూపైనా ఆరోపణలు**

వందేమాతర జాతీయ గీతంపైనా కాంగ్రెస్, జవహర్ లాల్ నెహ్రూ దాడి చేశారని మోడీ ఆరోపించారు. వందేమాతరం ముస్లింలను రెచ్చగొట్టేలా ఉందని జవహర్ లాల్ నెహ్రూ భావించారని ప్రధాని అన్నారు. జాతీయ గేయం వందే మాతరాన్ని కాంగ్రెస్ ముక్కలుముక్కలు చేసిందని, ఎందుకంటే ముస్లింలను రెచ్చగొడుతుందన్న ఉద్దేశంతో ఆ గేయాన్ని ముక్కలు చేశారని మోడీ అన్నారు.

ప్రధాని వ్యాఖ్యలపై కాంగ్రెస్ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆందోళనల మధ్యే ప్రధాని మోడీ తన ప్రసంగాన్ని కొనసాగించారు. జాతీయ గేయాన్ని ముక్కలు చేసిందెవరన్న విషయాన్ని రాబోయే తరాలకు తెలియజేయాలని, మొహమ్మద్ అలీ జిన్నా నేతృత్వంలోని ముస్లిం లీగ్ 1937లో వందేమాతరం గేయానికి వ్యతిరేకంగా ఆందోళన చేపట్టిందని, కానీ కాంగ్రెస్ పార్టీ, నెహ్రూ ఆ ఉద్యమాన్ని వ్యతిరేకించలేదని, బదులుగా వందేమాతరం గీతాన్ని ముక్కలు చేశారని ఆరోపించారు. గేయంలో ఉన్న హిందూ దేవతల ప్రస్తావన ముస్లింలకు నచ్చడం లేదని, అందుకే పూర్తిగేయాన్ని వాడవద్దు అని అప్పట్లో నెహ్రూ పేర్కొన్నట్లు తెలుస్తోంది. వందేమాతరం గీతంతో విభజన చేపట్టిన కాంగ్రెస్ పార్టీ.. ఎప్పుడో దేశవిభజనకు బీజం వేసిందని మోడీ తన ప్రసంగంలో అన్నారు. వందేమాతరం రాసిన వేళ భారతదేశం బానిసత్వంలో ఉందని, 100 ఏళ్లు పూర్తయిన వేళ భారత్ రాజ్యాంగం గొంతు నొక్కేశారని, 1975లో ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించారని మోడీ గుర్తుచేశారు. వందేమాతర గీతం గొప్పతనాన్ని పునరుద్ధించుకునే గొప్ప అవకాశం ఇప్పుడు వచ్చిందని చెప్పారు. ఈ అవకాశాన్ని వదులుకోరాదని సూచించారు. దేశాన్ని ఏకతాటిపై నడిపించిన వందేమాతర గీతానికి పునర్వైభవం రావాలని, ఇవాల్టి చర్చలు భవిష్యత్ తరానికి స్ఫూర్తి కావాలని, 2047 వికసిత్ భారత్ నెరవేరాలంటే వందేమాతరం స్ఫూర్తి అవసరమని ప్రధాని ఉద్బోధించారు.

**బంకిమ్ దా కాదు.. బంకిమ్ బాబు..**

ప్రధాని ప్రసంగంలో బంకిమ్ గురించి ప్రస్తావిస్తూ.. బంకిమ్ దా అని మోడీ అనగా, బెంగాలీ ప్రఖ్యాత కవి, కంపోజర్‌ను బంకిమ్ దా అని పిలవడాన్ని.. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సౌగత రాయ్ తప్పుపట్టారు. బంకిమ్‌ను దాతో సంబోధించడాన్ని ఆయన వ్యతిరేకించారు. దా అంటే బెంగాలీలు దాదా అని అంటే సోదరులను, స్నేహితులను సంబోధించేందుకు ఆ పదాన్ని వాడుతుంటారు. ప్రధాని మోడీ తనప్రసంగంలో బంకిమ్ దా అనడం అగౌరవపరచడమే అవుతుందని, బంకిమ్ దా అనడంకాదు, బంకిమ్ బాబు అని పిలవాలని తృణమూల్ ఎంపి సూచించారు. ఎంపి సౌగత్‌రాయ్ చేసిన సూచనకు ప్రధాని మోడీ తక్షణమేస్పందించారు. సరే బంకిమ్ బాబు అనిపిలుస్తానని, థ్యాంకూ.. మీ మనో భావాలను గౌరవిస్తానని ప్రధాని మోడీఅన్నారు. ఆ తర్వాత తన ప్రసంగంలో టిఎంసి ఎంపిపై వ్యంగ్యాస్త్రం వేశారు. మిమ్మల్ని దాదా అని పిలవవచ్చా అన్నారు. దీనికేమైనా అభ్యంతరాలు ఉన్నాయా అని ప్రధాని అన్నారు.

09-12Pg3exHMNWJQEP_09-12Pg3exHMNWJQEP.qxd 12/9/2025 1:24 AM Page 1



### అలిపిరి నుండి ఆనందనిలయం వరకు

# సంతృప్తికర సేవల దిశగా అడుగులు

**తిరుమల,డిసెంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం దేశవిదేశాల నుండి తిరుమలకు వస్తున్న భక్తులకు మరింత సంతృప్తికరంగా స్వామివారి దర్శనం చేయించే విధానం, అలిపిరిలోఅడుగుపెడితే ఆనందనిలయంలోనికి చేరుకునే వరకు పూర్తిస్థాయిలో భక్తుల సౌకర్యాలపై టిటిడి దృష్టి సారించింది. సామాన్యభక్తులు నేరుగా తిరుమలకు చేరుకున్నా వారికి సాధ్యమైనంతవరకు ఎన్నిగంటల్లోపే దర్శనం చేయించవచ్చనే కోణంలో ప్రయోగాత్మక పరిశీలనలు మొదలయ్యాయి. వారాంతం రోజుల్లో, ప్రత్యేక పర్వదినాల్లో, విశేషమైన రోజుల్లో 1.30లక్షలమందివరకు భక్తులు చేరుకుంటే శిలాతోరణం, పాపవినాశనంమార్గం, కృష్ణతేజ విశ్రాంతి గృహం, సేవాసదన్ ప్రాంతాల్లో వెలుపల క్యూలైన్లలో ప్రవేశించే భక్తులను వీలైనంత వరకు దగ్గరగా అనుమతించేలా కూడా ఈ కసరత్తు చేస్తున్నారు. తిరుమలకు ప్రతిరోజూ లక్షమందివరకు సామాన్యభక్తులు వస్తున్నారు. రోజుకు 15వేలనుండి 20వేలమంది వరకు సర్వదర్శనం టైమ్‌స్లాట్ భక్తులు, మరో 25వేలమంది వరకు ప్రత్యేక ప్రవేశదర్శనాలు భక్తులు, వీరేగాక మరో మూడువేలమంది వరకు వివిఐపి బ్రేక్ దర్శనాలు, 30వేలమందినుండి 40వేలమందివరకు సామాన్యభక్తులు కొండకు చేరుకుంటున్నారు. గంటల తరబడి క్యూలైన్లలో, కంపార్టు మెంట్లలో నిరీక్షణ తప్పడంలేదు.పైగా సాధారణరోజుల్లో



శ్రీవారి దర్శనానికి 10నుండి 12గంటలు సాధారణ సర్వ దర్శనం నిరీక్షించాల్సి వస్తుండగా టైమ్ స్లాట్ భక్తులు ఆరేడుగంటలు సమయం పడుతోంది. వీటన్నిటి వల్ల భక్తులకు దర్శన కష్టాలు తప్పడంలేదు. సామాన్యభక్తుల దర్శన సమస్యలకు చెక్‌పెట్టేందుకు కృత్రిమ మేధస్సు(ఏఐ)ను వినియోగించుకోవాలని టిటిడి కసరత్తు వేగవంతం చేసింది. ఇందుకోసం దేశంలోనే తొలిసారి వైకుంఠం క్యూకాంప్లెక్స్- 1లో 25వ కంపార్టు మెంట్‌లో ఏఐ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్(ఐసిసిసి) కేంద్రీకృతం చేసి నిరంతరం విజిలెన్స్ విభాగం పర్య వేక్షిస్తోంది. అక్కడ నుండే తిరుమలకు భక్తులు వస్తున్న వాహనాలతో బాటు సంఖ్యను వారి కదలికలను నిశితంగా పరిశీలిస్తోంది. వెలుపల క్యూలైన్లతోబాటు వైకుంఠం కంపార్టుమెంట్లలో భక్తుల రద్దీ నియంత్రణ, భద్రతపై కూడా దృష్టి పెడుతున్నారు. ఐసిసిలో పెద్ద డిజిటల్ స్క్రీన్‌లు, అలిపిరి నుండి ఆనందనిలయం వరకు అన్ని విభాగాలకు చెందిన సిసికెమెరాల పనితీరు పర్యవేక్షణ చేస్తున్నారు. సాంకేతిక సిబ్బంది పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు దర్శన సమయం, కంపార్టుమెంట్ల స్థితి, క్యూలైన్ల కదలికలను అధికారులకు వాస్తవ పరిస్థితులను తెలియ జేస్తున్నారు. కొత్తగా అమర్చిన సిసికెమెరాలతో అలిపిరి వద్ద నుండే భక్తుల రద్దీని ఏఐ అంచనా వేస్తుంది. క్యూలైన్లలో ఎంతమంది భక్తులు ఉన్నారు,ఎంత సమయం వారు నిరీక్షిస్తున్నారు, సర్వదర్శనం పరిస్థితి తదితర అంశాలను ట్రాక్‌చేస్తున్నారు. ముఖ గుర్తింపు పరికరాలద్వారా భక్తులను గుర్తించడం కూడా సులభమైంది. తప్పిపోయిన భక్తులను క్షణాల్లోకనిపెట్టే వ్యవస్థ అందుబాటులో ఉంది. క్యూలైన్లు, వసతి ఇతర సౌకర్యాలను వాస్తవ పరిస్థితులలో చిత్రాలతో చూపుతోంది. కొండపై రద్దీ ఉన్న ప్రాంతాల్ని రెడ్‌స్పాట్లుగా చూపడంతోబాటు చర్యలకు సంకేతాల్నిస్తుంది. ఆన్‌లైన్ నిరంతరం పర్యవేక్షిస్తూ ఎప్పటి కప్పుడు భక్తుల అనుభవాలను తెలుసుకుని శ్రీవారి దర్శనాన్ని మరింత సౌకర్యవంతం చేసేందుకు చూస్తున్నారు. ఇంటిగ్రేటెడ్‌కమాండ్ కంట్రోల్ సెంటర్ పనితీరు, ప్రస్తుత పరిస్థితులను మీడియా ప్రతినిధులకు వివరించారు.

# తిరుమల సమాచారం

## 16 నుండి సుప్రభాతసేవకు బ్రేక్

### - ఆలయంలో తిరుప్పావై ప్రవచనాలతో వెంకన్న మేల్కొలుపు



**తిరుమల,డిసెంబర్8 ప్రభాతవార్తప్రతినిధి :** వైఖానస ఆగమోక్తంగా పూజలందు కుంటున్న తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామికి వేకువజామున నిర్వహించే సుప్రభాతసేవ ఈనెల 16వతేదీ నుండి రద్దుచేశారు. ఆ స్థానంలో ధనుర్మాసం సందర్భంగా నెలరోజులపాటు గోదాదేవి తిరుప్పావై పాశురాలను వేదపండితులు ,ఆలయ అర్చకులు పారాయణం చేసి శ్రీవారిని మేల్కొలుపుతారు. ప్రతి ఏడాది ధనుర్మాసంలో సుప్రభాతసేవ స్థానంలో తిరుప్పావై పాశురాలు పఠించడం ఆనవాయితీ. తిరుమల, తిరుపతితో పాటు దేశవ్యాప్తంగా 233 కేంద్రాలలో తిరుప్పావై పారాయణం జరుగుతుంది. ఈనెల 16 నుండి 2026 జనవరి 14వ తేదీ వరకు పండితులు తిరుప్పావై ప్రవచనాలు చేయనున్నారు. టీటీడీ ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఇందుకోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా తిరుపతితో పాటు ఆంధ్రప్రదేశ్ 76 కేంద్రాలు, తెలంగాణ 57కేంద్రాలు, తమిళనాడు 73, కర్ణాటక 21, పాండిచ్చేరి 4, న్యూఢిల్లీ, ఒడిశాలో ఒక్కొ కేంద్రంలో తిరుప్పావై ప్రవచనాలు నిర్వహించనున్నారు. తిరుమల శ్రీవారి ఆలయంలోనూ ధనుర్మాసంలో సుప్రభాతం బదులు తిరుప్పావై నివేదించడం విశేషం. తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరం, కెటి రోడ్డులోని శ్రీ వరదరాజస్వామిలో ఆలయంలో తిరుప్పావై ప్రవచనాలు పారాయణం చేస్తారు. 12 మంది ఆళ్వార్లలో ఒకరైన గోదాదేవి ధనుర్మాసం వ్రతం చేశారు. ఈ వ్రతం చేయడం వల్ల దేశం సమృద్ధిగా, సుభిక్షంగా ఉంటుంది. ద్వాపరయుగంలో గోపికలు ఈ వ్రతాన్ని ఆచరించి శ్రీకృష్ణుని కృపకు పాత్రులయ్యారని భాగవతం దశమ స్కంధంలో పేర్కొనబడింది. ఈ తిరుప్పావై సారాంశం భగవంతుని కైంకర్యం చేయడమే. దేశవ్యాప్తంగా గల అన్ని వైష్ణవ దేవాలయాలలో తిరుప్పావై శాత్తుమొర నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

## బ్రహ్మోత్సవాల తరహాలో వైకుంఠ ఏకాదశి, ద్వాదశి రోజుల్లో సేవలు

### - భక్తుల భద్రతకు ప్రాధాన్యత : ఎస్పీ సుబ్బరాయుడు





**తిరుమల,డిసెంబర్8 ప్రభాతవార్తప్రతినిధి :** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామికి జరిగిన బ్రహ్మోత్సవాలను విజయ వంతంగా నిర్వహించడం వెనుక పోలీసుశాఖ నుండి సహకారం అందించినట్లే రానున్న వైకుంఠ ఏకాదశి,ద్వాదశి పర్వదినాల్లోసేవలందించాలని తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు సూచించారు. ఆ రెండురోజులతోబాటు జనవరి 1న కూడా భక్తులు అశేషంగా తిరుమలకు వచ్చే అవకాశం ఉన్నందున భద్రత పరంగా, భక్తులకు సేవలందించే విషయాలపై సోమవారం సాయంత్రం తిరుపతిలో పోలీస్ అధికారులతో సమీక్షించారు. తిరుపతి అదనపు ఎస్పీలు రవిమనోహరచారి, రామకృష్ణ, నాగసుబ్బన్న, కులశేఖర్, ఎస్‌బి డిఎస్పీ జె.వెంకటనారాయణ, డిఎస్పీలు విజయశేఖర్, భక్తవత్సలం, శ్యామ్‌సుందర్, రామకృష్ణమాచారిలతో కలసి ఎస్పీ సుబ్బరాయుడు సమావేశం నిర్వహించారు. వైకుంఠద్వార దర్శనాల కారణంగా తిరుమలలో పెరగనున్న భక్తుల రద్దీని దృష్టిలోపెట్టుకుని ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ స్థలాలు, క్యూలైన్ల నియంత్రణ, చిన్నపిల్లలు,వృద్ధులు తప్పిపోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, హెల్ప్‌డెస్క్‌లు,ప్రత్యేక టీమ్‌లు విజిలెన్స్ సిబ్బందితో సమన్వయంగాపనిచేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో క్విక్‌రెస్పాన్స్ టీమ్స్, వైద్యసిబ్బంది సేవలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.

### తిరుపతి సంస్కృత వర్సిటీ ఘటన

### బాధ్యులను వదలం: హోంమంత్రి అనిత

**విజయవాడ,నవంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో విద్యార్థినిపై జరిగిన లైంగిక దాడి ఘటనపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రంగా స్పందించారు. ఈ కేసు దర్యాప్తు పురోగతిపై తిరుపతి ఎస్పీ, ఇతర పోలీసు ఉన్నతాధికారులతో ఆమె ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ ఘటనలో నిందితులు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారని హోంమంత్రి తెలిపారు. తిరుపతి ఎస్పీ స్వయంగా ఈ కేసును పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. బాధితురాలికి న్యాయం చేయడమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని మంత్రి అనిత పునరుద్ఘాటించారు. మహిళల భద్రతకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ఇలాంటి దారుణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ

# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రతిష్టను దిగజార్చేందుకు భారీ కుట్ర

### పాలకవర్గ విధానాల ఫలితమే ఇండిగో సంక్షోభం: సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బివి రాఘవులు

**విశాఖపట్నం, డిసెంబర్ 8, ప్రభాతవార్త :** రూ. లక్షల కోట్లు పెట్టు బడులు, లక్షల ఉద్యోగాలంటూ చంద్రబాబు ప్రభుత్వం కబుర్లు చెప్పి అందుకు తగ్గట్లు కార్యాచరణ లేకుండా వ్యవహరిస్తుందని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివిరాఘవులు ఎద్దేవా చేశారు. సోమవారం జగదాంబ జంక్షన్ సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గతంలో వేల ఏకరాల భూములను రైతుల నుంచి తీసుకున్నా, ఏ పరిశ్రమా రాలేదని, భూముల కోసం తప్ప పెట్టుబడి ఆసక్తి కనిపించడం లేదన్నారు. ఐటి మంత్రి లోకేష్ కూడా గడచిన 17 నెలల్లో రూ.20లక్షల కోట్లు పెట్టుబడులను తెచ్చామన్నారని, ఈ డబ్బంతా ఎక్కడికి వెళ్లిపోయిందో చెప్పాలని కోరారు. 20ఏళ్ల క్రితం రైతులు నెల్లూరు జిల్లా కృ?పట్నంలో అదానీ కోసం 2800 ఎకరాలు, కాకినాడలో సెజ్ ల పేరుతో 10వేల ఎకరాలు, అనంతపురంలో 8వేల ఎకరాలు లేపాక్షి కోసం, ప్రకాశం జిల్లా పనుకొండలో 80వేల ఎకరాలు ఇచ్చారన్నారు. ఈ భూములన్నీ పెట్టుబడిదారుల స్పెక్యులేషన్ వ్యాపారానికి వాడుకున్నారు తప్ప, పరిశ్రమలు రాలేదని, భూములిచ్చిన రైతులకు ఏం పరిహారం ఇచ్చారంటూ ప్రశ్నించారు. డేటా సెంటర్లలో వచ్చే ఉద్యోగాలు 300 కంటే మించవని, గూగుల్ కి చౌకగా నీరు, విద్యుత్ ఇవాల్సిన అవసరం లేదన్నారు.

ఆదాని, టాటా కోసం కాకుండా, నిజంగా ఉపాధి కల్పించాలనుకుంటే ఉపాధి స ష్టించగల ఫుట్వేర్, గార్మెంట్, టెక్స్టైల్ ఇండస్ట్రీ, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు పెట్టాలని రాఘవులు డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రతిష్టను దిగజార్చి, కార్మికుల జీతాల్లో కోత పెట్టడానికి యాజమాన్యం ఉత్పత్తితో లింకు పెట్టి ఉద్యోగాలను కార్మికులు అంతిమంగా వదులుకునేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యాజమాన్యం కుట్ర చేస్తున్నాయని మండిపడ్డారు. దేశంలోని కీలక రంగాల్లో ప్రభుత్వ ఆధిపత్యం ఉండి తీరాలని ప్రైవేట్ వాళ్ల పెత్తనానికి వదిలేస్తే తాజాగా నెలకొన్న విమానయాన రంగం ఎలా కకావికలం అయ్యిందో దేశం అంతా చూస్తుందని తెలిపారు. ఇది కచ్చితంగా పాలకవర్గ విధానాల వల్ల వచ్చిన సంక్షోభమన్నారు. కేంద్రం స్పందించకపోవడం వెనుక ప్రైవేట్ విమాన యాన సంస్థతో కుమ్మక్కయిందా?

అని ప్రశ్నించారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె లోకనాథం, జిల్లా కార్యదర్శి ఎం జగ్గ నాయుడు పాల్గొన్నారు.

# వ్యక్తిత్వ హక్కులపై ఢిల్లీ కోర్టుకు జూ.ఎన్టీఆర్

**విజయవాడ,డిసెంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** టాలీవుడ్ స్టార్ హీరో నందమూరి తారకరామారావు(జూనియర్ ఎన్టీఆర్)తాజాగా ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఆయన వ్యక్తిగత హక్కులకు భంగం కలిగించేలా సోషల్‌వీడియాలో పోస్టులు చేస్తున్నారని, అలాంటి పోస్టులు క్రియేట్ చేసే వారిపై చర్యలు తీసుకోవాలని పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సోమవారం విచారణ జరిపిన జస్టిస్ మన్మీత్ ప్రీతమ్ సింగ్ అరోరా, సదరు ఖాతాలపై విచారణ జరిపి నిందితులపై మూడు రోజుల్లోగా చర్యలు తీసుకోవాలని సోషల్ మీడియా సంస్థలను ఆదేశించారు., ఎన్టీఆర్ వ్యక్తిగత ప్రతిష్ఠ, హక్కులకు భంగం కలిగించేలా, ఆయన వ్యక్తిత్వాన్ని కించపరిచేలా సోషల్‌మీడియా, ఈ కామర్స్ ప్లాట్ ఫామ్స్ లో అనేక పోస్టులు వైరల్ అవుతున్నాయని అలాంటి వాటిపై చర్యలు తీసుకోవాలని ఎన్టీఆర్ తరపు న్యాయవాది జె.సాయిదీపక్ ఈ సందర్భంగా న్యాయస్థానాన్ని కోరారు. పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన న్యాయస్థానం, 2021 ఐటీ చట్టం ప్రకారం సదరు ఖాతాలపై విచారణ జరిపి నిందితులపై 3 రోజుల్లోగా చర్యలు తీసుకోవాలని ఆయా సోషల్ మీడియా సంస్థలను కోర్టు ఆదేశించింది.వ్యక్తిగత హక్కులకు భంగం కలిగేలా ఉన్న అభ్యంతరకర పోస్టుల వ్యవహారంలో, అలాంటి పోస్టులను తొలగించాలని ముందుగా సోషల్‌మీడియా సంస్థలను సంప్రదించాలని జస్టిస్ మన్మీత్ ప్రీతమ్ ఈ సందర్భంగా సూచించారు. ఆ తర్వాతనే కోర్టును ఆశ్రయించాలని అన్నారు. అయితే గతంలో బాలీవుడ్ నటుడు అజయ్ దేవ్‌గణ్‌కు కూడా ఇలాంటి పరిస్థితే ఎదురవ్వగా అప్పట్లో న్యాయస్థానం ఇచ్చిన ఉత్తర్వులను న్యాయవాది ఈ సందర్భంగా కోర్టు దృష్టికి తీసుకొచ్చారు ఈ కేసులో తదుపరి విచారణను డిసెంబరు 22కు వాయిదా వేసింది.

## ఆర్టీసి బస్సు ఢీకొని విద్యార్థి దుర్మరణం



**ఇందుకూరుపేట (నెల్లూరు), డిసెంబర్ 8, ప్రభాతవార్త :** ఆర్టీసీ బస్సు ఢీకొని ఆరవ తరగతి చదువుతున్న పులి కిరణ్(9) అనే విద్యార్థి మృతి చెందిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. మండలంలోని గంగపట్నం మజారా వెంకటరెడ్డి కాలనీకి చెందిన పులి ప్రదీప్ 9వ తరగతి, పులి కిరణ్ ఆరవ తరగతి చదువుతున్న అనే ఇద్దరు అన్నదమ్ములు సైకిల్ పంచర్ వేసుకునేందుకు గంగపట్నం వెళ్తుండగా వేపచెట్టు సెంటర్ వద్ద ఆర్టీసీ బస్సు వెనుక వైపు నుంచి వేగంగా ఢీకొనడంతో కిరణ్(9) అనే బాలుడు అక్కడే మృతి చెందాడు. ప్రదీప్ స్వల్ప గాయాలతో భయపడ్డాడు. గత 7 నెలల కిందట తండ్రి పులి మురళి విద్యుత్ ఘాతంతో మృతి చెందడంతో తల్లి సంరక్షణలో ప్రదిప్ కిరణ్ జీవనం సాగిస్తున్నారు.

# వల్లభనేని వంశీ ప్రధాన అనుచరుడు కొమ్మా కోట్లు అరెస్ట్

### - పోలీసులకు తానే లొంగిపోయానని ప్రకటించిన కొమ్మా

**విజయవాడ,డిసెంబరు 8,ప్రభాత వార్తప్రతినిధి:** గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ కీలక నేత వల్లభనేని వంశీమోహన్‌కు గట్టిదెబ్బ తగిలింది. వంశీ ప్రధాన అనుచరుడు కొమ్మా కోటేశ్వరరావు అలియాస్ కోట్లును విజయవాడ పటమట పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో ఏ2గా ఉన్నారు కొమ్మా కోట్లు.గత కొంత కాలంగా ఆయన అజ్ఞాతంలో ఉంటున్నట్లు తెలుస్తోంది. ఎట్ట కేలకు కొమ్మా కోట్లును పటమట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే, కొమ్మా కోట్లును ఇవాళ అరెస్ట్ చేసినట్లు చూపనున్నారు పోలీసులు. విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించిన అనంతరం కోర్టుకు పోలీసులు తీసుకువచ్చారు. న్యాయాధికారి ముందు కొమ్మా కోట్లును హాజరు పరిచారు పోలీసులు. ఈ సందర్భంగా కొమ్మా కోట్లు మీడియాతో మాట్లాడారు.సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో తన ప్రమేయం ఏమీ లేదని కొమ్మా కోట్లు స్పష్టం చేశారు. తాను ఏ తప్పూ చేయలేదని, తన మీద పోలీసులు కేసు నమోదు చేశారన్నారు.అందువల్లే ఈరోజు పటమట పోలీస్టేషన్‌కు వచ్చి తాను లొంగిపోయానని తెలిపారు. కోర్టులో తనకు న్యాయం జరుగుతుందనే నమ్మకం ఉందని కొమ్మా కోట్లు పేర్కొన్నారు.



కోర్టులో హాజరు పరుస్తున్న సందర్భంలో మీడియాతో మాట్లాడుతున్న కొమ్మా కోట్లు


**HINDUJA HOUSING FINANCE LIMITED**

HINDUJA HOUSING FINANCE

నమోదు కార్యాలయం 27-A, డెవలప్డ్ ఇండస్ట్రీయల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, తమిళనాడు, ఇ-మెయిల్: auction@hindujahousingfinance.com

అనుబంధం-IV-A [నిబంధన 8 (6)కు ఏర్పాటు చూడండి]

ఇ-వేలం-కమ్-విక్రయం కొరకు బహిరంగ ప్రకటన (అనుబంధం - IV A) (నిబంధన 8(6))

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHF) దాని కార్పొరేట్ కార్యాలయం 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై - 600 015 వద్ద కలిగి మరియు శాఖ కార్యాలయం సర్వే నం. 174-175, బి-బ్లాక్, షాప్ నం.8, 3వ అంతస్తు, గుప్తాస్ స్క్వేర్ 60 అడుగుల రోడ్డు, సత్యం థియేటర్ పక్కన, సత్యనారాయణపురం, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523002, వద్ద కలిగి ఉన్నది. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 (ఇకపై "చట్టం") క్రింద. ఇది ఇలా ఉండగా HHF యొక్క అధీకృత అధికారి ("AO") చట్టం యొక్క 13(2) సెక్షన్ క్రింద జారీ చేయబడిన నోటీస్ అనుసరించి క్రింది ఆస్తిని క్రింది అనుసరణీయ రుణ ఖాతాలు/నిబంధనల నం.లు ప్రకారం స్వాధీనం చేసుకోవడమైనది. మరియు ఆ ఆస్తిని "ఏది ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలా ప్రాతిపదికన మరియు ఏది ఎలా ఉన్నదో" ప్రాతిపదికన దానిని అమ్మివేయుటకు హక్కుతో రుణగ్రస్తులు మరియు హామీదారుల నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించాల్సిన బకాయి మొత్తాన్ని రియలైజేషన్ కొరకు క్రింద పేర్కొన్న తేదీలలో విక్రయించేందుకు హక్కు కలిగి ఉన్నారు. వెబ్‌సైట్: www.bankeaution.com వద్ద ఏర్పాటైన ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా అధీకృత అధికారిచే విక్రయం నిర్వర్తించబడును.

**ఆస్తి తనిఖీ తేది: 26-12-2025 - 1100 గం.లు - 1400 గం.లు | బయానా చివరి తేది: 09-01-2025 గం. సా.5.00 వరకు**
**ఇ-వేలం తేదీ/సమయం: 12-01-2026 - 1100 గం.లు - 1300 గం.లు | బిడ్ పెంపు మొత్తం: రూ.10,000/-**

| క్ర.సం | రుణగ్రహీత(లు) / సహ-రుణగ్రహీత(లు) / హామీదారు(లు) | స్వాధీనత తేదీ / డిమాండ్ నోటీస్ తేది మరియు మొత్తం | రిజర్వు ధర / బయానా (EMD) | బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1 | LAN : AP/ONG/ONGL/A000000013. 1. శ్రీ బత్తుల శ్రీను, 2. శ్రీమతి బత్తుల కొండమ్మ, R/o ఇ.నం. 1-134, గుర్రప్పాడియా (గ్రా), ముగచింతల, కొండిపి (మం.) ప్రకాశం జిల్లా, పిన్ కోడ్-523270 | భౌతికంగా స్వాధీనతా తేది: 17-09-2025; డిమాండ్ నోటీస్ తేది మరియు మొత్తం 08-07-2024 రూ.767551/- | రూ.1571350/ ; రూ.157135/- | 02-12-2025 తేదీ నాటికి రూ.1093596/- |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తుల వివరణ: ప్రకాశం జిల్లా, సింగరాయకొండ, S.D, కొండపి రెవెన్యూ మండలం, గుర్రప్పాడియా గ్రామం మరియు గ్రామ పంచాయతీ, సర్వే నం.83, ఇ.నం.1-34, ఇల్లు మరియు స్థలం. సరిహద్దులచే: తూర్పు: బజార్, పడమర: బజార్, ఉత్తరం: అరితోటి శేషమ్మ ఇల్లు, దక్షిణం: బజార్, ఈ సరిహద్దులలో 242 చ.గ. లేదా 203.28 చ.మీ. స్థలం, దానిలో 672 చ.అ. యొక్క RCC భవనం అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో. | | | |
| 2 | రుణ ఖాతా నం. AP/ONG/ONGL/A000000054. 1. శ్రీ గుత్తి ఈశ్వరమ్మ, 2. శ్రీ గుత్తి అంకయ్య, R/o ఇ.నం. 2-85, మూగచింతల గ్రామం, కొండేపి మండలం, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర.-523270 | స్వాధీనతా తేది: 09-04-2025; డిమాండ్ నోటీస్ తేది మరియు మొత్తం 30-12-2024 రూ.1022196/- | రూ.2047500/ ; రూ.204750/- | 03-12-2025 తేదీ నాటికి రూ.1087745/- |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తుల వివరణ: ప్రకాశం జిల్లా, సింగరాయకొండ, S.D, కొండపి రెవెన్యూ మండలం, మూగచింతల గ్రామ పంచాయతీ ఏరియా, వార్డ్ నం.2, మూగచింతల గ్రామకంఠం, S.నం.89, ఇ.నం.2-85, అసెస్‌మెంట్ నం.539, ఇల్లు మరియు స్థలం. సరిహద్దులచే: తూర్పు: ఈ వైపుకు రోడ్ 43 అ., దక్షిణం: ఈ వైపుకు తాళ్లూరి వెంకటరావు స్థలం 45 అ., పడమర: ఈ వైపుకు తాళ్లూరి మరియమ్మ ఇల్లు 43 అ., ఉత్తరం: ఈ వైపుకు తాళ్లూరి సిద్దయ్య ఇల్లు 45 అ, ఈ సరిహద్దులలో 215 చ.గ. లేదా 180.60 చ.మీ. విస్తీర్ణ స్థలం, దానిలో 400 చ.అ.ల అన్ని ఫిక్చర్స్ మరియు ఈజ్‌మెంట్ హక్కులతో RCC భవనం. | | | |
| 3 | రుణ ఖాతా నం. AP/ONG/ONGL/A000000011. 1. శ్రీ కొమ్ము చిన్న అంకయ్య, 2. శ్రీ కొమ్ము నరసమ్మ, R/o ఇ.నం. 2-104-2, వేమవరం (గ్రా), మద్దిపాడు (మం.), ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్, పిన్ కోడ్-523111 | భౌతికంగా స్వాధీనతా తేది: 18-09-2025; డిమాండ్ నోటీస్ తేది మరియు మొత్తం 17-05-2024 రూ.710726/- | రూ.1854450/ ; రూ.185445/- | 02-12-2025 తేదీ నాటికి రూ.1075214/- |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తుల వివరణ: ప్రకాశం జిల్లా, ఒంగోలు Regn మరియు జిల్లా, SRO పొదిలి, మద్దిపూడి మండలం, వేమవరం గ్రామం, వేమవరం గ్రామ పంచాయతీ ఏరియా Asst, నం.362, ఇ.నం.2-104-2, సర్వే నం.430లో ఉన్న 146.93 చ.గ లేదా 122.85 చ.మీ. విస్తీర్ణంలో నిర్మించబడుతున్న గ్రౌండ్ ఫ్లోర్ కలిగిన RCC భవనం మరియు మొత్తం ఆ భూమి అదంతా. అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో. సరిహద్దులచే: తూర్పు: రోడ్-58 అ. పడమర: రోడ్-58 అ. ఉత్తరం: నెలటూరి అంకయ్యకు చెందిన ఇల్లు-22.8 అ. దక్షిణం: కొమ్ము కోటిలింగం-22.8 అ. | | | |
| 4 | రుణ ఖాతా నం. AP/ONG/ONGL/A000000003. 1. శ్రీ పుల్లాగోర రామ లింగయ్య, 2. శ్రీమతి పుల్లాగోర సంపతమ్మ, R/o ఇ.నం. 2-34, SC కాలనీ, రాజుపాలెం, లక్ష్మీపురం గ్రామం, చీమకుర్తి మండలం, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర.-523226 | స్వాధీనతా తేది: 08-04-2025; డిమాండ్ నోటీస్ తేది మరియు మొత్తం 30-12-2024 రూ.1014808/- | రూ.1931500/ ; రూ.193150/- | 03-12-2025 తేదీ నాటికి రూ.1191106/- |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తుల వివరణ: ప్రకాశం జిల్లా, చీమకుర్తి SRO, చీమకుర్తి మండలం, రాజుపాలెం లక్ష్మీపురం గ్రామం, రాజుపాలెం లక్ష్మీపురం గ్రామ పంచాయతీ ఏరియా, Asst. నం.298, ఇ.నం.2-34, సర్వే నం.149/3లో ఉన్న 17.25 గడులు లేదా 138 చ.గ. లేదా 115.36 చ.మీ. విస్తీర్ణంలో నిర్మాణం గ్రౌండ్ ఫ్లోర్ కలిగిన RCC భవనం మొత్తం ఈ భూమి అదంతా అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతోసహా. సరిహద్దులచే: 15×25=375 చ.అ. సరిహద్దులు: తూర్పు: బజార్-27 అ. దక్షిణం: పెల్లి గోవిందమ్మకు చెందిన ఇల్లు, 46 అ. పడమర: బజార్ 27 అ. ఉత్తరం: బజార్ 46 అ. | | | |
| 5 | రుణ ఖాతా నం. AP/ONG/ONGL/A000000050. 1. శ్రీ షేక్ మహబూబ్ బాషా, 2. శ్రీమతి షేక్ ఖాసీం బీ, R/o ఇ.నం. 4-102, నేతివారిపాలెం గ్రామం, కొండపి మండలం, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర.-523271 | స్వాధీనతా తేది: 07-04-2025; డిమాండ్ నోటీస్ తేది మరియు మొత్తం 30-12-2024 రూ.622630/- | రూ.1665900/ ; రూ.166590/- | 03-12-2025 తేదీ నాటికి రూ.719796/- |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తుల వివరణ: ప్రకాశం జిల్లా, సింగరాయకొండ, S.D, కొండపి రెవెన్యూ మండలం, ఇలవర గ్రామం మరియు పంచాయతీ, వార్డ్ నం.6, ఇ.నం.6-52B ఇలవర గ్రామకంఠం, S.నం.270, మొత్తం విస్తీర్ణం. ఎక.25.53 సెంట్లు-దానిలో 103.55 చ.గ. యొక్క స్థలం "శ్రీరాముల వారి గుడి" వదిలివేయగా మరియు 1454.11 చ.గ. యొక్క స్థలం, శ్రీ లక్ష్మీనారాయణ స్వామి గుడి భూమి (ఎండోమెంట్ కమిషన్ ఉత్తర్వుచే యొక్క ప్రొసీడింగ్ నం.M2/9576/2016 తేదీ 04.06.2016 ప్రకారం) మిగలిన విస్తీర్ణం యొక్క ఎక.25.20 సెంట్లు-దానిలో 193.6 చ.గ. యొక్క ఇంటి స్థలం. సరిహద్దులచే: తూర్పు: షేక్ మహబూబ్‌బీ యొక్క ఇంటి స్థలం, దక్షిణం: షేక్ వలీ సాహెబ్ యొక్క ఇల్లు, పడమర: షేక్ మహబూబ్‌బీ, షేక్ బీబీ యొక్క ఇంటి స్థలం, ఉత్తరం: కొంత వరకు షేక్ ఖాసీంబీ స్థలం మరియు కొంత వరకు దారి స్థలం. ఈ సరిహద్దులలో: ఎక.0-04 సెంట్లు లేదా 193.6 చ.గ. లేదా 161.462 చ.మీ. యొక్క స్థలం దానిలో 663 చ.అ. యొక్క RCC భవనం అన్ని ఫిక్చర్‌లు మరియు ఈజ్‌మెంట్ హక్కులతో. | | | |
| 6 | రుణ ఖాతా నం. AP/ONG/ONGL/A000000004. 1. శ్రీ సొంగ కొండయ్య, 2. శ్రీమతి సొంగ రుతు, R/o ఇ.నం. 1-223, గుర్రప్పడియా, కొండేపి (మం), ముగచింతల, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర.-523270 | భౌతికంగా స్వాధీనతా తేది: 17-09-2025; డిమాండ్ నోటీస్ తేది మరియు మొత్తం 27-07-2024 రూ.836034/- | రూ.1762200/ ; రూ.176220/- | 02-12-2025 తేదీ నాటికి రూ.953534/- |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తుల వివరణ: ప్రకాశం జిల్లా, ఒంగోలు Reg, SRO సింగరాయకొండ, కొండేపి మండలం, గుర్రపడియా గ్రామం మరియు గుర్రపడియ గ్రామ పంచాయతీ ఆస్తి అసెట్ నం.338, ఇ.నం.1-143 దగ్గర, సర్వే నం.83లో ఉన్న 124 చ.గ. లేదా 104.16 చ.మీ. యొక్క విస్తీర్ణంలో నిర్మాణం గ్రౌండ్ ఫ్లోర్ కలిగి ఉన్న సెమీఫినిష్డ్ RCC భవనం మరియు మొత్తం ఆ భూమి అంతా. అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా. సరిహద్దులు ఈ విధంగా: తూర్పు: రోడ్, పడమర: దారి, ఉత్తరం: సొంగా మాలకొండారావుకు చెందిన ఇల్లు, దక్షిణం: సొంగా కొండయ్యకు చెందిన ఇల్లు. | | | |
| 7 | రుణ ఖాతా నం. AP/ONG/ONGL/A000000042. 1. శ్రీ తన్నేరు మాలకొండయ్య, 2. శ్రీమతి తన్నేరు నరసమ్మ, R/o ఇ.నం. 6-528, నేతివారిపాలెం, ఇలవర, కొండేపి, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర.-523271 | స్వాధీనతా తేది: 07-04-2025; డిమాండ్ నోటీస్ తేది మరియు మొత్తం 30-12-2024 రూ.687059/- | రూ.1345300/ ; రూ.134530/- | 03-12-2025 తేదీ నాటికి రూ.773386/- |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తుల వివరణ: ప్రకాశం జిల్లా, సింగరాయకొండ S.D, కొండపి రెవెన్యూ మండలం, ఇలవర గ్రామం మరియు పంచాయతీ, వార్డ్ నం.6, ఇ.నం.6-52B ఇలవర గ్రామకంఠం, S.నం.270, మొత్తం విస్తీర్ణం ఎక.25.53 సెంట్లు-దానిలో 103.55 చ.గ. యొక్క స్థలం "శ్రీరాముల వారి గుడి" భూమి (ఎండోమెంట్ కమిషన్ ఉత్తర్వు యొక్క ప్రొసీడింగ్ నం. M2/9576/2016 తేదీ 04.06.2016 ప్రకారం) 103.55 చ.గ. యొక్క స్థలం వదిలివేయగా మరియు 1454.11 చ.గ. యొక్క స్థలం శ్రీ లక్ష్మీనారాయణ స్వామి గుడికి మిగిలిన విస్తీర్ణం ఎక.25.20 సెంట్లు-దానిలో 115.55 చ.గ. యొక్క ఇంటి స్థలం-అసెస్‌మెంట్ నం.553. సరిహద్దులచే: తూర్పు: బెల్లంకొండ శ్రీను ఇల్లు, దక్షిణం: మన్నెం మాలకొండయ్య ఇల్లు, పడమర: రోడ్, ఉత్తరం: తన్నీరు పుల్లయ్య ఇల్లు, ఆ సరిహద్దులలో: 115.55 చ.గ. లేదా 92.44 చ.మీ. విస్తీర్ణం స్థలం దానిలో 572 చ.అ. గ్రౌండ్ ఫ్లోర్ మరియు 396 చ.అ. యొక్క 1వ అంతస్తు RCC భవనం అన్ని ఫిక్చర్‌లు మరియు ఈజ్‌మెంట్ హక్కులతో. | | | |
| 8 | రుణ ఖాతా నం. AP/ONG/ONGL/A000000220. 1. శ్రీ పొలిచెర్ల యర్ర నరసయ్య, 2. శ్రీమతి పొలిచెర్ల యర్రమ్మ, ఇ.నం. 2-39, వల్లాయపాలెం (గ్రా.) మద్దిపూడి (మం.) ప్రకాశం జిల్లా, ఆం.ప్ర.-523240 | స్వాధీనతా తేది: 08-04-2025; డిమాండ్ నోటీస్ తేది మరియు మొత్తం 13-11-2024 రూ.930618/- | రూ.1441740/ ; రూ.144174/- | 03-12-2025 తేదీ నాటికి రూ.683688/- |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తుల వివరణ: ప్రకాశం జిల్లా, ఒంగోలు R.D, పొదిలి S.D, మద్దిపూడి మండలం, వల్లాయపాలెం గ్రామం మరియు పంచాయతీ, వల్లాయపాలెం గ్రామకంఠం, S.నం.35/1 242 చ.గ. యొక్క విస్తీర్ణ స్థలం. సరిహద్దులచే: తూర్పు: దారి, పడమర: రోడ్, ఉత్తరం: పొలిచెర్ల యల్లమ్మ స్థలం, దక్షిణం: రోడ్. ఈ సరిహద్దులలో 242 చ.గ. విస్తీర్ణం యొక్క స్థలం. అన్ని ప్యాసేజ్ మరియు ఈజ్‌మెంట్ హక్కులతో. | | | |

చెల్లింపు విధానం:- అన్ని చెల్లింపులు "హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరుతో డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ఒంగోలులో లేదా RTGS/NEFT ద్వారా చెల్లించబడేలా ఉండాలి

ప్రత్యేక సూచనలు / జాగ్రత్త: బిడ్డర్లు తమ సొంత ప్రయోజనాల దృష్ట్యా చివరి నిమిషాలు/సెకన్లలో బిడ్డింగ్ వేయడాన్ని నివారించాలి. అటువంటి సందర్భాలలో బిడ్డర్ వైపు నుండి ఏవైనా లోపాలు/వైఫల్యానికి (ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం మొదలైనవి) హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ లేదా సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు. అటువంటి అనిశ్చిత పరిస్థితిని నివారించడానికి, బిడ్డర్లు బ్యాకప్ విద్యుత్ సరఫరా మరియు అవసరమైన అన్ని ఏర్పాట్లు / ప్రత్యామ్నాయాలను చేయాలని అభ్యర్థించారు, తద్వారా వారు అటువంటి పరిస్థితిని అధిగమించగలుగుతారు మరియు వేలంలో విజయవంతంగా పాల్గొనగలుగుతారు.

**ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకానికి నిబంధనలు & షరతులు: -** **1.** ఆస్తిని "ఏది ఎక్కడ ఉన్నది అక్కడ అలా, అక్కడ అలా సహాయంపై ఆధారపడకుండా" అమ్ముతున్నారు. కాబట్టి అమ్మకం ఎలాంటి వారంటీలు & పరిహారాలు లేకుండా జరుగుతుంది. **2.** ఆస్తి/ఆస్తుల వివరాలు (ఉదాహరణకు ఇ-వేలం అమ్మకపు నోటీసులో పేర్కొన్న పరిధి & కొలతలు సెక్యూర్డ్ క్రెడిటర్ మరియు సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క ఉత్తమ సమాచారం మేరకు పేర్కొనబడ్డాయి. వాస్తవంగా ఉన్నవి & కొలతలు భిన్నంగా ఉండవచ్చు. **3.** సెక్యూర్డ్ క్రెడిటర్ జారీ చేసిన ఇ-వేలం అమ్మకపు నోటీసు అనేది సాధారణ ప్రజలకు వారి బిడ్‌లను సమర్పించమని ఆహ్వానం మరియు ఇది సెక్యూర్డ్ క్రెడిటర్ తరఫున ఎటువంటి నిబద్ధత లేదా లేని ప్రాతినిధ్యాన్ని కలిగి ఉండదు మరియు పరిగణించబడదు. ఆసక్తిగల బిడ్డర్లు సెక్యూర్డ్ క్రెడిటర్‌తో టైటిల్ డీడ్‌ల కాపీలను పరిశీలించాలని మరియు బిడ్/లు సమర్పించే ముందు ఆస్తి/ఆస్తుల టైటిల్ & ప్రస్తుత స్థితి మరియు ఆస్తిని ప్రభావితం చేసే క్లెయిమ్‌లు/బకాయిల గురించి స్వంతంగా స్వతంత్ర విచారణలు/తగిన శ్రద్ధ వహించాలని సూచించారు. **4.** వేలం/బిడ్డింగ్ https://www.bankeauctions.com వెబ్‌సైట్ ద్వారా లేదా సర్వీస్ ప్రొవైడర్ M/s. C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అందించిన వేలం ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ మోడ్" ద్వారా మాత్రమే జరుగుతుంది, వారు ఇ-వేలం వేదిక ద్వారా వేలం ప్రక్రియ మొత్తం ఏర్పాట్లు & సమన్వయం చేస్తారు. **5.** బిడ్డర్లు తమకు నచ్చిన ప్రదేశం నుండి బిడ్డింగ్ కోసం ఈ-వేలంలో పాల్గొనవచ్చు. ఇంటర్నెట్ కనెక్టివిటీని బిడ్డర్ స్వయంగా నిర్ధారించుకోవాలి. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, సిస్టమ్ క్రాష్ ఓన్, విద్యుత్ వైఫల్యం మొదలైన వాటికి సెక్యూర్డ్ క్రెడిటర్/సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు. **6.** వివరాలు, సహాయం, విధానం మరియు ఇ-వేలంపై ఆన్‌లైన్ బిడ్డింగ్ కోసం కాబోయే బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ M/s. C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఫ్లాట్ నం-68, 3వ అంతస్తు సెక్టార్ 44 గుర్గావ్ హర్యానా -122003 (సంప్రదింపు నం. 7291981124,25,26)ని సంప్రదించవచ్చు. మద్దతు ఇమెయిల్ Support@bankeauctions.com, శ్రీ పి. ధరణి కృష్ణ మొబైల్: 9948182222. ఇ-మెయిల్: andhra@c1india.com. **7.** ఇ-వేలంలో పాల్గొనడానికి ఉద్దేశించిన బిడ్డర్లు https://www.bankeauctions.comలో తమ పేరును ముందుగానే యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్ నమోదు చేసుకోవాలి మరియు సర్వీస్ ప్రొవైడర్ నుండి పాస్‌వర్డ్ అందిన వెంటనే ఉద్దేశించిన బిడ్డర్లు తమ పాస్‌వర్డ్‌ను మాత్రమే మార్చుకోవాలని సూచించారు. **8.** ఇ-వేలంలో పాల్గొనడానికి, ఉద్దేశించిన బిడ్డర్లు రిజర్వ్ ధరలో 10% (పైన పేర్కొన్న విధంగా) తిరిగి చెల్లించదగిన EMDని ఆసక్తిగల బిడ్డర్లు డిమాండ్ డ్రాఫ్ట్/NEFT/RTGS ద్వారా "హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరుతో 09-01-2026న లేదా అంతకు ముందు చెల్లించాలి. **9.** ఉద్దేశించిన బిడ్డర్లు సక్రమంగా నింపిన బిడ్ ఫారమ్ (https://www.bankeauctions.comలో అందుబాటులో ఉన్న ఫార్మాట్)తో పాటు, డిమాండ్ డ్రాఫ్ట్ చెల్లింపుతో పాటు, అధీకృత అధికారి చిరునామాకు సీల్డ్ కవర్‌లో హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బ్రాంచ్ ఆఫీస్ సర్వే నం. 174-175, బి బ్లాక్, షాప్ నం. 8, 3వ అంతస్తు, గుప్తాస్ స్క్వేర్ 60 అడుగుల రోడ్డు, సత్యం థియేటర్ పక్కన, సత్యనారాయణపురం, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523002 తాజాది 09-01-2026న సాయంత్రం 05:00 గంటలకు సమర్పించాలి. సీల్డ్ కవర్‌పై లోన్ అకౌంట్ నంబర్‌లో (పైన పేర్కొన్న విధంగా) ఆస్తి కోసం "ఇ-వేలం అమ్మకంలో పాల్గొనడానికి బిడ్" అని వ్రాయాలి. **10.** ఇఎండితో బిడ్‌లను సమర్పించడానికి చివరి తేదీ ముగిసిన తర్వాత, అధీకృత అధికారి తాను అందుకున్న బిడ్‌లను పరిశీలించి, అర్హత కలిగిన బిడ్డర్ల వివరాలను (రిజర్వ్ ధర కంటే ఎక్కువ బిడ్‌లను కోట్ చేసి, సెక్యూర్డ్ క్రెడిటర్‌తో పేర్కొన్న ఇఎండిని చెల్లించిన) సర్వీస్ ప్రొవైడర్ M/s. C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు నిర్ధారించాలి, తద్వారా ఇ-వేలం అమ్మకపు నోటీసులో పేర్కొన్న తేదీ మరియు సమయంలో ఆ బిడ్డర్లు మాత్రమే ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్డింగ్/వేలం ప్రక్రియలలో పాల్గొనడానికి వీలు కల్పిస్తుంది. **11.** అర్హత కలిగిన బిడ్డర్లలో ఇంటర్-సే బిడ్డింగ్ అర్హత కలిగిన బిడ్డర్లు కోట్ చేసిన అత్యధిక బిడ్ నుండి ప్రారంభమవుతుంది. ఇంటర్-సే బిడ్డింగ్ ప్రక్రియలో, ప్రతి ఒక్కరికి "10" నిమిషాల అపరిమిత పొడిగింపు ఉంటుంది, అనగా ఇ-సే ముగింపు సమయం. చివరి పొడిగింపు నుండి 10 నిమిషాలలోపు బిడ్ వేస్తే వేలం ప్రతిసారీ స్వయంచాలకంగా 10 నిమిషాలు పొడిగించబడుతుంది. **12.** ఒకసారి వేసిన బిడ్డు రద్దు చేయబడదు లేదా ఉపసంహరించబడదు. బిడ్డర్‌కు ఇచ్చిన యూజర్ ఐడి నుండి చేసిన అన్ని బిడ్‌లు అతను మాత్రమే చేసినట్లు పరిగణించబడుతుంది. **13.** ఇ-వేలం ప్రక్రియ ముగిసిన వెంటనే, అత్యధిక బిడ్డర్ అతను కోట్ చేసిన బిడ్ మొత్తాన్ని అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ లిమిటెడ్, బ్రాంచ్ ఆఫీస్ సర్వే నం. 174-175, బి బ్లాక్, షాప్ నం. 8, 3వ అంతస్తు, గుప్తాస్ స్క్వేర్ 60 అడుగుల రోడ్డు, సత్యం థియేటర్ పక్కన, సత్యనారాయణపురం, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ 523002 మరియు ఇ-వేలం విక్రయ ప్రక్రియలో విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడటానికి సర్వీస్ ప్రొవైడర్‌కు ఇ-మెయిల్ ద్వారా ధృవీకరించాలి. **14.** విజయవంతమైన బిడ్డర్ అమ్మకం జరిగిన అదే రోజున బిడ్ మొత్తంలో 25% (ఇఎండితో సహా) డిపాజిట్ చేయాలి, అతనికి అనుకూలంగా నాక్డౌన్ అవుతుంది మరియు మిగిలిన 75% అమ్మకం తేదీ నుండి 15 రోజులలోపు DD/పే ఆర్డర్/NEFT/RTGS/Chq ద్వారా హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు బిడ్ మొత్తాన్ని చెల్లించాలి. **15.** విజయవంతమైన బిడ్డర్ / వేలం కొనుగోలుదారు నిర్ణీత సమయంలోపు పైన పేర్కొన్న మొత్తాలను చెల్లించడంలో విఫలమైతే, అమ్మకం రద్దు చేయబడుతుంది మరియు ఇప్పటికే చెల్లించిన మొత్తం (EMDతో సహా) జప్తు చేయబడుతుంది మరియు ఆస్తిని మళ్ళీ అమ్మకానికి ఉంచబడుతుంది. **16.** విజయవంతమైన బిడ్డర్ అభ్యర్థన మేరకు, అధీకృత అధికారి తన పూర్తి అభీష్టానుసారం బిడ్ మొత్తంలో మిగిలిన మొత్తాన్ని డిపాజిట్ చేయడానికి లిఖితపూర్వకంగా మరింత సమయం ఇవ్వవచ్చు. **17.** విజయవంతమైన బిడ్డర్ TDS (అమ్మకపు ఆదాయంలో నుండి) కోసం అమ్మకపు ధరలో 1% చెల్లించాలి మరియు TDS సర్టిఫికేట్‌ను అధీకృత అధికారికి సమర్పించాలి మరియు అమ్మకపు ధర మొత్తం మొత్తాన్ని (TDS కోసం 1% తగ్గించిన తర్వాత) డిపాజిట్ చేయాలి, అధీకృత అధికారి ఆఫర్‌ను అంగీకరించిన 15 పని దినాలలోపు లేదా అధీకృత అధికారి తగినట్లుగా భావించే ఇతర పొడిగించిన సమయంలోపు EMDని సర్దుబాటు చేయాలి, దీని వలన బయానా జప్తు చేయబడుతుంది. **18.** అమ్మకపు ధృవీకరణ పత్రం జారీ చేయడానికి ముందు విజయవంతమైన బిడ్డర్ మున్సిపల్ / పంచాయతీ పన్నులు, విద్యుత్ బకాయిలు (ఏవైనా ఉంటే) మరియు ఇతర అధికార బకాయిలు (ఏవైనా ఉంటే) చెల్లించాలి. ఆస్తికి సంబంధించిన అన్ని చట్టబద్ధమైన బకాయిలను పరిగణనలోకి తీసుకొని బిడ్‌లు వేయాలి. **19.** మొత్తం కొనుగోలు ధర / బిడ్ మొత్తాన్ని డిపాజిట్ చేసి, అన్ని పన్నులు / ఛార్జీల చెల్లింపుకు సంబంధించి అవసరమైన రుజువును అందించిన తర్వాత మాత్రమే విజయవంతమైన బిడ్డర్‌కు అనుకూలంగా అధీకృత అధికారి అమ్మకపు ధృవీకరణ పత్రాన్ని జారీ చేస్తారు. **20.** రవాణా, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు మరియు ఇతర యాదృచ్ఛిక ఛార్జీలకు వర్తించే చట్టపరమైన ఛార్జీలను వేలం కొనుగోలుదారు భరించాలి. **21.** ఎటువంటి కారణం చూపకుండానే అధీకృత అధికారి ఇ-వేలం అమ్మకపు చర్యలను వాయిదా వేయవచ్చు / రద్దు చేయవచ్చు. షెడ్యూల్ చేయబడిన ఇ-వేలం అమ్మకం షెడ్యూల్ చేయబడిన అమ్మకపు తేదీ నుండి 30 రోజుల ముందు తదుపరి తేదీకి వాయిదా వేయబడితే, అది సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్‌లో ప్రదర్శించబడుతుంది. **22.** అధీకృత అధికారి నిర్ణయం తుది, కట్టుబడి మరియు ప్రశ్నించలేనిది. **23.** బిడ్‌లను సమర్పించిన అందరు బిడ్డర్‌లు, ఇ-వేలం అమ్మకం యొక్క నిబంధనలు మరియు షరతులను చదివి అర్థం చేసుకున్నట్లుగా మరియు వాటికి కట్టుబడి ఉన్నట్లు భావించాలి. **24.** మరిన్ని వివరాలు మరియు ప్రశ్నల కోసం, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిని సంప్రదించండి: శ్రీ టి. రాంబాబు, మొబైల్ నం. 8328524638. **25.** ఈ ప్రచురణ పైన పేర్కొన్న తేదీ/స్థలంలో వేలం అమ్మకం నిర్వహించడం గురించి సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క నియమం 8(6) ప్రకారం పైన పేర్కొన్న రుణ ఖాతా యొక్క రుణగ్రహీత/తనఖాదారు/హామీదారులకు 30 (ముప్పై) రోజుల నోటీసు కూడా.

ప్రదేశం : ఆంధ్రప్రదేశ్, తేది : 09.12.2025.

సం/- అధీకృత అధికారి - హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త


పూర్వీకుల ఘనత మీద బతికే వారిని మృతవీరుల జాబితాలో చేర్చవచ్చు.

-లాసన్

# అపూర్వ 'అణు'బంధం!

భారత్ రష్యాల స్నేహం విడదీయలేనిదని, ఎల్లప్పుడూ ధ్రువతారలా వెలుగులీనుతూనే ఉంటుందని మరోసారి వెల్లడైంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో భేటీ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ కూడా అదే విషయాన్ని నొక్కి చెప్పారు. నిజానికి ఈ రెండు దేశాల మధ్యస్నేహబంధంఈనాటిది కాదు. భారత స్వాతంత్ర్యానంతరం దేశ పారిశ్రామిక ప్రగతికి సాంకేతికతను అందించిన దేశంగా రష్యా పట్లభారతీయులందరికీ కృతజ్ఞత ఉంది. అదే ఇప్పుడు తాజాగా ఆ రెండు దేశాల పాలనాధ్యక్షుల మధ్య భేటీకి దారులు తెరచింది. భారతీయ సంప్రదాయాలను, రుచులను విదేశీ అతిధులకు పరిచయం చేయడంలో మనదేశం ఎప్పుడూ ముందుంటుంది. భారతీయతను చాటి చెప్పిన తర్వాతనే అవతలి వారితో ఒప్పందమైనా, స్నేహశీలతను ప్రకటించడమైనా. భారత్ పై అమెరికా ప్రతీకార సుంకాలు,ఆంక్షలు విధించిన నేపథ్యంలో ఇరు దేశాలు తమ ఆర్థిక ,వాణిజ్య భాగస్వామ్యాన్ని బలపరచుకునేందుకు ఈ భేటీ బాగా ఉపయోగ పడింది. ప్రధానంగా ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకు భారత రష్యాలు కలిసి పని చేస్తాయి.వార్షిక ద్వైపాక్షిక వాణిజ్యాన్ని పది వేలకోట్ల డాలర్లకు పెంచింది. విశేషంగా ఉక్రెయిన్‌తో యుద్ధానికి శాంతియుతంగా ముగింపు పలకాలంటూ ప్రధాని మోడీ పుతిన్‌ను వేడుకోవడం ఇతర దేశాలతో సంబంధాలు ఎలా ఉండాలో ప్రత్యేకించి చెప్పినట్లయింది. భారత్ రష్యా బిజినెస్ ఫోరంలో మోడీ, పుతిన్‌లు పాల్గొవడం భారత్ సుస్థిరాభివృద్ధికి రష్యా బాసటగా ఉంటుందని పుతిన్ భరోసా ఇవ్వడం చెప్పుకోదగిన సందర్భం. సుదీర్ఘ కాలంగా రష్యా, భారత్‌ల సంబంధాలు సజావుగా కొనసాగడానికి ఢోకా లేనివిధంగా అడుగులు పడ్డాయి. గత 8దశాబ్దాల్లో మానవాళి అనేక సవాళ్ల సంక్షోభాలను ఎదుర్కొంది. వాటన్నింటినీ తట్టుకుంటూ భారత్‌రష్యా మైత్రి ధ్రువతారలా నిలిచిందన్న భావనల బలిమి కలిగింది.పరస్పర గౌరవం, బలమైన విశ్వాసం, అనే పునాదులపై ఈ బంధం శాశ్వతమైనదని రష్యా అధ్యక్షుడు పుతిన్ ఉద్ఘాటించడంతో ఆయన రెండురోజుల భారత పర్యటన ముగిసింది. అందువల్ల ద్వైపాక్షిక సంబంధాలతోపాటు ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలూ మరింత బలపడతాయని ఆయన ఆకాంక్షించారు. పుతిన్‌తో ప్రధాని నరేంద్ర మోదీ ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో శుక్రవారం జరిపిన శిఖరాగ్ర సమావేశంలో ఇరు దేశాల మధ్య మొత్తం 16 కీలక ఒప్పందాలు కుదిరాయి. నైపుణ్య కార్మికుల వలసలకు రష్యా వెసులుబాటునిచ్చింది.భారత కూడా అదే స్ఫూర్తితో స్వాగతం పలికింది. ఆరోగ్యం, ఆహార భద్రత, శాస్త్రీయ పరిశోధనలు, నౌకాయానం, ఎరువులు, విద్య వంటి రంగాల్లో పరస్పర సహకారం పెంపునకు దోహదపడే అంశాలే ఉన్నాయి. వాణిజ్య లోటును పూడ్చుకోవడంలో మాస్కో ఢిల్లీకి సాయపడనున్నాయి. ద్వైపాక్షిక సంబంధాలను మరింత ఐలోపేతం చేసుకోవడంపై చర్చించారు. భారత్,రష్యాల మధ్య ప్రస్తుతం ఏటా 64బిలియన్ల డాలర్ల వాణిజ్యం జరుగుతుండగా 100 బిలియన్ డాలర్‌లకు పెంచుతూ రష్యన్ అధ్యక్షుడు పుతిన్ ప్రకటించారు. భారత్ ఇంధన అవసరాలను తామే పూర్తిగా తీర్చగలమని భరోసా దొరికింది. చమురుగా, గ్యాస్, బొగ్గు విషయంలో కూడా ఇదే పద్ధతి అనుసరించేందుకు రష్యా ముందుకొచ్చింది.భారత్ ఉత్పత్తుల కోసం రసాయన మార్కెట్లను నిరంతరం అందుబాటులో ఉంచేందుకు సిద్ధమని ఆయన ప్రకటించారు. వ్యవసాయం, ఔషధ రంగంలో కీలకమైన అణు టెక్నాలజీ వాడుకునేందుకు భారతకు పూర్తి స్థాయిలో సహకరించనున్నామని, ఆ మేరకు ఒప్పందం కూడా జరిగింది.భారత్, రష్యా మధ్య మానవ వనరుల రాకపోకలను సులభతరం చేసేలా రెండు ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు తెలిపారు. ఇరుదేశాలు కలిసి ఐక్యంగా సాగుదామన్న పుతిన్ ఆలోచనకు భారతీయుల్లో విశేషఖ్యాతి లభించింది. గురువారం సాయంత్రం ఢిల్లీకి చేరుకున్న పుతిన్కు ప్రధాని మోడ్స్ స్వయంగా ఎయిర్పోర్టుకు వెళ్లి స్వాగతం పలికినవిషయం తెలిసిందే. శుక్రవారం ఉదయం పుతిన్కు రారక్షణ, ఇంధనంసహా అనేక రంగాల్లో ఇరుదేశాల సహకారాన్నిమరింత బలోపేతం చేసే దిశగా కీలక చర్చలు సాగాయి. ఈ పర్యటన సందర్భంగా పుతిన్‌కు ప్రధాని మోడీ వివిధ బహుమతులు అందించారు. ఇందులో భగవద్గీత రష్యన్ ఎడిషన్,కాశ్మీరీ కుంకుమ పువ్వు,అసోం బ్లాక్‌టీ, బెంగాల్ ముర్షిదాబాద్ కు చెందిన వెండి టీ సెట్, మహారాష్ట్ర హస్త కళా తయారీ వెండి గుర్రం, ఆగ్రా నుంచి తెచ్చిన మార్బుల్ చెస్ సెట్ వంటివి ఉన్నాయి. ఇలా దేశాల మధ్య సాంస్కృతిక సంబంధాలకు ఆస్కారమిచ్చే ఆయా దేశాల ప్రాముఖ్యత కలిగిన కానుకలను ఇచ్చి పుచ్చుకోవడం ఓ సాంస్కృతిక మర్యాదగా బాసిల్లుతుంది. భారత్, రష్యాల మధ్య కుదిరిన ఒప్పందాలన్నీ ఐదేళ్ల పాటు ఉండే ఆర్థిక ఒప్పందాలు 'పంచవర్ష ప్రణాళిక'గా చెప్పాలి. తమిళనాడులోని కూడంకుళం అణువిద్యుత్ కేంద్రాన్ని, ప్లాంట్ నిర్మాణాలను త్వరలో వినియోగంలోకి తెచ్చేందుకు రష్యా హామీ ఇచ్చింది.భారత్ ప్రగతికి కాలొడ్డిన అమెరికా ప్రస్తావించిన అన్ని అంశాలకూ రష్యా భరోసా లభించడం ఆహ్వానించదగిన పరిణామం.రష్యాతో ఎలాంటి వాణిజ్య ఒప్పందాలు వద్దన్న అమెరికాను కానీ యూరప్ ఒత్తిళ్లకు గానీ లొంగని భారతీయ పాకుల వైఖరి ప్రశంస నీ యం. భారత్, రష్యాల మధ్య బంధం అత్యంత వ్యూహాత్మకమైనదని, వారి భేటీ ప్రపంచానికి స్పష్టమైన సందేశాన్ని పంపినట్లుగా చైనా అభివర్ణించింది.

కోపాన్ని జయించలేని వాడికి ఇతరుల సామర్థ్య లోపాన్ని విమర్శించే హక్కు ఉండదు.



ఇ. గిబ్బన్

పుస్తకాలు మాత్రమే చదవకు. మనుషులను కూడా చదువు. ముఖ్యంగా నిన్ను నీవు చదువుకో.



ఆస్కార్‌వైల్డ్

# పోలీసుల్లో మార్పు ప్రజలే తేగలరు!

**మన దేశంలో దాదాపు అన్ని రాష్ట్రాలలో పోలీసుల ప్రవర్తన వల్ల, అవినీతి వల్ల అనవసరపు కఠినత్వ ప్రదర్శన వల్ల ప్రజలకు దూరమవుతున్నారు. ప్రభుత్వాలు ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టదల్చుకున్నా అవి కాగితాలకే పరిమితమయ్యాయి. సైబర్ నేరాలు కృత్రిమ మేధస్సుతో ఉబికివస్తున్న వైవిధ్య భరిత ప్రశ్నలకు దీటుగా కార్యాచరణ ఇంకా సీరియస్‌గా పాలకులు తలపెట్టలేదు. పైపెచ్చు వారి రాజకీయ ప్రవర్తన రాజ్యాంగ వ్యతిరేకంగా పోలీసులను పార్టీల కార్యకర్తలుగా మార్చే పరిస్థితి ఏర్పడుతున్నది. దీనిని తక్షణం అధిగమించగలుగుతేనే నాలుగు రోడ్ల కూడలి నుంచి నిర్ణీత మార్గంలో సమాజానికి సేవ చేసే మార్గంలో ప్రయాణం చేసే అవకాశం ఉంటుంది. బ్రిటిష్ వారిచ్చిన కాలం చెల్లిన యూనిఫాం మార్చటంతో పోలీసుల్లో మార్పురాదు. మనదేశానికి పనికివచ్చే తీరులో పోలీసుల పని తీరులో మార్పును స్పష్టంగా తేవాలి.పోలీసు చట్టాన్ని కాపాడటంతో పాటు అమలు చేయాలి. చట్టాలను చుట్టాలుగా మార్చుకున్న పాల కుల చట్రంనుంచి పోలీసులు బయటపడ్డప్పుడే పోలీసును సమాజం ప్రేమిస్తుంది. సహకరిస్తుంది. ప్రజలు ప్రభుత్వాలు పూనుకుంటేనే అలాంటి మార్పు సాధ్యమవుతుంది.**



రావులపాటి సీతారాంరావు

ప్రభుత్వంలో ఒక భాగమైన పోలీసు వ్యవస్థ ప్రస్తుతం నాలుగు రోడ్ల కూడలిలో దిక్కుతోచకఉందా అన్న భావన ప్రజల్లో కలుగుతున్నదని చాలా మంది భావిస్తున్నారు. ప్రభుత్వంలోని ఇతర విభాగాలు కూడా ఉదాహరణకు,రెవెన్యూవ్యవస్థ, టాక్స్‌లు వసూలు చేసే వ్యవస్థ వ్యవసాయానికి చెందిన వ్యవస్థ, అడవులకు సంబంధించిన, విజ్ఞానాన్ని ప్రసాదించే చదువుల వ్యవస్థల్లాంటివి నాలుగు కూడళ్ల మధ్యలేవా అని ప్రశ్నించే ఆలోచన ఎవరికైనా కలగొచ్చు. పోలీసు వ్యవస్థకు మాత్రమే ప్రత్యేకంగా ఎందుకీ ప్రస్తావన? అడుగుతే జవాబు మాత్రం ఒక్కటే. దాదాపు కొన్ని వ్యవస్థలకే పరిమితమైన విభిన్న బాధ్యతలతో పోలీసు శాఖ విద్యుక్త ధర్మాన్ని నిర్వర్తించాల్సిన అవసరం ఉంది. కాబట్టి చట్టాలను అమలు చేసే అతి ముఖ్యమైన బాధ్యత ఆ శాఖకే ఉంది కాబట్టి. వ్యక్తిగత స్వేచ్ఛను అవసరం అనుకుంటే సంస్థల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను కూడా కట్టడి చేసేఉద్యోగం, ప్రజాస్వామ్యపరంగా రాజ్యాంగ పరంగా ఆ శాఖకే సంక్రమించింది. కాబట్టి పోలీసు వ్యవస్థ పనితీరు భూతద్దంలో చూడకతప్పదు. ఆశాఖ వ్యవహార దక్షతనూ, పనితీరునూ జవాబుదారీతనాన్ని ప్రతి నిముషమూ ప్రశ్నించక తప్పదు. భూమితోపాటు మానవాళి ఈ ప్రపంచంలో భాగంగా ఉద్భవించి మమేకమై మొదట్లో సర్వ స్వతంత్రంగా గమనాన్ని సాగిస్తూ, తర్వాత తర్వాత చిన్నాభిన్నమైన సమూహాల నియంత్రణ, ధర్మం, న్యాయం, అవసరమని అనుభవం ద్వారా గుర్తించి తమంతట తామే క్రమశిక్షణ, జవాబుదారీతనం కోసం కొన్ని నియమాలు ఏర్పరుచుకొని ఆ నియమ నిబంధనలను అమలు చేసేందుకు ఒక సంస్థ తప్పనిసరి అని గుర్తించి, ఎవరికి తోచిన రీతిలోవారు కట్టుబాట్లు ఏర్పరుచుకొని, నియంత్రించటానికి, రక్షించుకోటానికి ప్రతి దేశంలోనూ, పోలీసు వ్యవస్థను ఏర్పరుచుకున్నారని మానవ చరిత్ర చెబుతున్నది. పోలీసు అన్న పేరే కానక్కర్లేదు. వివిధ పేర్లతో క్రమేపీ రక్షణ కోసం మానవాళిలో పొడచూపుతున్న నేర ప్రవృత్తి కట్టడి కోసం భౌగోళికంగా ఏర్పడిన ప్రతి ఖండంలోనూ ఈ సంస్థ ఉద్భవించి అలరారుతున్నది. పోలీసుల పుట్టుక, గత చరిత్ర ప్రస్తుతం అప్రస్తుతం కానీ రేఖా మాత్రంగా ఏ రూపంలో, ఎందుకోసం పోలీసులు పుట్టుకొచ్చారు అని జ్ఞప్తికి తెచ్చుకోవటానికి మాత్రమే ఈ నేపథ్యం ఇవ్వాల్సివచ్చింది. అసలు విషయానికి వస్తే మనదేశంలోని పోలీసులు అనతికాలంలోనే స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మంచి పేరు సంపాదించుకున్న మాటనిజం. నేరాలు నిరోధించటంలోనూ, నేరాల దర్యాప్తులోనూ, పరిశోధనలోనూ, ఇతర దేశాల పోలీసులకు ఏమాత్రం తీసిపోని విధంగా, నైపుణ్యాన్ని ప్రతిభను ప్రదర్శించుకోవటమే కాకుండా ఇతర దేశాల ప్రభుత్వాలు ఎదు



ర్కొని గడ్డు సమస్యలను అతి చాకచక్యంగా పరిష్కరించుకోగలిగారు. దేశంలో ఉగ్రవాదుల చర్యలను తీవ్రవాదుల సమస్యను గణనీయంగా అణచివేయడంలోనూ అతి త్వరలోనే అనుభవాన్ని గడించి,ఫలితాలు సాధించారు. ముఖ్యంగా పంజాబ్‌లో కొన్నేళ్లక్రిందట ఎదుర్కొన్న, ఖలిస్తాన్ వేర్పాటు వాదాన్ని నియంత్రించటంలో శ్రీలంక ఎల్.టి.టి.ఇ సమస్యను పరిష్కరించటంలో ఇందిరా గాంధీ, రాజీవ్‌గాంధీ లాంటి నాయకులను కోల్పోయినా పోలీసులు సమర్థవంతంగా ఇతర బలగాల తోడ్పాటుతో శాంతి భద్రతలను కాపాడగలిగారు. వి.ఐ.పిల బందోబస్తు, ట్రాఫిక్ సమస్య, ప్రాంతీయవాదాల చిక్కుముడులు, కులమత వర్గవైషమ్యాలు వెలికి తెచ్చే శాంతిభద్రతల సవాళ్ల నిత్యమూ ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది. సమస్యలకు తగ్గ బలగాలు అందుబాటులోని పరిస్థితి. నిష్పత్తి పరంగా ర్యాంకులపరంగా సంఖ్యల్లో కొరత కొట్టొచ్చేట్లు కనపడుతున్నా పోలీసులు వెనక్కి తగ్గకుండా అహర్నిశలూ పనిచేస్తూ ఎత్తిన జెండాను కిందకు దింపకుండా కష్టాలను అధిగమిస్తున్నారు. సానుకూలంగా సమీక్షిస్తే వివిధ రకాల ఇబ్బందులకూ, సవాళ్లకూ, జవాబు ఇవ్వగలుగుతున్నా నిజానికి ఫైర్ ఫైటింగ్ ఆపరేషన్స్‌తోనే కాలం గడుపుతున్న నిజాన్ని ఎవరూ కాదనలేరు. ఇప్పటివరకూ వ్యవస్థ నిత్యమూ ఏర్పడుతున్న ప్రతిబంధకాలనూ, గడ్డుకాలాన్ని అధిగమిస్తూ అనుభవం వల్ల వెసులుబాట్లు కల్పించుకుంటూ ముందడుగు వేస్తున్నది. అయితే ముందు ముందు ఇలాంటి గుడ్డిలో మెల్లలాంటి సంతృప్తి కలిగించే వాతావరణమూ, పరిస్థితులూ, పరిణామాలు ఉండకపోవచ్చు. ఆధునిక యుగంలో అనుకూల మార్పులతోపాటు వ్యతిరేకత మూటగట్టుకొని వచ్చే మార్పులను కాదనక తప్పదు.పోలీసువ్యవస్థ తనను తాను సంస్కరించుకొని ప్రజలకు సానుకూలంగా తయారుకాక తప్పదు. స్థూలంగా రిక్రూట్‌మెంట్, శిక్షణల్లో మార్పులతోపాటు వ్యవహారశైలి కూడా పోలీసులు మార్చుకోక తప్పదు. సమాజంలో పోలీసుల జోక్యం జనాభావారీగా 10 శాతం మించి ఉండదు. తొంభై శాతం ప్రజలకు పోలీసుల రక్షణ మానసిక తృప్తి కలిగించేదే. ట్రాఫిక్ బందోబస్తు వ్యవహారాల్లో మాత్రమే పోలీసులు ప్రత్యక్షంగా తోడ్పడగలరు.ఆవిధంగా విహంగ వీక్షణంగా పోలీసు చేతలను గమనించవచ్చు. మారిన కాలంలో కొన్ని గడ్డు సమస్యలు పోలీసులు వృత్తిపరంగా ఎదుర్కోక తప్పటం లేదు. ఇతర దేశాల్లో పోలీసులతో భయంతోనో, గౌరవంతోనో ప్రజలు వ్యవహరించగలుగుతున్నారు. మన దేశంలో దాదాపు అన్ని రాష్ట్రాలలో పోలీసుల ప్రవర్తన వల్ల, అవినీతి వల్ల అనవసరపు కఠినత్వ ప్రదర్శన వల్ల ప్రజలకు దూరమవుతున్నారు. ప్రభుత్వాలు ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టదల్చుకున్నా అవి కాగితాలకే పరిమితమయ్యాయి. సైబర్ నేరాలు కృత్రిమ మేధస్సుతో ఉబికివస్తున్న వైవిధ్య భరిత ప్రశ్నలకు దీటుగా కార్యాచరణ ఇంకా సీరియస్‌గా పాలకులు తలపెట్టలేదు. పైపెచ్చు వారి రాజకీయ ప్రవర్తన రాజ్యాంగ వ్యతిరేకంగా పోలీసులను పార్టీల కార్యకర్తలుగా మార్చే పరిస్థితి ఏర్పడుతున్నది. దీనిని తక్షణం అధిగమించగలుగుతేనే నాలుగు రోడ్ల కూడలి నుంచి నిర్ణీత మార్గంలో సమాజానికి సేవ చేసే మార్గంలో ప్రయాణం చేసే అవకాశం ఉంటుంది. బ్రిటిష్ వారిచ్చిన కాలం చెల్లిన యూనిఫాం మార్చటంతో పోలీసుల్లో మార్పురాదు. మనదేశానికి పనికివచ్చే తీరులో పోలీసులపనితీరులోమార్పును స్పష్టంగా తేవాలి.పోలీసు చట్టాన్ని కాపాడటంతో పాటు అమలు చేయాలి. చట్టాలను చుట్టాలుగామార్చుకున్న పాలకుల చట్రంనుంచి పోలీసులు బయటపడ్డప్పుడే పోలీసును సమాజం ప్రేమిస్తుంది. సహకరిస్తుంది. ప్రజలు ప్రభుత్వాలు పూనుకుంటేనే అలాంటి మార్పు సాధ్యమవుతుంది. •

# అవినీతి అంతమే యువత నినాదం

ఆచార్య : బుర్ర మధుసూదన్ రెడ్డి

నేటి ప్రపంచ మానవాళి పలు సవాళ్లు, అసమానతలు, అన్యాయాలు, విషాదాలు, మారణహోమాలు, అపరిమిత అవినీతి చేష్టలు లాంటి సమస్యలతో సతమతం అవుతున్నది. ప్రపంచ యువత అనేక రంగుల కలలు, ఎదగాలనే ఆకాంక్షలతో ముందుకు సాగడానికి ప్రయత్నాలు చేస్తున్నవేళ అవినీతి, లంచగొండితనం లాంటి చెదలు వారిని ఎదుగుదలను/ ఉద్యోగ ఉపాధులను/విద్యా అవకాశాలను/నైపుణ్య ప్రదర్శనలను/వైద్య ఆరోగ్య సంరక్షణను అడ్డుకోవడం,యువతలో అశాంతికి ఆజ్యం పోయడం జరుగుతున్నది. దీనికి తోడుగా అవినీతి చెదలు విస్తరిస్తూ పర్యావరణ విధ్వంసం, ప్రతికూల వాతావరణ మార్పులకు కారణం అవుతున్నది. ప్రపంచవ్యాప్త దాగాపు 2బిలియన్ల యువత అవినీతికి వ్యతిరేకంగా ప్రమాణం చేసి, బలీయ శక్తిగా ఎదిగి, నైతికతకు పట్టం కట్టి, అక్రమాల కట్టడికి నడుం బిగిస్తేనే ఉజ్వలభవిత దర్శనమిస్తుందని తెలుసుకోవాలి. ప్రపంచ యువత నైతిక ప్రవర్తన, పారదర్శకత, జవాబుదారీతనాన్ని డిమాండ్‌చేస్తూ అవినీతి నిర్మూలనకు పూనుకోవాలని, ఇలాగే నిర్లక్ష్యం చేస్తే ప్రపంచమే ఒక యుద్ధ క్షేత్రంగా మారి మానవత్వం మసకబారుతుందని గుర్తుంచుకోవాలి. ఆధునిక పౌర సమాజంలో వేళ్లూనుకుపోయిన అవినీతి చెదలు, లంచాల పీడలను పెకిలించడానికి యువశక్తి మాత్రమే చొరవ చూపాలి. యువతలో అవినీతి నిర్మూలన పోరాటాగ్నిని రగల్చడానికి ఐరాస నేతృత్వంలో 2004 నుంచి ప్రతి ఏటా 09 డిసెంబర్ రోజున ప్రపంచ దేశాలు అంతర్జాతీయ అవినీతి నిర్మూలన దినం(ఇంటర్నేషనల్ ఆంటీకరప్షన్ డే) పాటించుట జరుగుతోంది. అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినం 2025 ఇతివృత్తంగా అవినీతి నిర్మూలనతో మానవ గౌరవానికి ప్రోత్సాహం" అనబడే అంశాన్ని తీసుకున్నారు. అవినీతి నిర్మూలనకు యువ యోధుల్లో నైతిక ప్రవర్తన, నీతివంతమైన సమాజ స్థాపన, లంచగొండి గుణాలను పాతరేయడం, నీతి నిజాయితీల ప్రాధాన్యాన్ని పలు వేదికల్లో చర్చించడం, అక్ర మార్కుల భరతం పట్టడం,లంచావతారులను అవినీతి నిరో ధక శాఖ ద్వారా పట్టించడం, నీతిమంతులను సన్మానించడం, పారదర్శక పాలన ప్రయోజనాలను అవగాహన పర్చ డం, అవినీతికి వ్యతిరేకంగా ప్రదర్శనలు ఏర్పాటు చేయడం లాంటి కార్యక్రమాలను ఈ వేదికగా ప్రచారం చేస్తున్నారు. ఈ ఏడాది హాష్‌ట్యాగ్‌గా యునైటెడ్ అగెనిస్ట్ కరప్షన్ అనే నినాదాన్ని తీసుకున్నారు. భారత్‌లో అవినీతి, లంచగొండిత నం నిత్య నినాదంగా, సర్వవ్యాప్తం అయింది. వార్డు మెంబర్ నుండి ఎంపీ వరకు, సర్పంచ్ నుంచి కేంద్ర మంత్రి వరకు ఎవ్వరి చరిత్ర చూసినా అవినీతి, అక్రమార్జనల కంపు కొడుతున్నది. లంచం ఇవ్వనిదే చిన్న చీమైనా కుట్టడం లేదు. అవినీతి చేయని అధికారి కనిపించడం అసాధ్యంగా తోస్తున్నది. నిత్యం అవినీతి నిరోధక శాఖ పన్నిన వలలో అవినీతి తిమింగలాలు పడుతూనే ఉన్నాయి. అనివీతి నిర్మూలనకు చేసిన చట్టాలకు లంచాల కోరల్లో చిక్కి విలవిలలాడుతున్నాయి. మన దేశంలో అవి నీతి నిర్మూలన చట్టం 1988, భారతీయ న్యాయ సంహిత2023, లోక్‌పాల్, లోకాయుక్త, విజిల్ బ్లోయర్స్ ప్రొటెక్షన్ ఆక్ట్2014, సివిసీ, సిబిఐ, రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ లాంటివి భారత్‌లో అమలు అవుతున్నాయి. ప్రపంచ దేశాల్లో అవినీతిని కొలిచే సూచికలను ట్రాన్స్ ఫరెన్సీ ఇంట ర్నేషనల్ అధ్యయనం చేసి వివిధ దేశాల జాబితాను తయారు చేస్తు న్నది. 2025లో విడుదలైన గ్లోబల్ కరప్షన్ పర్‌సెప్షన్ ఇండెక్స్(ప్రపంచ అవినీతి సూచీ) ప్రకారం 180 దేశాల జాబితాలో భారత్‌కు 96వ స్థానం దక్కింది. ప్రపంచ వ్యాప్తంగా అవినీతిని అంతం చేయడానికి యువతను ఏకం చేస్తూ శక్తివంతం చేయడం, ప్రపంచ వ్యాప్తంగా సంఘీభావం ప్రకటించడం, చట్టాల అమలు, ప్రభుత్వ పని తీరును మెరుగుపరచడం లాంటి చర్యలు నిరంతరం ఉద్యమంగా కొనసాగాలి. ప్రతి ఒక్కరు 'అవినీతికి నో' చెప్పాలి. అవినీతి, అక్రమార్జన, అధికార దుర్వినియోగం, మోసాలు, లంచాలు లాంటి దురాలోచనలు ప్రపంచాభివృద్ధి కి ప్రతిబంధకాలని తెలుసుకోవాలి. అవినీతి శృంఖలాలను ఛేదిద్దాం,అక్రమార్జన పరుల భరతంపడదాం, నైతిక ప్రవర్తన ఆయుధాలను సిద్ధం చేద్దాం. మనందరం ఏకమైతే, లంచగొండితనం తోక ముడుస్తుంది. అవినీతి ఆలోచన మానవాళి అభివృద్ధికి గొడ్డలి పెట్టు, దేశభక్తి గొడ్డలితో అవి నీతి విష వృక్షాన్ని నిర్దయగా నరికేద్దాం. అవినీతి అంతమే యువత నినాదం కావాలి. •

# ప్రజావాక్కు



## వినూత్న కార్యక్రమాలు

**పాఠశాల** విద్యార్థుల్లో భూభౌగోళికఅవగాహన, స్థల నిర్ధారణ సామర్థ్యం, విశ్లేషణాత్మక ఆలోచన వంటి నైపుణ్యాలుపెంపొందించాల్సినఅవసరంరోజురోజుకూ పెరుగుతోంది.పటాల శాస్త్రంపై ఆసక్తి కలిగించే కార్యక్రమాలు విద్యార్థులలో కొత్త అన్వేషణా భావనకు దారితీస్తాయి. ఇటీవలి కాలంలో పటాలఆధారిత ప్రశ్నోత్తర కార్యక్రమాలు, పటం పరిశీలనపై ఆధారితమైన కార్యకలాపాలుపాఠశాల స్థాయిలో మంచి స్పందనను పొందుతున్నాయి. ఇవి విద్యార్థులకు పాఠ్యపుస్తక పరిజ్ఞానాన్ని ప్రపంచంతో అనుసంధానం చేసే అరుదైన అవకాశాన్ని కల్పిస్తున్నాయి. భౌగోళిక స్థితిగతులు, దూరాల అంచనా, దిశలను గుర్తించడం, ప్రకృతి వైవిధ్యాలను పటాల రూపంలో అర్థం చేసుకోవడం వంటి అంశాలు భవిష్యత్తు విద్యా, వృత్తి రంగాల్లో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ నేపథ్యంలో విద్యార్థులకు చిన్న వయసులోనే పటాల శాస్త్రంపై అవగాహన కల్పించడం అభినందనీయమైన విషయం.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## ఆలోచించాల్సిందే..

**పాలన** ఎంత బాగా చేసినా ప్రజలకు ఎన్ని సంక్షేమ పథకాలు అందించినా కొంత కాలానికి ప్రభుత్వాలపై వ్యతిరేకత రావటం సహజం. ప్రజావ్యతిరేకత కారణంతోనే రాష్ట్రాలలోప్రభుత్వాలుమారుతుంటాయి.అయితే ప్రతిపక్ష పార్టీ ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలలోనే ఇలా జరుగుతోందని కాని బిజెపి పాలిత రాష్ట్రాలలో కాదు. ఇదంతా చూస్తుంటే ఎక్కడో ఏదో గోల్‌మాల్ జరుగుతోందని కొత్త ఓట్లను సృష్టిస్తున్నారని ఉన్న ఓట్లను మాయం చేస్తున్నారనే మాట నిజమేననిపిస్తోంది.

- ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## అసత్య ప్రచారాన్ని నమ్మకూడదు

**జూబ్లీహిల్స్** ఉప ఎన్నికలో గెలిచేది తామేనని మా సీటు మాకే దక్కబోతోందని నవంబరు 14వ తారీఖు నుంచి బిఆర్ఎస్ దశ తిరగబోతోందని ఆ రోజు నుంచే కాంగ్రెస్ పతనం కూడా ప్రారంభం కాబోతోందని రెండేళ్ల నుంచి రేవంత్ రాష్ట్రానికి ఏమీ చేయలేదని ఎన్నికల ప్రచార సభల్లో చెప్పుకున్నారు బి.ఆర్.ఎస్‌నాయకులు.అయితే వారు అన్నవి ఏవీజరగలేదు. వారుకన్న కలలు కల్లలయ్యాయి.

- ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## భగవద్గీత గురించి తెలుసుకోవాలి

**భారతదేశానికి** స్వాతంత్రం సిద్ధించే నాటికి అమెరికా రష్యాలు రెండుఅద్వితీయ శక్తులుగా ఉండేవి.స్వతంత్ర భావాలతో జీవించాలనే ఉద్దేశంతో వాటికిదూరంగా ఉంటూనే శత్రుత్వం పెంచుకోకుండా రెండిట్లోని మేలువిధానాలను ఎంచుకొని అలీన విధానాన్ని రూపొందించారు ప్రథమ భారత ప్రధాని, నవభారత నిర్మాత,పండిట్ జవహర్లాల్ నెహ్రూగారు.ఇటీవల రష్యా అధ్యక్షులు పుతిన్ గారు భారత పర్యటనకు వచ్చినప్పుడు ఆయనకు నరేంద్ర మోడీ జీ భగవద్గీతను బహుకరించారు. నిజానికి భగవద్గీతను మోడీజీ ఏనాడూ చదవలేదు,చదవలేరు కూడా. ఎవరైనా చెప్తే వినడంతెప్పించి దానిని స్వతంత్రంగా అర్థం చేసుకునే శక్తి ఆయనకు లేదు. నిజానికి ఆ పుస్తకం మీద ప్రమాణం చేసి న్యాయస్థానాల్లో న్యాయాన్ని చెప్పడం కూడా అర్థరహితమే అనిపిస్తూ ఉన్నది. ఆ పుస్తకంలో ఏముందో జడ్జిలకు కూడా తెలియదు అన్నది కఠోర సత్యం. ఇక నేరస్తులకు ,నేరస్తులనే పేరుతో బోనులో ప్రవేశపెట్టిన వారికి కూడా తెలియదన్నది కూడా నిజం. జననంఎంత సహజమో మరణం అంతే సహజం. చంపడానికి దేవుడే కారణం అని చెప్పడం అర్థరహితం.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

## శబ్దకాలుష్యాన్ని నియంత్రించాలి

**భారత్** క్రికెట్‌జట్టు మ్యాచ్ గెలిచినా ఏదైనా టోర్నమెంట్‌లో కప్ కొట్టుకొచ్చినా క్రికెట్ అభిమానులు హాపీగా ఫీలవుతారు. అయితే ఆ హాపినెస్‌ని పరస్పరంఅభినందనలు తెలుపుకోవటం తోనుమిఠాయిలు పంచుకోవటంతోను ఆపేయాలి. లేదూ చిచ్చుబుడ్లు,చక్రాలు, కాకరపువ్వొత్తులు, మతాబులతోను సరిపెట్టుకోవాలి. అంతేకాని వృద్ధులు, రోగులు, మహిళలు, పసిపిల్లలు నిద్రించే సమయంలో పెద్ద శబ్దాలు వచ్చే బాంబులు, సీమటపాకాయలు పేల్చటం సరికాదు. ఒకరి సంతోషం మరొకరిని ఇబ్బంది పెట్టేలా ఉండకూడదు.

- మిథునం, హైదరాబాద్

## క్షేత్ర స్థాయి విచారణలు అవసరం

వివిధ రకాల సమస్యలు పరిష్కరించాలని ప్రజలు ప్రభుత్వ అధికారులకు ఫిర్యాదులు చేసిన దరఖాస్తుదారుని వద్దకు వెళ్లి క్షేత్ర స్థాయిలో సమస్య పరిష్కారం చేయాలి. విచారణ చేయకుండా రిపోర్ట్ రాయడం సరి కాదు. అధికారులు పరిస్థితిని ఫోటోలు తీయాలి. అడగాలి పరిశీలించి న్యాయం చేయాలి.

- రాపాక రవీందర్, జనగాం

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# నాయకుల ఎంపికకూ వేలం పాటలా?



డాక్టర్ నీలం సంపత్

పల్లెలే దేశానికి పట్టు గొమ్మలు, స్థానిక స్వపరిపాలన ద్వారానే గ్రామాల అభివృద్ధి జరుగుతుంది. తద్వార దేశ సర్వతోముఖాభివృద్ధికి రాచబాటలు ఏర్పడతాయి.భారత దేశ ఆత్మ పల్లెల్లోనే వుంది.రాజకీయాలకు అతీతంగా గ్రామాలకు ఎన్నికలుజరిపి ఆయా గ్రామాలలో ప్రజల సర్వతోముఖాభివృద్ధికి నిస్వార్థ సేవతో కృషి చేసే సామర్థ్యంతో పని చేయాలని భావించే నాయకులనే ప్రజా ప్రతినిధులుగా ఎంపిక చేసుకునే వెసులుబాటును ప్రజలకు స్వతంత్ర ప్రతిపత్తి గలిగిన రాజ్యాంగ సంస్థ అయినఎన్నికల కమిషన్ కల్పించిన విషయం బహిరంగ రహస్యమే.ఆ ఎన్నికల ప్రక్రియలో భాగంగానే నేడు తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీల ఎన్నికల జాతర కోలాహలంగా కొనసాగుతోంది. సదరు ఎన్నికల్లో వేలం పాటలతో విజేతల ఎంపిక జరగకుండా, సమర్థులైన అభ్యర్థులను పోటీలకు ఆహ్వానించాలి. వారిలో అత్యంత సమర్థులైన వ్యక్తులనే తమ గ్రామాలకు సర్పంచులుగా, తమ వార్డులకు సభ్యులుగా ఎన్నుకునే వెసులుబాటును ఎన్నికల కమిషన్ కల్పించాలి.ఏక గ్రీవాల ద్వారా ఆయా గ్రామాల ప్రజలందరికీ ఆమోదయోగ్యుడైన నిజాయితీ, నిబద్ధత గల నాయకుల ఎన్నిక జరిగితే అది అభినందనీయమే. ఐతే అది జరుగుతుందా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా భావించక తప్పదు.నిజానికి అలా జరిగినప్పుడే సమర్థ నాయకత్వం లభించి వారి నేతృత్వంలో పంచాయతీలు ప్రగతి పథంవైపు పరుగులు పెడతాయని చెప్పక తప్పదు. తెలంగాణలోని గ్రామాలలో కొనసాగుతున్న పంచాయతీల ఎన్నికల్లో డబ్బులున్న వారే తమ ఐదేళ్ల పదవీకాలంలో ఓ యాభై లక్షలతో లేదా కోటీ, రెండు కోట్ల రూపాయలతో ఆయా గ్రామాలలో గుడులూ ,చర్చిలు, మసీదులూ, కమ్యూనిటీ హాల్స్,అంతర్గత రోడ్ల నిర్మాణం, రక్షిత మంచినీటి సదుపాయాల లాంటి సౌకర్యాలను సమకూరుస్తామనే హామీలతో గ్రామాలలో ప్రజలతో ఒప్పందాలను కుదుర్చుకుంటూ ఏకగ్రీవాలకు తెరదీస్తుండడం గమనార్హం. ఈ క్రమంలో ఒకవేళ పోటీఏర్పడితే వేలంగా మార్చి అధిక మొత్తం చెల్లిస్తామన్న వారే పదవులను చేజిక్కించుకుంటున్నారనే వార్తలుఆందోళన కలిగిస్తున్నాయి. బెదిరింపులూ, బలప్రయోగాలు సైతం ఏకగ్రీవాలకు కారణమోతున్నాయనే వాదనలు కూడ వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తొలి విడత ఎన్నికలలో 395, రెండో విడతలో 415 ఏకగ్రీవాలు ఎలాంటి ప్రలోభాలకు,బల ప్రయోగాలకు,ఒత్తిళ్లకు, బెదిరింపులకు తావు లేకుండా పూర్తి ప్రజాస్వామ్యయుతంగా జరిగినవేనని ఎన్నికల కమిషన్ చెబుతున్న వైనం పట్ల భిన్నాభిప్రాయాలు వ్యక్తమోతున్నాయి.రాజ్యాంగ నిబంధనల ననుసరించి ఎన్నికల కమిషన్ నియమాల ప్రకారం ఏ రాజకీయ పార్టీ కూడా తమపార్టీ ఎన్నికల గుర్తుతో ప్రత్యక్షంగా ఈ ఎన్నికలలో పాలుపంచుకోవడానికి వీల్లేదు. ఈ స్ఫూర్తికి విరుద్ధంగా ప్రాంతీయ,జాతీయ పార్టీలనే తేడా లేకుండా అన్ని రాజకీయ పార్టీలు పోటాపోటీగా ఈ ఎన్నికల సమరంలో పాలుపంచుకుంటూ పెద్ద ఎత్తున డబ్బులను వెచ్చిస్తూ ఏకగ్రీవాల రూపంలో వేలం పాటల



ద్వారా అధికారాన్ని చేజిక్కించుకుంటున్న వైనంతో ప్రజాస్వామ్య వ్యవస్థ ఉనికికి భంగం కలుగుందనే బుద్ధిజీవుల అభిప్రాయం ప్రాధాన్యత సంతరించుకుంటోంది.తద్వారా ధనస్వామ్యం చేతుల్లో ప్రజాస్వామ్యం బందీగా మారుతుందేమోననే భావన సర్వత్ర వెల్లువెత్తుతోంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 243(జి) స్థానిక స్వపరిపాలన ఉద్దేశ్యంపరిపాలన,రాజకీయ, సాంఘిక సమానత్వాన్ని సాధించడం అనే నిర్దేశాన్ని బడా నేతలు,పెత్తం దారులు తోసి రాజంటూ ధన,కుల,మత ప్రమేయంతో పెద్దఎత్తున ఏకగ్రీవాలను ప్రోత్సహిస్తుండడం ఎన్నికలలో ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతమే. ఈ చర్యలు అధికార, విపక్ష పార్టీల నేతల సూచనలతోనే ముందుకు సాగుతున్నవైనం బహిరంగ రహస్యమే.ఫలితంగా స్థానిక స్వపరిపాలన డబ్బులున్న వారి చేతుల్లో బందీగా మారుతుందనేది నిర్వివాదాంశమే.ఇలాంటి అప్రజాస్వామిక విధానాలను ప్రభుత్వం, న్యాయవ్యవస్థ నివారించాలంటే తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టాన్ని సవరించాల్సిందేననేది న్యాయ నిపుణుల నిశ్చితాభిప్రాయం. పార్టీల సంస్థాగత ఎన్నికల తంతే ఇక్కడ కొనసాగుతోంది. విశాలమైన ప్రజల సంక్షేమం, అభివృద్ధితో పాటు స్వేచ్ఛ సమానత్వ సాధనకు సంబంధించి రాజ్యాంగ నిబంధనల స్ఫూర్తితో ధన, కుల,మత, వర్ణ, వర్గ విచక్షణకు అతీతంగా ప్రజల సమాన అభివృద్ధి కోసం ముందుకు సాగే లక్ష్యంతోనే మా రాజకీయ పార్టీని ఏర్పాటు చేస్తున్నామని ప్రకటిస్తున్న అన్ని రాజకీయ పార్టీలు, వారి పార్టీల నిర్మాణానికి సంబంధించిన సంస్థాగత ఎన్నికలలో మాత్రం ప్రజాస్వామ్య స్ఫూర్తిని తోసిరాజంటూకోట్ల రూపాయల సంపదతో పాటు, కులాలను, మతాలను,వర్ణాలను, వర్గాలనే బలమైన ప్రాతిపదికలుగా భావిస్తూ సీల్డ్‌కవర్ ద్వారానే నాయకుల ఎంపికకు పూనుకుంటున్నారు.పార్టీల నియమావళి ప్రకారంఎన్నికల తంతుని తూతూ మంత్రంగానే కొనసాగిస్తున్నాయి. ఆ అలవాటే ఈ రోజు రాష్ట్రంలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఏకగ్రీవాలకు, వేలం పాటలకు ఊపిరులూదుతున్నదేమోననే భావన కలుగుతుంది. రాజ్యాంగ నిబంధనలకు కట్టుబడి ధన, కుల,మత, వర్ణ, వర్గ విచక్షణకు ఆస్కారమే లేకుండా ప్రజలు తమ ఓటు హక్కులను వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌దే. అందులో భాగంగా మోడల్ కోడ్ మానిటరింగ్ ఆఫీసర్ల నియామకంతో పాటు స్ట్రాటజిక్ సర్వేయలెన్స్ టీమ్‌ల ఏర్పాటుకు అదనంగా మొబైల్ టీమ్‌లతో,వ్యయ పరిశీలకుల నియామకంతో నిరంతరపర్యవేక్షణలో వివిధ రకాల ఎన్నికల అక్రమాలను, ప్రలోభాలను అరికట్టే చట్టపరమైన బాధ్యతలను నిర్వర్తించే క్రమంలోఎన్నికల విధినిర్వహణలోభాగంగా మంత్రులూ,ముఖ్యమంత్రుల కాన్వాయ్‌లను సైతం ఎన్నికల అధికారులు తనిఖీ చేస్తున్నప్పటికీ ప్రలోభాల వరదలో ఎన్నికల నియమాలు కొట్టుకుపోకుండా ఆపలేకపోతున్నాయేమోనని పరిశీలకులనుకుం టున్నారు.ఒకాయన ఐదేళ్ల పాటు ఫ్రీ కేబుల్, ఉచిత వైఫై సదుపాయాలను కల్పిస్తానంటున్నాడు.మరో గ్రామంలో ఐదేళ్లపాటు ఉచితంగా క్షవరంచేస్తానని హామీఇస్తున్నాడు. ఎంత మంది నిజాయితీ పరులైన అభ్యర్థులను తమ ప్రజా ప్రతినిధులుగా ఎంపిక చేసుకుని తమతమ గ్రామాలలో వారికి అధికారాన్ని అప్పగించి గ్రామ స్వరాజ్యస్థాపన కోసం ఊపిరులూదడానికి ఓటర్లుగా తమ వివేకాన్ని ప్రదర్శిస్తారో? లేదా ప్రలోభాల వలలో చిక్కుకుని తమ ఐదేళ్ల భవిష్యత్‌ని చేతులారా తామే కాలరాచుకుంటారో? రాబోయే ఎన్నికల ఫలితాలే తేల్చి చెప్పాల్సి వుంది. •

ong-5_ong-5.qxd 12/8/2025 10:57 PM Page 1



## అనాథ బాలికలకు హెల్త్ కార్డులు పంపిణీ



**ఒంగోలు, ప్రభాతవార్త**

ప్రకాశం జిల్లాలోని ఒంగోలు, గిద్దలూరులో గల బాల సదన్‌లో నివాదు చేసుకున్న అనాథ బాలికలకు అమృత హెల్త్ స్కీం ద్వారా ప్రైవేటు ఎన్టీఆర్ వైద్య సేవ కలిగిన నెట్వర్క్ హాస్పిటల్స్ నందు ఉచితంగా వైద్య సేవలు పొందడానికి తగిన హెల్త్ కార్డులను సోమవారం ఉదయం ఒంగోలు కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో జిల్లా కలెక్టర్ రాజాబాబు చేతుల మీదుగా అందజేశారు. బాల సదన్ నిర్వాహకులు ఈ బాలికలలో ఏదైనా అనారోగ్య సమస్యలు గుర్తించినట్లయితే వెంటనే ప్రైవేటు నెట్వర్క్ హాస్పిటల్స్ నందు చూపించి తగిన వైద్యం ఉచితంగా పొందాల్సిందిగా జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా సమన్వయకర్త డాక్టర్ హేమంత్, ఐసీడీఎస్ పీడీ సువర్ణ, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ దినేష్ కుమార్, బాలసదన్ నిర్వాహకులు, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## వైస్సార్‌సీపీ జిల్లా కమిటీ సమావేశం



**ఒంగోలు, ప్రభాతవార్త**

ఒంగోలులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం సోమవారం జరిగింది. తొలుత నేతలు దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సమావేశానికి పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు, పార్టీ జిల్లా అధ్యక్షులు దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్సీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి ప్రభాకర్, మాజీ మంత్రి మేరుగ నాగార్జున, ఆదిమూలపు సురేష్, మాజీ ఎమ్మెల్యేలు కదిరి బాబురావు, ఉడుముల శ్రీనివాసరెడ్డి, కే.ఆదెన్న, కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్, ఒంగోలు ఇన్‌చార్జీ చుండూరి రవి, రాష్ట్ర కార్యదర్శులు కేవీ రమణారెడ్డి, వై.వెంకటేశ్వరరావు, బొట్ల రామారావు,

## గ్రామీణ మహిళలకు ఆర్థిక అక్షరాశ్యత పెంపుదలపై మాగుంట ప్రశ్న



**ఒంగోలు, ప్రభాతవార్త**

గ్రామీణ మహిళల ఆర్థిక అక్షరాశ్యత పెంపుదలకు పెట్టిన నివేశన్ దీదీ కార్యక్రమ లక్ష్యాలు, అవగాహన శిక్షణ కార్యక్రమాలు, ప్రైవేటు సంస్థల సహకారం, సాధించిన ప్రగతి, భవిష్యత్ ప్రణాళిక గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర హైవేస్ శాఖ మంత్రి హర్ష్ మల్హోత్రా సమాదానమిస్తూ - దేశంలో గ్రామీణ మరియు వెనుకబడిన ప్రాంతాల మహిళలకు ఆర్థిక నిర్ణయాలు, మోసాల నివారణ, డిజిటల్ బ్యాంకింగ్, పొదుపు మరియు పెట్టుబడులపై అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యంగా నివేశన్ దీదీ - దశ ॥ కార్యక్రమాన్ని ప్రభుత్వం 742025 తేదీన ప్రవేశ పెట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమం క్రింద మహిళల కోసం మహిళలే నిర్వహిస్తారని మరియు అంగన్వాడి సెంటర్లు, స్వయం సహాయక బృందాల సెంటర్లు, పంచాయితీలు మరియు మహిళా మండళ్ళ లో అవగాహన మరియు శిక్షణ కార్యక్రమాలు మరియు కాంపులు నిర్వహించబడుచున్నాయని తెలిపారు. 40,000 మంది పోస్టల్ మహిళా కార్మికులకు ఆర్థిక ఉపాధ్యాయ శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2023-24లో 50, 2025-26 (9/2025 వరకు) 113 జరిగాయని తెలిపారు. దేశం మొత్తంలో రెండు దశలలో 1892 క్యాంపులు జరుగగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 163 జరిగాయని కేంద్ర మంత్రి తెలియజేశారు.

## శక్తి యాప్ గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు



**జె. పంగులూరు డిసెంబర్ 8 ప్రభాతవార్త**

మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను, అత్యాచారాలను అరికట్టేందుకు శక్తి యాప్ ఎంతో దోహదపడుతుందని బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ అన్నారు. బాపట్ల జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ ఐ.పీ.ఎస్ ఆదేశాల మేరకు చీరాల డి.ఎస్.పి మోయిన్ సూచనలతో జె పంగులూరు మండలంలోని ముప్పవరం పాటిబండ్ల శ్రీమన్నారాయణ చౌదరి కమిటీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ప్రధానోపాయస ప్రధానోపాధ్యాయులు పుచ్చకాయల ప్రసాదు ఆధ్వర్యంలో పంగులూరు యస్.ఐ.బి. వినోద్ బాబు, చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం కానిస్టేబుల్ కె. సుబ్బారావు శక్తి యాప్ గురించి విద్యార్థిని, విద్యార్థులకు సోమవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. చీరాల సబ్ డివిజన్ శక్తి యాప్ బృందం కానిస్టేబుల్ కె.సుబ్బారావు మాట్లాడుతూ శక్తి యాప్ మహిళలకు, విద్యార్థినిలకు అత్యవసర సమయంలో తక్షణం రక్షణ సహాయాన్ని అందించేందుకు ఈ యాప్ ఎంతగానో దోహదపడుతుందని, ఎవరైనా ఈవ్ టీజింగ్, బాల్య వివాహాలను అరికట్టే విధంగా ఈ యాప్ ఉపయోగ పడుతుందన్నారు. ఈ సందర్భంగా ఎస్సై బి వినోద్ బాబు మాట్లాడుతూ మహిళలు పిల్లలపై నేరాలు చేస్తే వెంటనే శక్తి టీం బృందానికి బృందం దేవికలతో ఎక్కడ దాక్కున్న పట్టు పడతారని ఫోక్స్ కేసుల్లో బిల్ కష్టమే శిక్ష మాత్రం ఖాయమన్నారు. విద్యార్థులకు నేరాల తీవ్రత వివరిస్తూ సైబర్ నేరాలు చేసిన డిజిటల్ ఫుట్ ప్రింటుతో గుర్తింపు తప్పదని, సోషల్ మీడియా దుర్వినియోగంపై హెచ్చరికలు జారీ చేశారు. హెల్ప్ లైన్ నెంబర్లు 100, 112నెంబర్‌లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌యం పుచ్చకాయల ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెండో రోజు కొనసాగిన డ్రాయింగ్ పోటీలు



**చీరాల, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

చీరాల రోటరీ క్లబ్, ఇన్నర్ వీల్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో 2వ రోజు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. వివిధ పాఠశాలల నుండి 120 మంది విద్యార్థులు పోటీలకు హాజరయ్యారు. చీఫ్ ఆర్గనైజర్‌గా వలివేటి మురళీ కృష్ణ, ఆర్గనైజర్స్ ఎంపీ రామారావు, మువ్వల వెంకట రమణారావు, పుల్లయ్యానాయుడు, ఆంజనేయులు వ్యవహరించారు. డ్రాయింగ్ టీచర్స్‌గా తిరుమల భవాని, బి.అరవింద్, నాగ శైలజ జడ్జిలుగా కొనసాగారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ జూనియర్స్ విజేతలు డి.శ్రీనివాసులు, డి.ప్రణీత, ఏ.వాసంతి, సీనియర్స్ డి.నంద విజయ కిషోర్, పి.కావ్యాంజలి, పి.వెంకట శృతిని ప్రకటించారు. కార్యక్రమంలో జాలాది కృష్ణమూర్తి, తిరుమలశెట్టి లక్ష్మీ ప్రతాప్, పోలుదాసు రామకృష్ణ, శివాంజనేయ ప్రసాద్, బాల వెంకటేశ్వరరావు, డీవీ సురేష్, డాక్టర్ బాబురావు, జాగర్లమూడి సురేష్, పొట్టి శ్రీనివాసరావు, విజయ కుమార్, హేమంత్ కుమార్, సుభాషిణి, భాను కుమారి,నళిని, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## యూరియా కొరత తీర్చాలంటూ వైసీపీ నాయకులు వినతి



**చీరాల, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

చీరాల నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్‌బాబు ఆదేశాల ప్రకారం బాపట్ల కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీ ఇవ్వడం జరిగింది. చీరాల నియోజకవర్గంలో ఈ యూరియా కొరత భాగా ఉంది. చీరాల వ్యవసాయ పరపతి సంఘం వారు ఇంత వరకు ఎరువులే తేలేదు. నియోజకవర్గంలో వేటపాలెం చీరాల మండలాలు రైతు భరోసా కేంద్రాలు మొత్తం 41 ఉన్నాయి. వాటిలో కొన్నింటికి మాత్రమే ఇచ్చారు. కనుక మిగిలిన అన్ని రైతు భరోసా కేంద్రంలో యూరియా ఇవ్వాల్సిందిగా అలాగే చీరాల వ్యవసాయ పరపతి సంఘం తప్పనిసరిగా ఎరువులు తెచ్చి రైతులకు ఇవ్వాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రైతు విభాగ అధ్యక్షులు కావూరి రమణారెడ్డి, దేవసహాయం రైతులు పాల్గొన్నారు.

## కుంచేపల్లిలో టీడీపీ నాయకులు సంబరాలు



**కొనకనమిట్ల, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

వెనుకబడ్డ ప్రాంతమైన మార్కాపురాన్ని జిల్లా ఏర్పాటు ప్రకటనపై పలువురు టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మార్కాపురంను జిల్లాగా ప్రకటించడం పట్ల పొదిలి మండలంలోని కుంచే పల్లిలో ఆ గ్రావ సర్పంచ్ వరికుంట్ల కాంతమ్మ డేవిడ్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డిలు తమ మాటకు కట్టుబడి మార్కాపురంను జిల్లా చేశారన్నారు. చంద్రబాబు, కందుల నారాయణరెడ్డి చిత్రపటాలకు పెద్ద ఎత్తున పాలాభిషేకం చేశారు.

# ప్రకాశం వార్త



తెలుగు జాతీయ దినపత్రిక

## ప్రభుత్వ సిబ్బందికి అభినందనలు



**ఒంగోలు, ప్రభాతవార్త**

ఒంగోలు నగరంలోని జిజిహెచ్ ఆడిటోరియం నందు ప్రకాశం జిల్లా బంగారు పథకాన్ని సాధించడం ద్వారా ఎర్రగొండపాలెం యాస్పిరేషనల్ బ్లాక్ విజయం సాధించడం ద్వారా ఈ విజయంలో భాగస్వాములైన ప్రభుత్వ సిబ్బందికి అభినందన కార్యక్రమంలో మంత్రి స్వామి, జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, వై పాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబుతో కలిసి పాల్గొన్న ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు పాల్గొని జిల్లా ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- జిల్లా కలెక్టర్ రాజాబాబు**



**ఒంగోలు, ప్రభాతవార్త**

ఒంగోలు కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరం నందు ప్రకాశం జిల్ల కలెక్టర్ పి.రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన్న ఓబులేసు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు చేతుల మీదుగా పల్స్ పోలియోకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఇందులో భాగంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు అర్జీదారులకు, అధికారులకు పల్స్ పోలియో గురించి వివరిస్తూ.. పల్స్ పోలియో కార్యక్రమం డిసెంబర్ 21వ తేదీ అనగా ఆదివారం జరుగుతుందని, అలాగే 22, 23వ తేదీలలో గృహ సందర్శనాల ద్వారా పల్స్ పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. పల్స్ పోలియో చుక్కలు అప్పుడే పుట్టిన బిడ్డ దగ్గర నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలు అందరికి పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. జిల్లాలో ప్రతి ప్రాథమిక, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ప్రతి వార్డు, గ్రామముల నందు ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది, వాలంటీర్స్ ద్వారా పోలియో చుక్కలు అందించాలని తెలిపారు. ఇండియాను పోలియో రహిత దేశంగా గుర్తించారని, కానీ ప్రక్కనున్న పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్‌లాంటి ఇతర దేశాలలో పోలియో కేసులు ఉన్నందువలన ముందు జాగ్రత్తగా నేషనల్ ఇమ్మునైజేషన్ డే లో భాగంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. ఈ పల్స్ పోలియో కార్యక్రమం 1995 వ సంవత్సరం నుండి నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ పల్స్ పోలియో చుక్కలు రైల్వే స్టేషన్‌ల యందు, బస్ స్టాండ్‌ల యందు, సంచాల జాతులు ఆవాసాల యందు, ఇటుక బట్టీల యందు, బిల్డింగ్ కట్టే ప్రదేశాల నందు పల్స్ పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. ఈ పల్స్ పోలియో చుక్కల వల్ల పోలియో వ్యాధిని నిర్మూలించాలని ప్రతి పిల్లవాడికి పోలియో చుక్కలు వేయాలని ప్రతి చోట పోలియో వాక్సిన్ అందరికి అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రతి సారి రెండు చుక్కలు పోలియో ఫ్రీ నిరంతరంగా విజయం సాధించాలని తెలిపారు. భారతదేశం పోలియో రహిత దేశం కానీ కొన్ని దేశాలలో పోలియో ఇప్పటికి ఉంది, మల్లి తిరిగి రావచ్చు, మీ పిల్లలకు రక్షణ కల్పించడంలో ఎలాంటి తప్పులు చేయవద్దని పోలియో మోతాదును ప్రతి సారి ఇవ్వండి అని పోలియో ఫ్రీ విజయం సాధించడంలో దేశానికి తోడ్పడండి అని తెలిపారు. జిల్లాలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పోలియో దినం జరుగుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పోలియో రహిత దేశం గాను, రాష్ట్రం గాను, జిల్లా గాను, గ్రామం గాను ఉండాలని తెలిపారు. ఇంటెన్సిఫైడ్ పల్స్ పోలియో ఇమ్మ్యునైజేషన్ కార్యక్రమం డిసెంబర్ 21వ తేదీ 2025వ సంవత్సరం జరుగుతుంది. ఈ పల్స్ పోలియో సమాచారం ఈ క్రింది టేబుల్ నందు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఐఓ డాక్టర్ కమలశ్రీ, జిల్లా ఆరోగ్య విస్తరణ, మీడియా అధికారి బెల్లం నరసింహారావు, సరోజిని, డి.శ్రీనివాసరావు, శ్రీదేవి, పలువురు ఆరోగ్య సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

## మెప్మాలో అవినీతిపరులపై చర్యలు తప్పవు

**- ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు**



**ఒంగోలు, ప్రభాతవార్త**

మెప్మాలో అవినీతి గురించి ప్రస్తుతం విచారణ జరుగుతున్నది త్వరలో నివేదకు వస్తుంది, నివేదక ఆధారంగా తప్పకుండా చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే దామచర్ల పేర్కొన్నారు. సోమవారం శాసనసభ్యులు దామచర్ల జనార్దన్‌రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఒంగోలు నగరపాలక సంస్థ ప్రకటన ఇవ్వడం జరిగిన్నారు. చాలా సంవత్సరాల తర్వాత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బి.పి.ఎస్ స్కీమును ప్రకటించింది. ఈ స్కీము ద్వారా అనుమతులు లేకుండా ప్లాను తీసుకొకుండా నిర్మించిన భవనాలు, ఆపార్టుమెంట్లు, ఇల్లు మరియు డీవియెషన్‌తో కట్టిన నిర్మాణాలకు తగిన ఫీజు చెల్లించి క్రమబద్దీకరణ చేసుకునే అవకాశం కల్పించబడిందన్నారు.. కావున మార్చి 11,2026వరకు మాత్రమే ఈ అవకాశం ఉంటుందన్నారు.. అంతేకాకుండా ఇదే చిట్టచివరి అవకాశం మళ్ళీ భవిషత్తులో ఇలాంటి అవకాశం ఉండదు, కావున ప్రతిఒక్కరు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొవల్సిందిగా కోరడం జరుగుతున్నది తెలియజేసారు. మన ఒంగోలు నగరంలో లైసెన్సుడ్ ఇంజినీరు ద్వారా రూ.10 వేలు లు చెల్లించి అప్లై చేసుకోవచ్చు అన్ని తెలిపారు. 1997 డిశంబర్ 31 తేదికి ముందు కట్టిన భవనాలకు 25 రాయితీ ఉంటుంది. స్లమ్స్ ఏరియాలోని భవనాలకు 50 రాయితీ కల్పించబడుతుందన్నారు. మార్చి 11, 2026 చివరి రోజు కాబట్టి ఆ తర్వాత బి.పి.ఎస్ చేసుకోని ఇల్లు, భవనాలు ఆపార్టుమెంట్, ఎక్కువ ఎత్తు అంతస్తులను కూల్చివేయటం జరుగుతుంది అని తెలిపారు. పూర్తి వివరాలకు ఒంగోలు నగరపాలక సంస్థలోని “ ప్లానింగ్ సెక్షన్” లో సంప్రదించండి లేదా 08592 227766 నెంబర్‌కి పోను చేసి సంప్రందించండి అన్ని తెలియజేసారు. బి.పి.ఎస్ స్కీమ్ అఖరు తేది. 11.03.2026 కావున ఈ చిట్ట చివరి బి.పి.ఎస్ అవకాశాన్ని వినియోగించుకోవాలి అన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ వెంకటేశ్వరావు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నడం జరిగినది.

## బాలికల హాస్టల్‌లో వసతులు పట్ల సంతృప్తి



**కొత్తపట్నం డిసెంబర్ 7. ప్రభాతవార్త**

బాలికల సమీకృత వసతి గృహంలో వసతులు సంతృప్తికరంగా ఉందని జిల్లా రెవిన్యూ అధికారి చిన్న ఓబులేసు తెలిపారు. సోమవారం రాత్రి మండల కేంద్రమైన కొత్తపట్నం బాలికల సమీకృత హాస్టల్ నందు ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి వసతులు గురించి ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బాలికల హాస్టల్ను పరిశీలించడం జరిగిందన్నారు. విద్యార్థినిలతోమాట్లాడి హాస్టల్ పరిస్థితులు మెనూ పాటిస్తున్నారా లేదా టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉన్నాయా లేవని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిలతో పాటు కలసి భోజనం చేయడం జరిగింది. భోజనం సంతృప్తికరంగా ఉందన్నారు. అయితే టాయిలెట్స్ పరిశుభ్రంగా లేవని ఈసారి తనిఖీ చేసే సమయంలో పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. హాస్టల్ చుట్టూ ఉన్న ప్రహరీ తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన వెంట సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మీనాయక్ హాస్టల్ వార్డెన్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## చంద్రన్న మార్కాపురం జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తాం:కందుల

**మార్కాపురం, డిసెంబరు 8, ప్రభాతవార్త**



మార్కాపురం జిల్లా ప్రకటించడంతో పశ్చిమ ప్రకాశం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందనే నమ్మకాన్ని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి వ్యక్తం చేశారు. పట్టణంలోని 15వ వార్డులో కార్యకర్తల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో, అలాగే చంద్రబాబు నాయుడు చిత్రపటానికి మహిళలు నిర్వహించిన పాలాభిషేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం ఆర్థికంగా దెబ్బతిన్నప్పటికీ, ప్రస్తుత ప్రభుత్వం ప్రతి హామీని అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందన్నారు. వైకాపా ప్రభుత్వం ఎన్నికలయిన తర్వాత మార్కాపురం జిల్లాను ఇవ్వకుండా ప్రదేశిక ప్రజలపై వివక్ష చూపిందని, అయితే చంద్రబాబు నాయుడు మాట తప్పని నాయకుడిగా జిల్లా ఏర్పాటుకు చేసుకున్న సంకల్పాన్ని నిలబెట్టారని అన్నారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయడంపై కూడా మక్కువతో పని జరుగుతోందని పేర్కొంటూ, అది పూర్తయిన వెంటనే పశ్చిమ ప్రకాశం సస్యశ్యామలం కానుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలు నమ్మిన ప్రతి మాటను నెరవేర్చడం తమ ప్రభుత్వ ధ్యేయమని, జిల్లా సాధన కోసం ఎన్నో పోరాటాలు చేసిన గర్వం ఈ ప్రాంతానికే చెందుతుందని స్పష్టం చేశారు. కందుల నారాయణరెడ్డికి స్థానిక కార్యకర్తలు ఘన స్వాగతం పలుకుతూ పూల వర్షం కురిపించారు. ప్రజలు ఆయనకు పూలమాలలు వేసి సత్కరించగా, మహిళలు చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి, బీజేపీ నేత పీవీ కృష్ణారావు, ఎన్ డీ ఏ కూటమి నాయకులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జేఎన్టీయూకే కాకినాడ సెంట్రల్ జోన్ వాలీబాల్ విన్నర్‌గా సెయింట్ ఆన్స్




**వేటపాలెం, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

జేఎన్‌టీయూకే కాకినాడ సెంట్రల్ జోన్ ఉమెన్స్ వాలీబాల్ పోటీలలో సెయింట్ ఆన్స్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ఫైనల్లో సెయింట్ మేరీస్ ఇంజనీరింగ్ కళాశాల గుంటూరు వారితో తలపడిన సెయింట్ ఆన్స్ జట్టు అలవోకగా విజయం సాధించింది. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం విద్యార్థులను సత్కరించింది. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు, ప్రిన్సిపాల్ కే.జగదీష్, పిటి అన్నం శ్రీనివాసరావు,సిబ్బంది విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## క్విస్ కళాశాలలో ప్రారంభమైన స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2025 గ్రాండ్ ఫినాలే

- హ్యాకథాన్‌లో పోటీపడుతున్న 126 మంది విద్యార్థులు
- 12 రాష్ట్రాల నుంచి వచ్చిన 18 టీమ్‌లు
- మూడోసారి ఆతిథ్యం ఇస్తున్న క్విస్ కళాశాల







**ఒంగోలు, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఇన్నోవేషన్ సెల్, అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ) జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2025 ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఘనంగా ప్రారంభమైంది. 12 రాష్ట్రాల నుంచి 126 మంది ఈ హ్యాకథాన్‌లో పాల్గొంటున్నారని క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి దేవి తెలియజేశారు. దేశవ్యాప్తంగా 60 నోడల్ సెంటర్లు ఉండగా.. అందులో క్విస్ ఒకటిగా ఎంపికైంది. క్విస్ కళాశాల మూడోసారి ఈ హ్యాకథాన్ కి ఆతిథ్యం ఇస్తుంది. ఈ సందర్భంగా స్థానిక కళాశాలలో ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. నెల్లూరు విక్రమ్ సింహపురి యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు ఇలాంటి హ్యాకథాన్ లు నిర్వహించడం ఎంతో ఉపయోగకరం అని అన్నారు. ఉద్యోగాలు వెతుక్కునే పరిస్థితి కాకుండా, ఉద్యోగాలు ఇచ్చే స్థితికి విద్యార్థులు వెళ్లేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకుని ఇలాంటి హ్యాకథాన్ లు నిర్వహించడం వల్ల భారతదేశం కూడా ఎంతగానో ముందుకు వెళ్తుందని అభిప్రాయపడ్డారు. క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇలాంటి కార్యక్రమం జరగడం ఆనందంగా ఉందని, ఇంజనీరింగ్ విద్యను అభివృద్ధి చేయడం పట్ల క్విస్ తీసుకున్న అద్భుతమైన నిర్ణయాల వల్లే ఇలాంటి అద్భుతమైన అవకాశాలు క్విస్ కళాశాలకు దక్కుతున్నాయని ఆయన అన్నారు. అనంతరం మాటాడిన శ్రీనిడమానూరి ఎడ్యుకేషనల్ ఇన్ స్టిట్యూట్ వైస్ ప్రెసిడెంట్ బాచిన చెంచు ప్రసాద్... వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం దేశాభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తుందని అన్నారు. క్విస్ ఇంజనీరింగ్ కళాశాల మూడోసారి ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం ఎంతో గర్వకారణం అని అన్నారు. తమ కళాశాలలో కూడా విద్యార్థులు అద్భుతమైన ప్రాజెక్ట్ లు చేస్తున్నారని అన్నారు. స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ అనేది విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. అనంతరం ఏఐసీటీఈ ఛైర్మన్ ప్రొఫెసర్ టీజీ సీతారామ్ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ ని వర్చువల్ గా ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని ఏఐసీటీఈ నోడల్ సెంటర్ ఇంఛార్జ్ డాక్టర్ శృతి భార్గవ ఛౌబే, టీసీఎస్ సీనియర్ కన్సల్టెంట్ ప్రతాప్ కొల్లా పర్యవేక్షించారు. 12 రాష్ట్రాల నుంచి 126 మంది పోటీదారులుస్టార్మ్ ఇండియా హ్యాకథాన్ 2025 గ్రాండ్ ఫినాలె లో క్విస్ నోడల్ సెంటర్ కి నాలుగు ప్రాబ్లమ్ స్టేట్ మెంట్స్ ఇచ్చినట్లు కన్వీనర్ డాక్టర్ డి. బుజ్జిబాబు తెలియజేశారు. ఇండియన్ హెరిటేజ్ అండ్ కల్చర్, మెడ్, హెల్త్, బయోటెక్, స్టూడెంట్ ఇన్నోవేషన్ ఆన్ మిస్ లీనియస్, ఎనర్జీ రెన్యూవల్ అండ్ కన్జర్వేటివ్ సిస్టమ్, సస్టైనబులిటి అంశాలపై 126 మంది పోటీ పడుతున్నట్లు తెలియజేశారు. 12 రాష్ట్రాల విద్యార్థులకు క్విస్ కళాశాల ఆతిథ్యం ఇచ్చినట్లు చెప్పారు. వాళ్లంతా 36 గంటల పాటు పోటీలో పాల్గొంటారని అన్నారు. వివిధ విభాగాలకు చెందిన 14 మంది జ్యూరీ సభ్యులుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. పోటీల్లో గెలపొందిన వారికి మంగళవారం జరిగే ముగింపు కార్యక్రమంలో బహుమతులు అందజజేస్తారని చెప్పారు. పోటీదారుల కోసం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో క్విస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, డీపీఎస్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ సుబ్బారావు, వివిధ విభాగాల డీన్‌లు, హెచ్ వోడీలు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ



**ముండ్లమూరు, డిసెంబర్ 8, ప్రభాతవార్త**
మండలంలోని పులిపాడు గ్రామంలో ఉన్న ఎంపీయుపీ పాఠశాల నందు సింగన్నపాలెం గ్రామానికి చెందిన రెడ్డిమాసు రాఘవులు తండ్రి అయిన రెడ్డిమాసు రాములు 16వ వర్ధంతి సందర్భంగా విద్యార్థులకి ప్లేట్లు, గ్లాసులు, ఫ్రూట్స్ పంపిణీ చేసిన రెడ్డిమాసు శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు, తల్లిదండ్రుల ఆశయ సాధన కోసం భాగా చదువుకొని మంచి స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పదివేలు ఆర్థిక సహాయం అందజేసిన టీడీపీ నాయకుడు దిరిశాల శ్రీనివాసరావు(పాల శ్రీను)



**ముండ్లమూరు, డిసెంబర్ 8, ప్రభాతవార్త**
మండలంలోనివేముల గ్రామంలో అనారోగ్యంతో చనిపోయిన కోనంకి జయశ్రీ కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కోనంకి జయశ్రీ మామ కోనంకి పేతురు కుటుంబానికి సోమవారం అందజేసిన టీడీపీ నాయకులు దిరిబూవాల శ్రీనివాసరావ (పాల శ్రీను). ఈ సందర్భంగా కోనంకి పేతురు కుటుంబానికిఅండగా ఉంటామని ఆయన తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో వేములబండ గ్రామ టీడీపీ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## దొనకొండ, కురిచేడు మండలాలను మార్కాపురం జిల్లాలో కలపాలని జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం



**దర్శి, డిసెంబర్ 8, ప్రభాతవార్త**
ఇటీవల ఏర్పడిన మార్కాపురం జిల్లాలో దొనకొండ, కురిచేడు మండలాలను కలపాలని రాష్ట్ర అసాంఘటిత కార్మికుల,ఉద్యోగుల కాంగ్రెస్ పార్టీ చైర్మన్ దర్శి నియోజకవర్గం సమన్వయకర్త కైపువెంకటకృష్ణారెడ్డి సోమవారం కలెక్టర్‌ని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో దొనకొండ, కురిచేడు మండలాలు ఉంటే అక్కడ ప్రజలకు కలిగే తీవ్ర నష్టాన్ని కలెక్టర్‌కి వివరించడం జరిగింది. నియోజకవర్గంలో పెద్ద గ్రామ పంచాయతీలోని తీసుకొని మండలాలుగా ఏర్పాటు చేసి దర్శి నియోజకవర్గాన్ని అలాగే ప్రకాశం జిల్లాలో కొనసాగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గోరంట్ల కోటేశ్వరరావు, కేకేసీ ప్రధాన కార్యదర్శి సుధీర్ వర్మ, దొనకొండ నాయకులు, దర్శి నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ హిత జీవనశైలి అలవర్చుకోవాలి

**- ఏపీ నేషనల్ గ్రీన్ కోర్ రాష్ట్ర డైరక్టర్ స్రవంతి**





**దర్శి, డిసెంబర్ 8, ప్రభాతవార్త**
సోమవారం పర్యావరణ విద్యపై 8, 9తరగతులు చదువుతున్న విద్యార్థులకు దర్శి మండలం లోని వివిధ పాఠశాలల్లో వర్క్ షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మిషన్ లైఫ్ 2023-28లో భాగంగా పర్యావరణ హిత జీవనశైలిని విద్యార్థులు అలవర్చుకోవాలన్నారు. కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ, ఏపీప్రభుత్వం ఆధ్వర్యంలో పర్యావరణ విద్యా కార్యక్రమం (ఎన్విరాన్‌మెంటెల్ ఎడ్యుకేషన్ ఫోగ్రాం) అమలు చేయడం జరుగుతుందని, పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు కృషిచేయాలన్నారు. ఆమె మాట్లాడుతూ పర్యావరణంలో వస్తున్న మార్పులు, కాలుష్య కారకాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మొక్కలు పెంచాల్సిన ఆవవ్యకతపై అవగాహన కలిగి ఉండాలన్నారు.ఆమె వెంట మండల విద్యాశాఖాధికారిణి రమాదేవి, ప్రాజెక్టు ఆఫీసర్ సత్యనారాయణ, శివకుమార్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## మోదేపల్లి మేజర్‌ని పరిశీలించిన ఎన్నెస్పీ ఈఈ విజయలక్ష్మీ



**ముండ్లమూరు, డిసెంబర్ 8, ప్రభాతవార్త**
మండలంలోని శంకరాపురం, కొటికలపూడి దగ్గర ఉన్న మోదేపల్లి మేజర్ 44వ కిలోమీటర్ దగ్గర నీటి ప్రవాహాన్ని పరిశీలించిన ఎన్నెస్పీ ఈఈ యు.విజయలక్ష్మి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే నీటిని రైతులు పొలాలకు వృధా చేయకుండా పొలాలకు వినియోగించుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు, ఏఈలు క్రాంతి కుమార్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి ఉపాధ్యాయుల ఆటల పోటీల నిర్వహణ



**మార్టూరు, డిసెంబర్ 8, ప్రభాతవార్త**
మార్టూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మార్టూరు నందు మండలంలోని ఉపాధ్యాయుల ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి ఎంసీహెచ్ వస్రామ్ నాయక్ ప్రారంభించగా, మండలంలోని వివిధ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల నుండి ఆసక్తి కలిగిన ఉపాధ్యాయులు క్రికెట్ ఆటలో పాల్గొన్నారు. గెలుపొందిన ఉపాధ్యాయుల జట్టుకు చిమ్మిరి బండ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.నాగేశ్వరరావు కెప్టెన్‌గా వ్యవహారించగా వి.ప్రభాకర్, ఆర్.శ్రీనివాసరావు, ప్రతాప్‌రాంబాబు,నాగేశ్వరరావు,జానీభాష, రామ్‌నాయక్, డి.ఏలియా, ఎం.సుబ్రహ్మణ్యం, చంద్రశేఖర్, సునీల్ బాబు, వెంకటేశ్వర్లు, అంకమ్మరావు తదితరులు సభ్యులుగా ఉన్నారు. ఈ జట్టును ఈనెల 15వ తేదీన జరగనున్న డివిజన్ స్థాయి పోటీల కొరకు పంపడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 కే.ప్రేమలత, హెచ్ఎం రూత్ మెర్సీ,జాయ్, మండలంలోని పాఠశాలల నుండి ఆటల పోటీలు ఆసక్తి కలిగిన ఉపాధ్యాయులు, సీఆర్పీలు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### నూతన సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన వేశపోగు గురు ప్రసాద్, సుందర్




**హనుమంతునిపాడు, డిసెంబర్ 8, ప్రభాతవార్త**
కనిగిరి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ ఉప్పుటూరి శ్రీనివాసులును సోమవారం సీఐ కార్యాలయంలో హనుమంతునిపాడు మండల వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వేశపోగు గురుప్రసాద్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు వేశపోగు సుందర్‌లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## మార్కాపురం జిల్లాలో దర్శి కలపాలని విద్యావంతుల వేదిక డిమాండ్

**- సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభం**

**- అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేత**





**మార్కాపురం, డిసెంబరు 8, ప్రభాతవార్త**
మార్కాపురం పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్‌లో విద్యావంతులు మరియు మేధావుల వేదిక ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కూటమి ప్రభుత్వం ప్రకటించిన తాజా జిల్లా పునర్వ్యవస్థీకరణపై తీవ్ర ఆవేదన వ్యక్తమైంది. మార్కాపురం జిల్లాగా ప్రకటించినప్పటికీ దర్శి నియోజకవర్గాన్ని ఇందులో కలపకపోవడం ప్రజల ఆశలను నీరసం చేసిందని వేదిక నేతలు పేర్కొన్నారు. వేదిక సభ్యులు మాట్లాడుతూ మార్కాపురం - గిద్దలూరు - ఎర్రగొండపాలెం పరిసరప్రాంతాలు విస్తారమైన అటవీ ప్రాంతాలు కావడంతో ఆర్థిక వనరులు పరిమితమై పోతున్నాయని, జిల్లాకేంద్రంగా మార్కాపురం అభివృద్ధి చెందాలంటే దర్శి నియోజకవర్గాన్ని తప్పనిసరిగా జోడించాలని అభిప్రాయపడ్డారు. దర్శి నియోజకవర్గం మార్కాపురంతో కలిస్తే, దొనకొండలో ఉన్న 56వేల ఎకరాల ప్రభుత్వ భూమిని పరిశ్రమల కోసం వినియోగించి ఆర్థికాభివృద్ధికి దోహదం చేసే అవకాశాలు ఉన్నాయని వివరించారు. వ్యవసాయం, కూలి పనుల కోసం దర్శి ప్రాంతం నుంచి వేలాది మంది మార్కాపురం వైపు వలస వస్తుండటం కూడా రెండు ప్రాంతాల అనుబంధాన్ని స్పష్టం చేస్తుందని వేదిక నాయకులు తెలిపారు. ఈ నేపథ్యంలో దొనకొండ, కురిచేడుతో పాటు దర్శిని మార్కాపురం జిల్లాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వేదిక ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించబడింది. అనంతరం ప్రజల అభిప్రాయాలతో కూడిన వినతిపత్రాన్ని అంబేద్కర్ విగ్రహం వద్ద అధికారులకు అందజేశారు. ప్రజల అభిలాషలను ప్రతిబింబించే ఈ ఉద్యమాన్ని విస్తృత స్థాయిలో కొనసాగిస్తామని వేదిక సభ్యులు తెలిపారు.

## అనుమలవీడు సచివాలయంలో నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

**రాచర్ల, డిసెంబర్ 8, ప్రభాతవార్త**
నంద్యాలపట్టణానికి చెందిన అమరావతి నేత్రాలయ వైద్య బృందం వారిచే,మండలంలోని అనుమలవీడు గ్రామ సచివాలయంలో నేడు (మంగళవారం) ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని స్థానిక సర్పంచ్ పల్నాటి లతీఫ్ తెలిపారు. కంటి వైద్య నిపుణులు డాక్టర్ బి అమరావతి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తారని, అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు కూడా ఉచితంగా చేస్తారని తెలిపారు పరీక్షలకు వచ్చేవారు తమ ఆధార్ కార్డు వెంట తెచ్చుకోవాలని అన్నారు.మండల పరిసర ప్రాంతాల ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఏఎస్ఐగా పదోన్నతి పొందిన వెంకటేశ్వర్లు



**రాచర్ల, డిసెంబర్ 8, ప్రభాతవార్త**
రాచర్ల పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కొప్పుల వెంకటేశ్వర్లు ఏఎస్ఐగా పదోన్నతి పొందారు. వెంకటేశ్వర్లు కొండేపిలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ గత నాలుగు నెలల క్రితం బదిలీపై రాచర్ల హెడ్ కానిస్టేబుల్‌గా వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఆయనకు ఉన్నత అధికారులు పదోన్నతి కల్పించి రాచర్ల స్టేషన్‌లోనే బాధ్యతలు అప్పగించారు. సోమవారం ఆయన ఏఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు. స్థానిక పోలీసులు, ప్రజలు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

## నేడు హసనాపురం గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**కొమరోలు, డిసెంబర్ 8 ,ప్రభాతవార్త**
మండలంలోని తాటిచెర్ల మోటు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని హసనాపురం గ్రామంలో మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఏ ఈ శ్రీనివాసులు తెలిపారు. హసనాపురం గ్రామంలో ఉదయం 8.30 గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు ఆర్డిఎస్ఎస్ కొత్త లైన్ వేయడం జరుగుతుందని కావున విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని తెలిపారు. వినియోగదారులు, ప్రజలు సహకరించాల్సిందిగా తెలిపారు.

# టీడీపీ ప్రజా ఉద్యమానికి ప్రతీక

**- ఎన్టీఆర్ చైతన్య రథయాత్ర రాజకీయాల్లో మహా విప్లవం**

**- భావజాలం- చరిత్రపై ఎమ్మెల్యే ఏలూరి శిక్షణ**



**మార్టూరు, డిసెంబర్ 8, ప్రభాతవార్త**
తెలుగు ప్రజల ఆశయాలే టీడీపీ పునాది అని టీడీపీ గుర్తు గుడిసె- చక్రం- నాగలి, పసుపు జెండా, సైకిల్ అన్ని కలిపి తెలుగువారి జీవన విధానం, గ్రామీణ విలువలు,శ్రామికుల గొప్పతనాన్ని ప్రతిబింబిస్తాయని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. సోమవారం తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం, భావజాలం, చరిత్రపై మండల పార్టీ అధ్యక్షులకు శిక్షణా శిబిరం టీడీపీ జాతీయ కార్యాలయం మంగళగిరిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పాల్గొని ప్రసంగించారు. పసుపు జెండా శుభ్రం- సంపదలకు ప్రతీక కాగా గుడిసె- నాగలి-చక్రం ఐతు-శ్రామిక కృషిని సూచిస్తాయని, సైకిల్ సామాన్యుడి పురోగతికి ప్రతీక అని వ్యాఖ్యానించారు. టీడీపీని ఎన్టీ రామారావు రాజకీయ పార్టీగా కాకుండా తెలుగు ఆత్మగౌరవ ఉద్యమంగా ప్రారంభించారని ఏలూరి గుర్తు చేశారు. ఆనాడు ఉన్నత వర్గాలకు మాత్రమే పరిమితమైన రాజకీయాల్లో అట్టడుగు వర్గాలకు, వృత్తి నిపుణులకు, విద్యా వేత్తలకు నాయకత్వ అవకాశాలు ఇచ్చింది ఒక్క టీడీపీ అని అన్నారు. జీఎంసీ బాలయోగి, ఎర్రన్నాయుడు తదితరులు అలాగే కేసీఆర్, రేవంత్ రెడ్డి వంటి అనేక మంది నాయకులు టీడీపీ వేదిక మీద నుంచి ఎదిగి తెలంగాణాలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.

### టీడీపీని ప్రజలు ఎందుకు ఎన్నుకుంటారంటే :

ప్రాంతీయ ఆకాంక్షలు+ జాతీయ దృక్పధం ఒకే సమయంలో ప్రాంతీయ అభివృద్ధి, జాతీయ బాధ్యతను నిర్వర్తించే పార్టీ టీడీపీ అని చెప్పారు. భవిష్యత్ తరాలకు దారి చూపే నాయకత్వాన్ని ఇవ్వడంలో టీడీపీ ప్రత్యేకమని తెలిపారు. సమాజ సేవకు అంకితభావంతో పని చేసే కేడర్ ఉండడం పార్టీ బలం అని పేర్కొన్నారు. 1984 లో లోక్‌సభలో 30 స్థానాలలో ప్రథమ ప్రాంతీయ ప్రతిపక్షంగా నిలిచిన టీడీపీ, నేషనల్ ఫ్రంట్ యునైటెడ్ ఫ్రంట్, ఎన్డీఏ ప్రభుత్వాల ఏర్పాటులో కీలక పాత్ర పోషించిందని అన్నారు. 2019- 2024 అంధకారం పాలనలో రాష్ట్రం ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వంలోని వైఫల్యాలను ఏలూరి స్పష్టంగా వివరించారు. చంద్రబాబును అక్రమంగా 52 రోజుల పాటు నిర్బంధించడం ప్రజాస్వామ్యం పై దాడి అని ఏలూరి అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు సాఫ్ట్‌వేర్ నిపుణుల నిరసనలు తెలియజేసిన విషయాన్ని స్మరించారు.

### 164 సీట్లు ఎందుకు ?.. ప్రజల తీర్పు :

తరచూ జరిగిన అప్రజాస్వామ్య చర్యలు, పాలన వైఫల్యాల నేపధ్యంలో రాష్ట్ర ప్రజలు విజనరీ నాయకుడు చంద్రబాబునాయుడే. రాష్ట్రాన్ని పునర్నిర్మించగలరనే నమ్మకంతో కూటమికి ఘన విజయాన్ని అందించారని ఏలూరి పేర్కొన్నారు.

# రోడ్డు సేఫ్టీపై అవగాహన



**మార్టూరు, డిసెంబర్ 8, ప్రభాతవార్త**
మార్టూరు పోలీసు స్టేషన్ పరిధిలో బొల్లాపల్లి టోల్‌గేట్ వద్ద సీఐ శేషగిరిరావు, రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు వారి ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ ఎవర్నెస్ ఫోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ శేషగిరిరావు మాట్లాడుతూ టూవీలర్ నడిపే ప్రతి ఒక్కరికి హెల్మెట్ చాలా అవసరం హెల్మెట్ లేనిదే హైవే మీదకు రావద్దు, మనం హెల్మెట్ పెట్టుకున్నందువల్ల చాలా మంచి ఉపయోగకరమని అది మన బాధ్యతగా భావించమని చెప్పారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు మాదాల సాంబశివరావు, రొటేరియన్ చెరుకూరి అంజిబాబు, ఏఎస్సై శ్రీనివాసులు, ఆంజనేయులు, రవికుమార్, టోల్‌గేట్ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు.

## శాశ్వత పట్టాలు ఇచ్చి మా కుటుంబాలను ఆదుకోండి



**ఒంగోలు- ప్రభాతవార్త**
మేముగత15 సంవత్సరాలుగా స్వర్గియ దామచర్ల అంజనేయులు కాలనీలో నివాస ముఉంటున్నాము. పేర్నమిట్ట గ్రామము, సంతనూతలపాడు మండలం, సర్వేనెం. 804,80ఇది. కుంట పోరంబోకు భూమిగా చెప్పి మాకు ఇంతవరకు శాశ్వత పట్టాలు గానీ,గృహాలుగానీ నిర్మించి ఇవ్వలేదు. గతములో ఎలక్షన్ టైంలో రాజకీయ నాయుకులు మాకు శాశ్వత పట్టాలు, గృహాలు నిర్మించి ఇస్తామని చెప్పారు. కానీ ప్రభుత్వాలు మారుతున్నాయి మాకు ఇంతవరకు ఎవ్వరూ న్యాయం చేయలేదు. మేము, ఇక్కడ 150 కుటుంబాలు, నివాసము వుంటున్నాము. మొన్న వచ్చిన దితా తుఫాన్‌లో మంచినీరు లేక వర్షానికి, చలికి, ఆహారం లేక కరెంటు లేక క్రిమి కీటకాల మధ్య పిల్లలు మరియు వృద్ధులతో చాలా కష్టపడ్డాము. ఇక్కడ మట్టి రోడ్లు వేశారు, కరెంటు లైను ఇచ్చారు. మాకు శాశ్వత పట్టాలు, మరియు గృహాలు నిర్మించే విధముగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరుకిమేము హృదయపూర్వకంగా విన్నవించుకొంటున్నాము. దయవుంచి మాజి శాశ్వత పట్టాలు ఇచ్చి మా కుటుంబాలను కాపాడవలసినదిగా తమరిని ప్రార్థించు చున్నాము.

## నారాయణ స్వామికి నివాళుర్పించిన లలిత్‌సాగర్



**దొనకొండ,డిసెంబర్ 8,ప్రభాతవార్త**
దొనకొండ మండలం, పడమటి వెంకటాపురం పంచాయతీలోని బాపన పల్లి గ్రామ టిడిపి నాయకుని పత్తి గురవయ్య కుమారుడు పత్తి నారాయణ స్వామి గత రాత్రి హైదరాబాద్ కార్‌ఆక్సిడెంట్ కారణంగా మృతి చెందగా విషయం తెలుసుకున్న టిడిపి యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌సోమవారం వారి స్వగ్రామానికి వెళ్లి నారాయణ స్వామి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి,ప్రఘడ సానుభూతి తెలియజేసి పార్టీ అన్నివిధాలుగా అండగా ఉంటుందని తెలియజేసారు. డా. లలిత్ పాటు మండల పార్టీ అధ్యక్షులు మోడీ ఆంజనేయులు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు నాగులపాటి శివకోటేశ్వర రావు, గ్రామ పార్టీ నాయకులు, క్లస్టర్లు, యూనిట్ బూత్ ఇంచార్జిలు తదితరులు ఉన్నారు.

# అక్రమ మద్యం విక్రయం కేసులో ఏడాది జైలు

**- డ్రంక్ అండ్ డ్రైవ్ - నలుగురికి 40 వేలు జరిమానా**

**సింగరాయకొండ, డిసెంబర్ 8, ప్రభాతవార్త**
మండలంలోని కలికివాయి జాతీయ రహదారి ఫ్లైఓవర్ పక్కన అక్రమంగా మద్యం, గంజాయి చెలామణి కేసులో పట్టుబడిన మహిళకు సింగరాయకొండ కోర్టు ఏడాది జైలు శిక్షతో పాటు జరిమానా విధించింది. పోలీసుల హెచ్చరికలను పట్టించుకోకుండా మాదకద్రవ్యాల విక్రయం కొనసాగించడంతో ఆమెపై చర్యలు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. క్రైం నంబర్ 358/2024, సెక్షన్ 34(ఎ) ఎక్సైజ్ చట్టం కింద నమోదైన కేసులో విచారణ అనంతరం నెల్లూరు జిల్లా విక్కిరాలపేటకు చెందిన తాడికొండ విజయలక్షి మ్మకి ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు 12 వేలు జరిమానా విధిస్తూ సింగరాయకొండ జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ (జూనియర్ సివిల్ జడ్జి) లీలా శ్యాంసుందరి తీర్పు చెప్పారు. అదే విధంగా మరొక కేసులో మద్యం సేవించి నిరక్ష్యంగా వాహనాలు నడిపిన నలుగురికి కోర్టు ఒక్కొక్కరికి 10 వేలు చొప్పున మొత్తం 40 వేలు జరిమానా విధించినట్లు సింగరాయకొండ ఎస్సై బండ్లమూడి మహేంద్ర తెలిపారు.

## దివ్యాంగుల సంక్షేమానికి చంద్రబాబు ఏడు వరాలు



**సింగరాయకొండ, డిసెంబర్ 8,ప్రభాతవార్త**
ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇంద్రధనస్సు పేరుతో దివ్యాంగుల సంక్షేమానికి ఏడు వరాలు ప్రకటించడంతో తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి షేక్ అబ్దుల్ అజీమ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దివ్యాంగుల పింఛన్‌ను రూ.3,000 నుండి రూ.6,000కు పెంచిన ప్రభుత్వం, ఇప్పుడు దివ్యాంగుల సమగ్ర అభివృద్ధికి దిశా నిర్దేశం చేస్తోందన్నారు. ప్రభుత్వం ఏపీఎస్ఆర్టీసీలో ఉచిత ప్రయాణం,స్థానిక సంస్థలు, కార్పొరేషన్లు, పీఎస్‌యూల్లో దివ్యాంగ ప్రతినిధికి నామినేటెడ్ పదవి,సబ్సిడీ పథకాలు విస్తరణ,క్రీడా-టాలెంట్ అభివృద్ధి స్కీములు అమలు,ప్రభుత్వ హౌసింగ్ ప్రాజెక్టుల్లో గ్రౌండ్ ఫ్లోర్ ప్రాధాన్యం,వినికిడి లోపం గల వారికి ప్రత్యేక డిగ్రీ కాలేజ్,రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో చదువుతున్న దివ్యాంగులకు అక్కడికే పింఛన్ పంపిణీతో ఏడు వరాలు ప్రకటించారు. దివ్యాంగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్‌లకు దివ్యాంగుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

### మార్కాపురం జిల్లా ఏర్పాటుపై ఏపీ ఎన్జీవో అసోసియేషన్ శుభాకాంక్షలు



**మార్కాపురం ,డిసెంబర్ 8,ప్రభాతవార్త**
నూతన మార్కాపురం జిల్లా ప్రకటించి నందుకు ఈరోజు ఏపీఎన్జీవో అసోసియేషన్, మార్కాపురం వారు మార్కాపురం పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం గౌరవ మార్కాపురం శాసనసభ్యులు శ్రీ కందుల నారాయణరెడ్డి గారిని కలిసి అభినందనలు తెలియజేశారు. ఈసందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ మార్కాపురం జిల్లా సాధనలో కందుల నారాయణరెడ్డి గారు అనేక పోరాటాలు చేశారని,తమ అధినేతను ఒప్పించి మెప్పించి జిల్లా సాధించారని అన్నారు.

# వృద్ధాశ్రమంలో అన్నదానం



**దర్శి, డిసెంబర్ 9, ప్రభాతవార్త**
పట్టణంలోని శ్రీషిర్డీ సాయిబాబా వృద్ధాశ్రమంలో సోమవారం అన్నదాన కార్యక్రమం జరిగింది. పామూరుకు చెందిన గుత్తి వెంకటేశ్వర్లు వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేసి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు శ్రీనివాసులు, వెంకట నాగ సాయి దీపిక్, వెంకట నాగ సాయి పవన్ శశిక్ పాల్గొన్నారు.

## స్కరుబపీపుస్ విషపు పురుగు కుట్టిన లక్షణాల అనుమానంతో ఒక మహిళ పరిస్థితి ఆందోళనకరం



**సంతనూతలపాడు, డిసెంబర్ 8, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం రుద్రవరం గ్రామంలో స్కరు బపీఫుస్ అనే విషపు పురుగు కుట్టిన లక్షణాలు అనుమానంతో కోయనాగేంద్రమ్మ(56) పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. నాగేంద్రమ్మకు దీని వల్ల జ్వరం, జలుబు, శ్వాస సమస్యకు , శరీరం రంగు మారటం, ప్లేట్ లెట్ పడిపోవడం చోటు చేసుకుంది. మొదట నాగేంద్రంను ఒంగోలు ప్రైవేటు హాస్పిటల్‌లో చేర్పించారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో గుంటూరులోని ప్రైవేటు హాస్పిటల్‌లో చేర్పించారు. తదుపరి అక్కడి నుండి గుంటూరు గవర్నమెంట్ హాస్పిటల్‌కు వారి కుటుంబాలకులు తరలించారు. ప్రస్తుతం నాగేంద్రమ్మ పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. నాగేంద్రమకు ఆయా విషపు పురుగు కుట్టిన లక్షణాలతో అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అధికారికంగా ఆయా స్క్రూరుబపీఫుస్ విషపు పురుగు నాగేంద్రమ్మకు కుట్టినట్లు వైద్యులు ధృవీకరించలేదు. నాగేంద్రమ్మకు ఆయా లక్షణాలు ఉండడంతో ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రుద్రవరం హైస్కూల్ సమీపంలో నాగేంద్రమ్మ కుటుంబం ఉంటున్నారు. సంతనూతలపాడు వైద్యులు డాక్టర్ నాగరాజు, సీహెచ్ఓ మాధవరావు, పంచాయతీ కార్యదర్శి మమత,వైద్య,సచివాలయ సిబ్బంది, ఆయా ఏరియాలో శానిటేషన్ పక్రియను చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించారు.

7_7.qxd 12/9/2025 12:37 AM Page 1



## మీ కోసం కార్యక్రమానికి రెండు అర్జీలు



**సంతనూతలపాడు, డిసెంబర్ 8, ప్రభాతవార్త**
సంతనూతలపాడు రెవెన్యూ కార్యాలయంలో సోమవారం నాడు జరిగిన మీ కోసం కార్యక్రమానికి ఆన్‌లైన్ సబ్ డివిజన్ నిమిత్తం రెండు అర్జీలు దాఖలైనట్లు తహసీల్దార్ ఎస్ఎల్ నారాయణరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డి.సురేష్‌బాబు, ఎంఈఓ డి.వెంకారెడ్డి, సంతనూతలపాడు సెక్షన్ ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సావిత్రి మండల హౌసింగ్ ఏఈ ఎన్.మణి ప్రసాద్, మండల ఎన్జీఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో వాసంతి, ఏఈఓ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెంచికలపాడు వద్ద రోడ్డు ప్రమాదం

**- ఎదురెదురుగా ఢీకొన్న వేపనూనె ట్యాంకర్**
**- టమోట లోడ్ లారీ**
**- లారీ డ్రైవర్ మంటల్లో సజీవ దహనం**





**బేస్తవవారిపేట (కంభం), డిసెంబరు 8 ప్రభాతవార్త**
బేస్తవారిపేట మండలం పెంచికలపాడు గ్రామ సమీపంలోని అమరావతి - అనంతపురం జాతీయ రహదారిపై సోమవారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అందిన సమాచారం మేరకు జాతీయ రహదారిపై టమోట లోడ్‌తో వెళ్తున్న లారీ ఎదురుగా వస్తున్న వేపనూనె ట్యాంకర్ ప్రమాదవశాత్తు ఢీకొన్నాయి. ఈ ఘటనలో వేపనూనె ట్యాంకర్ నుండి ఒక్కసారిగా మంటలు చెలరేగగా ట్యాంకర్ మొత్తం అగ్నికి ఆహుతైంది. ప్రమాదంలో లారీ డ్రైవర్ దుర్గారావు మంటల్లో చిక్కుకుని మృతిచెందాడు. సమాచారమందుకున్న అగ్నిమాపక కేంద్రం సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. అంతలోపే రెండు వాహనాలు అగ్నికి పూర్తిగా కాలిపోయాయి.
ప్రకాశం జిల్లా బెస్తవారిపేట మండలం పెంచికల పాడు వద్ద లారీ టాంకర్ ఢీ .రెండు వాహనాలు అగ్నికి ఆహుతి మంటలు ఆర్పు తున్న అగ్నిమాపక సిబ్బంది ప్రమాదంలో ట్యాంకర్ డ్రైవర్ సజీవదహనం

## దొనకొండ-కురిచేడు మండలాలను మార్కాపురం జిల్లాలో కలపాలి



**మార్కాపురం, డిసెంబర్ 8, ప్రభాతవార్త**
కొత్తగా ఏర్పాటైన మార్కాపురం జిల్లాలో దొనకొండ, కురిచేడు మండలాలను చేర్చాలని కోరుతూ రాష్ట్ర అసంఘటిత కార్మికుల మరియు ఉద్యోగుల కాంగ్రెస్ పార్టీ చైర్మన్, దర్శి నియోజకవర్గ సమన్వయకర్త కైపు వెంకట కృష్ణారెడ్డి ఈ రోజు జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రకాశం జిల్లాలో ఈ రెండు మండలాలు కొనసాగితే ప్రజలు ఎదుర్కొనే పరిపాలనా సమస్యలు, ప్రయాణ ఇబ్బందులు, అభివృద్ధి లోపాలు వంటి అంశాలను ఆయన వివరించారు. దర్శి నియోజకవర్గంలోని పెద్ద గ్రామ పంచాయతీలను మండలాలుగా పున:వ్యవస్థీకరించాలని, నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలోనే కొనసాగించాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు. దర్శి నియోజకవర్గ రహదారి మోలిక వసతులు దయనీయ స్థితిలో ఉన్నందున 500కోట్లు విడుదల చేసి రోడ్లను అభివృద్ధి చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. దొనకొండ ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి మందగించడం వల్ల ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఉపాధి లేమితో వలసలు పెరిగిపోవడం, నిరుద్యోగం తీవ్ర స్థాయికి చేరడం వంటి సమస్యలను కూడా సూచించారు. ఇటీవల తుఫాన్ ప్రభావంతో రైతులు ఎదుర్కొన్న భారీ నష్టాలకు ఇప్పటికీ పరిహారం అందకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేసి, వెంటనే ఉపశమనం కల్పించాలని కోరారు.ప్రాంత ప్రజల అభిరుచులను పరిగణనలోకి తీసుకుని దొనకొండ-కురిచేడు మండలాలను మార్కాపురం జిల్లాలో చేర్చడం అత్యవసరమని వినతిపత్రంలో ఆయ నస్పష్టం చేశారు.

## చంద్రన్న మార్కాపురం జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తాం

**- ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి**



**మార్కాపురం, డిసెంబరు 8,ప్రభాతవార్త**



మార్కాపురంజిల్లా ప్రకటించడంతో పశ్చిమ ప్రకాశం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందనే నమ్మకాన్ని మార్కాపురంశాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి వ్యక్తం చేశారు. పట్టణంలోని 15వ వార్డులో కార్యకర్తల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో, అలాగే చంద్రబాబు నాయుడు చిత్రపటానికి మహిళలు నిర్వహించిన పాలాభిషేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం ఆర్థికంగా దెబ్బతిన్నప్పటికీ, ప్రస్తుత ప్రభుత్వం ప్రతి హామీని అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందన్నారు. వైకాపా ప్రభుత్వం ఎన్నికలయిన తర్వాత మార్కాపురం జిల్లాను ఇవ్వకుండా ప్రదేశిక ప్రజలపై వివక్ష చూపిందని, అయితే చంద్రబాబు నాయుడు మాట తప్పని నాయకుడిగా జిల్లా ఏర్పాటుకు చేసుకున్న సంకల్పాన్ని నిలబెట్టారని అన్నారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయడంపై కూడా మక్కువతో పని జరుగుతోందని పేర్కొంటూ, అది పూర్తయిన వెంటనే పశ్చిమ ప్రకాశం సస్యశ్యామలం కానుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలు నమ్మిన ప్రతి మాటను నెరవేర్చడం తమ ప్రభుత్వ ధ్యేయమని, జిల్లా సాధన కోసం ఎన్నో పోరాటాలు చేసిన గర్వం ఈ ప్రాంతానికే చెందుతుందని స్పష్టం చేశారు. కందుల నారాయణరెడ్డికి స్థానిక కార్యకర్తలు ఘన స్వాగతం పలుకుతూ పూల వర్షం కురిపించారు. ప్రజలు ఆయనకు పూలమాలలు వేసి సత్కరించగా, మహిళలు చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి, బీజేపీనేత పీవీకృష్ణారావు,ఎన్‌డీఏ కూటమి నాయకులు మరియు మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## 216 జాతీయ రహదారిపై ఉత్తిత్తి వెలుగులు



**నాగులుప్పలపాడు, డిసెంబర్ 8, ప్రభాతవార్త**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సముద్ర తీర ప్రాంతంలో 2019లో ప్రారంభించిన తాగుకుంట నుండి దిగమర్రు వరకు 216 జాతీయ రహదారి నిర్మాణంలో లోపాలు అడుగడుగునా కనిపిస్తాయి. కోట్లాది రూపాయల నిధులతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 216 జాతీయ రహదారి నిర్మాణంలో తీసుకోవాల్సి న జాగ్రత్తలు లేకపోవడంతో అనేక బ్రిడ్జిలు వద్ద పగుళ్లు స్పష్టంగా కనిపిస్తాయి. రహదారిపై సిమెంట్ రోడ్డు పగిలిపోవడంతో వాహనదారులు వందలాదిగా ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. దాదాపు నాలుగు సంవత్సరాల నుండి మరమ్మత్తులు చేస్తున్న రహదారిపై ఏర్పాటు చేసిన వీధి లైట్లు నేటికి వెలిగిన దాఖలాలు లేవు. అలంకారప్రాయంగా రోడ్డుకి ఇరువైపులా జెండా నిలిచిన విద్యుత్ స్తంభాలు ప్రతి ఒక్కరు చూసి ముక్కున వేలేసుకుంటున్నారు.

**ఉత్తిత్తి వెలుగులకు హడావుడి :**
216 రహదారిపై మండల కేంద్రమైన నాగులుప్పలపాడులో ఏర్పాటు చేసిన వీధిలైట్లు ఇంత వరకు ఆ గ్రామానికి వెలుగులు ఇవ్వలేకపోయింది. చదలవాడ మద్దిరాలపాడు గ్రామాల్లో గత నెల నుండి విద్యుత్ స్తంభాలు ప్రహరి ఇరువైపులా నిర్మించడం హాస్యాస్పందంగా ఉందని వాహనదారులు ప్రయాణికులు ఇప్పటికే ప్రకాశం జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ అనేక దరఖాస్తులు దాఖలు చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధిలైట్లు ఒత్తితే స్తంభాలుగా కాకుండా వెలుతురు నుంచి ప్రయాణికులకు ఉపయోగం ఉపయోగపడేట్టు చేయాలని పలువురు వాపోతున్నారు.

## రైతులు వద్ద నిల్వ ఉన్న బర్లీ పొగాకు పంటను కొనుగోలు చేయాలి



**నాగులుప్పలపాడు, డిసెంబర్ 8, ప్రభాతవార్త**
నాగులుప్పలపాడు మండలంలో ఉప్పు గుండూరు ముప్పాళ్ళ పరిసర ప్రాంత గ్రామాలలో ఈ ఏడాది పండించిన నల్లబర్లీ తెల్లబర్లీ పొగాకు పంటను కొనుగోలు చేయాలని రైతు సంఘం నాయకులు గోగినేని రమేష్ సోమవారం ప్రకాశం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబుకు ఒంగోలు గ్రీవెన్స్‌లో వినతిపత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీపీఐ,ఐటీసీ, విజయలక్ష్మి తదితర ప్రైవేటు కంపెనీలు రైతులు వద్ద ఉన్న పొగాకు పంట పూర్తి నిల్వలకు కొనుగోలు చేయకపోవడం వల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రైతులు వద్ద ఉన్న నిల్వలు అన్ని కొనుగోలు చేయమని చెప్తున్నప్పటికి కూడా దళారుల పాత్ర ఎక్కువైందని దీని ద్వారా నాగులుప్పలపాడు మండల పరిధిలో సుమారు 5 వేల క్వింటాళ్లకు పైగా పొగాకు పంటలు నిల్వ ఉన్నాయని, దీనిని తక్షణమే కొనుగోలు చేయకుండా ఉంటే రైతు తీవ్రంగా అప్పుల బాటలో పడి కోలుకోలేరని మానవతా దృక్పధంతో రైతులు వద్ద ఉన్న నల్లబర్లీ, తెల్లబర్లీ పొగాకు పంటను కొనుగోలు చేసి వారిని ఆదుకోవాలని జిల్లా కలెక్టర్‌ను రమేష్ కోరడం జరిగింది. స్పందించిన జిల్లా కలెక్టర్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులు వద్ద ఉన్న నిల్వలను పూర్తి స్థాయిలో కొనుగోలు చేసేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండలంలోని రైతులు పాల్గొన్నారు.

## నేడు పుల్లలచెరువులో విద్యుత్ నిలిపివేత

**పుల్లలచెరువు, డిసెంబర్ 8, ప్రభాతవార్త**
పుల్లలచెరువు మండలంలోని చాపలమడుగు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ఆర్డీఎస్ పనులు జరుగుతున్న కారణంగా ఆ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో గ్రామాలలో రేపు అనగా 9-12-2025 మంగళవారం ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని పుల్లలచెరువు విద్యుత్ శాఖ ఏఈ తెలిపారు.గామాల్లోని ప్రజలు, రైతులు ఈ విషయాన్ని గమనించి తగు ఏర్పాట్లు చేసుకొని విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## ఆర్టీసీ బస్టాండ్‌లో వసతులేవి

**- సౌకర్యాల లేమితో కొట్టుమిట్టాడుతున్న ప్రయాణికులు**
**- మహిళా ప్రయాణికుల అవస్థలు**



**పుల్లలచెరువు, డిసెంబర్ 8, ప్రభాతవార్త**
పుల్లలచెరువు ఆర్టీసీ బస్టాండ్లో ప్రయాణికులకు మౌలిక వసతులు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు.ఈ బస్టాండ్ గత కొన్నేళ్లుగా అధ్వాన్నంగా ఉండడంతో గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి చేశారు. అప్పటి ప్రభుత్వంలో విద్యుత్ సౌకర్యం, ప్రయాణికులు కూర్చునేందుకు బెంచీలను ఏర్పాటు చేశారు. తాగునీటి కోసం మంచినీటి బోరు ఏర్పాటు చేసినా ప్రస్తుతం అది వినియోగంలో లేదు. ఇక్కడకు మార్కాపురం, వినుకొండ, మాచర్ల, పిడుగురాళ్ల, ఒంగోలు, విజయవాడ, ఇతర ప్రాంతాల నుండి నిత్యం ఇక్కడకు బస్సులు వస్తుంటాయి. అయినా ప్రాంగణం ఎలాంటి సౌకర్యాలకు నోచుకోకపోవడంతో ప్రయాణికులు ముఖ్యంగా మహిళా ప్రయాణికులు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఈ బస్టాండ్ నుండి పరిశీలించడానికి వచ్చిన మార్కాపురం ఆర్టీసీ డీఎం నరసింహులు అనేక మార్లు ఈ సౌకర్యాలు లేమిపై ప్రయాణికులు ఫిర్యాదు చేసిన ఇప్పటి వరకు ఎలాంటి అభివృద్ధి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ప్రజలు ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. ముఖ్యంగా బస్సుల సమాచారాన్ని తెలిపే ఆర్టీసీ కంట్రోలర్ కూడా ఇక్కడ లేకపోవడం ఆర్టీసీ బస్టాండ్ దుర్భర స్థితిని సూచిస్తోంది. ఇటీవలే పోలీసు శాఖ సహాయంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, గ్రామస్తుల సర్వతో బస్టాండ్లో సామూహిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం జరిగింది. అయినా మంచినీటి సౌకర్యం లేకపోవడం గమనార్హం. కానీ ఆర్టీసీ వారికి చెందిన స్థలాలను మాత్రం లీజుకు ఇస్తూ వేల రూపాయలను గడిస్తున్న ఆర్టీసీ అధికారులు అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రజా ప్రతినిధులు, ఆర్టీసీ అధికారులు స్పందించి ఇక్కబ బస్టాండ్ దుస్థితిని పరిశీలించి బస్టాండ్ అఅభివృద్ధి కోసం చర్యలు తీసుకోవాలని అధికారులను ప్రయాణికులు కోరుతున్నారు.

## మార్కాపురం జిల్లా ఏర్పాటు ప్రకటనపై హర్షం

**- ఎదురాళ్లపాడులో సీఎం, ఎమ్మెల్యే, కందుల ఫ్లెక్సీలకు పాలాభిషేకం**



**కొనకనమిట్ల, డిసెంబర్ 8, ప్రభాతవార్త**
మార్కాపురం జిల్లాగా ప్రకటించడం పట్ల ఎదురాళ్లపాడు గ్రామంలో టీడీపీ నాయకులు సోమవారం రాత్రి సంబరాలు నిర్వహించారు . జిల్లా ఏర్పాటు చేస్తానని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి ప్రత్యేకకృతజ్ఞతలు తెలిపారు.టీడీపీ మండల కన్వీనర్ మూరబోయిన బాబురావు మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాన్ని జిల్లాగా ఏర్పాటు చేయడం ఈ ప్రాంత వాసులకు వమని, నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుందని అన్నారు. జిల్లా ఏర్పాటు ఆమోదించడం హర్షణీయమని సీఎం, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిలను కొనియాడుతూ జై కొట్టారు. గ్రామంలోని నాయకులు, కార్యకర్తలు సీఎం, ఎమ్మెల్యే కందుల చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తూ హర్షధ్వానాలతో కేరింతలు కొడుతూ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెలుగొండ ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కుందురు కాశిరెడ్డి, మాజీ మండల టీడీపీ కన్వీనర్ తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, రేగడిపల్లి సింగిల్ విండో అధ్యక్షులు కనకం నరసింహారావు, తెలుగు యువత నియోజకవర్గ నాయకులు ముప్పా కాటం రాజు,నాయకులు జవ్వాజి భాషాపతి నాయుడు, వి.శ్రీకాంత్‌రెడ్డి,పి.యల్లయ్య, ఏ.రోశయ్య, గురవయ్య, జరామ్, కాశీరావు, ఆవులయ్య, శ్రీనివాసరెడ్డి, ఎర్రయ్య, బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో 458 వ రక్తదానం




**అద్దంకి, డిసెంబరు 8,ప్రభాతవార్త**
రక్త హీనతతో బాధ పడుచున్న దామావారి పాలెంకు చెందిన ఆకుల వెంకట సుబ్బమ్మకు అత్యవసరముగా బి+విఇ రక్తం అత్యవసరముగా ఎక్కించవలసినదిగా వైద్యులు చూశించగా,రోటరీక్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో, రోటరీ ట్రెజరర్ తమ్మన శ్రీనివాసరావు రక్తదానం చేశారు.ఇది రోటరీ ఆధ్వర్యంలో 458వ రక్తదానం.ఈ కార్యక్రమంలో,రోటరీ కార్యదర్శి అళహరిహరిప్రసాద్,సింగరకొండ దేవస్థానం పాలకమండలి అధ్యక్షులుచుండూరి మురళి సుధాకర్‌రావు,పూర్వఅధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసరావు, చప్పిడివీరయ్య, గూడాలక్ష్మీరెడ్డి పాల్గొని, తమ్మనను అభినందించారు.

## నాగసూరికి జన్మదిన శుభాకాంక్షలు



**అద్దంకి, డిసెంబరు 8,ప్రభాతవార్త**
అద్దంకి మున్సిపల్ మాజీ కౌన్సిలర్, పట్టణ వైసిపి నాయకులు నాగసూరి శ్రీనివాసరావు జన్మదిన సందర్భంగా గునుపూడి రఘురామగుప్తా, పూనూరి నరేంద్ర,నర్రావుల కొండలు, పేరం సుధాకర్‌రెడ్డి,నరిశెట్టి సుబ్బారావు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రసన్నాంజనేయస్వామి అన్నదానానికి 10 వేలు విరాళం



**అద్దంకి , డిసెంబరు 8, ప్రభాతవార్త**
అద్దంకి పట్టణానికి చెందిన మారం హనుమంతరావు కుమారుడు మారం వర ప్రసాద్ తన పుట్టిన రోజు సందర్భంగా సింగరకొండలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి అన్నదాన కార్యక్రమానికి 10,116లను ఆలయచైర్మన్ చుండూరి మురళీ సుధాకరావు కు అందజేశారు.

## పాదర్తి వారి వస్త్ర బహుకరణ వేడుకలు



**అద్దంకి, డిసెంబరు 8, ప్రభాతవార్త**
పట్టణంలోని 9వ వార్డు షిరిడి సాయిబాబా కళ్యాణమండపంలో పట్టణ వైఎస్ఆర్ సిపి బిసి సెల్ అధ్యక్షులు పాదర్తి చిరంజీవి కుమార్తెకు నూతన వస్త్ర బహుకరణ వేడుకలలో అద్దంకి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ పాల్గొన్ని చిన్నారిని ఆశ్వీరదించారు.

## గోవుల దాణాకు 10 వేలు విరాళం



**అద్దంకి, డిసెంబరు 8, ప్రభాతవార్త**
హరిహర గోశాలకు పట్టణానికి చెందిన మారం వరప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా గోవుల వరిగడ్డి దాణా కొరకు గోశాల నిర్వహకుడు సుబ్బారావుకు 10వేల రూపాయాలను అందజేశారు.రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ వారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి అళహరి హరి ప్రసాద్, తమ్మన శ్రీనివాసరావు, సింగరకొండ దేవస్థాన చైర్మన్ చుండూరి మురళీ సుధాకరరావు, చప్పిడి వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కోటి సంతకాలు జిల్లా పార్టీకి 10న సమర్పణ

**- 10న అద్దంకిలో ప్రత్యేక కార్యక్రమం**
**- త్వరలో అద్దంకిలో వైసిపి మంచి కార్యక్రమ నిర్వాహణ**
**- అందరి అనుమానాలకు నివృత్తి**
**- వైసిపి ఇన్‌చార్జి డాక్టర్ చింతలపూడి వెల్లడి**



**అద్దంకి, డిసెంబరు 8, ప్రభాతవార్త**
వైసిపి అధికారంలో వుండగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి భారతదేశంలోనే ప్రత్యేకంగా ఎపికి 17 మెడికల్ కాలేజిలను కేంద్రం నుండి మంజూరు చేయించారని ఆఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. అయితే 5కాలేజిల నిర్మాణం పూర్తి చేసి తరగతులను కూడ ప్రారంభించి, ఆకాలేజిలకు పిజి సీట్లను కూడ మంజూరు చేయించారని, అద్దంకి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో అటు పత్రికల వారితోను, ఇటు కార్యకర్తలతో అశోక్‌కుమార్ విడివిడిగా మాట్లాడారు. ఈసందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మెడికల్ కాలేజిల నిర్వాహణపై చేతులేత్తిసి ఆంధ్ర రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేస్తుందని ఆయన ఆరోపించారు. ఈ విషయమై వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు మెడికల్ కాలేజిల ప్రవేటి కరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అయితే ఈ కార్యక్రమం పూర్తి అయిన నేపద్యంలో ప్రతి నియోజకవర్గ వర్గం నుండి ప్రజల నుండి సేకరించిన సంతకాలను గవర్నర్‌కు సమర్పించేందుకు రాష్ట్ర పార్టీ ప్రణాళికను రూపొందించినట్లు అశోక్‌కుమార్ వెల్లడించారు. ఈనెల 10వ తేదిన అద్దంకి నియోజకవర్గంలో సేకరించిన సంతకాల జాబితాను జిల్లా పార్టీకి సమర్పించేందుకు అద్దంకిలో 10వ తేదిన ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమానికి అద్దంకి నియోజకవర్గంలోని వైసిపి కేడర్ అంతా పెద్ద సంఖ్యలో పాల్గొన్నాలని డాక్టర్ అశోక్ కుమార్ కార్యకర్తల సమావేశంలో పిలుపునిచ్చారు.

**అందరి అనుమానాలకు త్వరలో నివృత్తి : డాక్టర్ అశోక్ కుమార్**
అద్దంకి నియోజకవర్గంలో తాను పార్టీ అదేశాల మేరకు పనిచేస్తున్నానని వైసిపి సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్ సోమవారం నిర్వహించిన పత్రికల వారి సమావేశంలో వెల్లడించారు. తాను జగన్‌మోహన్‌రెడ్డి అదేశాల మేరకు పార్టీ అభివృద్ధి కొరకు కృషిచేస్తున్నానని ఆయన ఆశయాలను నెరవేర్చేందుకు పనిచేస్తున్నట్లు వివరించారు. తాను అద్దంకి నుండి పోటీ చేసేందుకు తాను సిద్ధం చేసుకుంటున్నానని కొందరు ప్రచారం చేస్తున్నారని, అయితే నేను అద్దంకిలో వుంటానా, అద్దంకిలో పోటీచేస్తానా అనే అనుమానాలకు త్వరలో తెరపడుతుందని, అద్దంకిలో తర్వలో పార్టీ మంచి కార్యక్రమాన్ని నిర్వహించనున్నదని,ఆ కార్యక్రమంలో అందరి అనుమానాలు నివృత్తి అవుతాయని డాక్టర్ అశోక్‌కుమార్ వెల్లడించారు.

## మైలవరం సర్పంచ్‌ని పరామర్శించిన డాక్టర్ అశోక్‌కుమార్



**అద్దంకి, డిసెంబరు 8,ప్రభాతవార్త**
మండలంలోని మైలవరం గ్రామ సర్పంచ్ మాగులూరి అనిల్ కుమార్ ప్రమాదవశాత్తు గాయపడి డాక్టర్ ఫణీంద్ర బాబు వైద్యశాలలో చికిత్స పొందుతుండగా అద్దంకి వైసిపి సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్ పరామర్శించారు. ఆయన వెంట వైసిపి నేతలు వున్నారు. సంఘటనకు సంబంధించి పూర్వపరాలను అడిగి తెలుసుకున్నారు.

## సిఎం రమేష్ మాతృమూర్తికి పలువురు నివాళి



**అద్దంకి, డిసెంబరు 8, ప్రభాతవార్త**
కడప జిల్లా పొట్లదుర్తిలో అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ స్వగృహానికి వెళ్లి రమేష్ మాతృమూర్తి చింతకుంట రత్నమ్మ చిత్రపటానికి రాష్ట్ర విద్యుత్‌శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ నివాళులర్పించారు. అదే విధంగా శాసనసభ స్పికర్‌తోపాటు సహచర మంత్రులు,ప్రజాప్రతినిధులు పుష్పాంజలి ఘటించి రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## గ్రీవెన్స్‌సెల్‌కు రెండు దరఖాస్తులు

**రాచర్ల, డిసెంబర్ 8 ప్రభాతవార్త**
స్థానిక తహశిల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ సెల్ కార్యక్రమానికి రెండు దరఖాస్తులు వచ్చాయని తహశిల్దార్ ఎల్ వెంకటేశ్వర్లు తెలిపారు. భూమి కొలతలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని విచారణ జరిపి సమస్య పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

# వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై ప్రజల్లో ఆగ్రహం

**- జిల్లా వైసీపీ సమావేశంలో కదిరి బాబురావు విమర్శలు**



**కనిగిరి, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

వైద్య కళాశాలలను ప్రైవేటీకరించాలని చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోందని కనిగిరి మాజీ ఎమ్మెల్యే, విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు పేర్కొన్నారు. సోమవారం ఒంగోలులోని వైసీపీ కార్యాలయంలో నిర్వహించిన ప్రకాశం జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రీజనల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు, జిల్లా పార్టీ అధ్యక్షుబు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో కదిరి బాబురావు మాట్లాడుతూ వైద్య విద్యను సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండకుండా చేయడమే ప్రైవేటీకరణ నిర్ణయం ఉద్దేశం. దీనిపై ప్రజలలో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణపై కూడా ఆయన స్పష్టత ఇచ్చారు. 10వ తేదీ నాటికి నియోజకవర్గాల నుంచి సేకరించిన సంతకాల పత్రాలను జిల్లా కేంద్రాలకు పంపాలి. 15వ తేదీన వాటిని తాడేపల్లి కేంద్ర కార్యాలయానికి పంపనున్నాం అని తెలిపారు. జిల్లాలో పార్టీ బలోపేతం, క్యాడర్ సమీకరణ, ప్రజా సమస్యల పరిష్కారంపై ఈ సమావేశంలో విస్తృత చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, కనిగిరి వైసీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్, నియోజకవర్గ ఇన్‌చార్జిలు, ఎమ్మెల్యేలతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రైవేటీకరణ నిర్ణయంపై మండిపడిన వైసీపీ

**- జిల్లా సమావేశంలో దద్దాల కీలక వ్యాఖ్యలు**



**కనిగిరి, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

వైద్య కళాశాలలను ప్రైవేటీకరించా లని చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల ప్రజల్లో గట్టి ఆగ్రహం నెలకొందని కనిగిరి వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం ఒంగోలు లోని వైసీపీ కార్యాలయంలో నిర్వహించిన ప్రకాశం జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రీజనల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు, జిల్లా పార్టీ అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. నియోజకవర్గాల వ్యాప్తంగా తీసుకున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమం మంచి స్పందనను పొందిందని సేకరించిన పత్రాలను 10వ తేదీన జిల్లా కేంద్రాలకు, అవంతర 15వ తేదీన తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయానికి పంపనున్నట్లు డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ వెల్లడించారు. వైద్య విద్యను సామాన్య ప్రజలకు మరింత అందుబాటులోకి తేవాల్సిన సమయంలో ప్రైవేటీకరణ పేరుతో ప్రజలకు భారాలు పెంచే నిర్ణయాలు ప్రజాస్వామ్యానికి సామాజిక న్యాయానికి విరుద్ధమని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే, విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు, నియోజకవర్గ ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు, ఎమ్మెల్సీలు, జిల్లా వైసీపీ నాయకులతో పాటు జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా స్నేహహస్తం ట్రస్టు

**- కనిగిరి ప్రభుత్వాసుపత్రిలో భోజన వసతి**



**కనిగిరి, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం స్నేహహస్తం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రోగులు, వారి బంధువులు, పేదవారికి ఉచిత భోజన వసతి కల్పించారు.ట్రస్టుసభ్యులు స్వయంగా భోజనం పంపిణీ చేస్తూ, ప్రేమ పరమార్థంతో ఆదుకోవాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో ట్రస్టు కన్వీనర్ సుధీర్‌బాబు మాట్లాడుతూ పేదవారికి ఆహారం సమకూర్చడం చాలా ఆనందం అనిపిస్తోంది. మానవసేవే మాధవసేవ అన్న భావనతో మనం చేసిన చిన్న సహాయం కూడా ఎన్నో కుటుంబాల్లో ఆశ నింపగలదు. ఈ ప్రయత్నం నిరంతరంగా కొనసాగుతూ మరెందరికో ఉపశమనం కలిగించాలని కోరుకుంటున్నాం అని అన్నారు. ఆసుపత్రిలో చేరిన అనేక మంది రోగులు, వారి బంధువులు, అలాగే ఆహార వసతి లేక ఇబ్బంది పడే పేదవారు ఈ సేవలతో ఆనందం వ్యక్తం చేశారు. స్థానికులు ట్రస్టు చర్యను ప్రశంసిస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని నిలబెడతాయని వ్యాఖ్యానించారు.ట్రస్టుసభ్యులు ఈ సందర్భంగా భవిష్యత్తులోనూ పేదలకు భోజన వసతి, వైద్యసహాయం, విద్యారంగంలోనూ సాయం అందించేందుకు కృషిచేస్తామని తెలిపారు. ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది,స్నేహహస్తం సభ్యులు గౌస్,కాశీంపీరా,కిశోర్‌బాబు,మెర్లిన్ తదితరులు పాల్గొన్నారు.

## కనిగిరి కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షుడిగా అబ్దుల్ కలాం నియామకం



**కనిగిరి, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

కనిగిరి పట్టణంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ మహబూబ్ పీరా అధ్యక్షతన కాంగ్రెస్ నాయకుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు షేక్ మహబూబ్ వలి హాజరయ్యారు. సమావేశంలో కనిగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడిగా షేక్ అబ్దుల్ కలాంను నియమిస్తూ నియమాక పత్రాన్ని మహబూబ్ వలి అందజేశారు. కొత్త బాధ్యతలు స్వీకరించిన అబ్దుల్ కలాం పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ అధ్యక్షుబు ఇమ్రాన్, కనిగిరి, హెచ్ఎంపాడు మండల అధ్యక్షులు బాలసాని కోటేశ్వరరావు, కనిగిరి పట్టణ నాయకులు ఎస్‌కే మస్తాన్ హల్లోజీ, ముబారక్ ఖాశీం తదితరులు పాల్గొని అభినందించారు.

## రైతుల హృదయాలు గెలుస్తున్న కనిగిరి వ్యవసాయ కార్యాలయం

**- ఇన్‌చార్జి ఏడీఏ జైనులాబ్దిన్ వినూత్న ఆలోచన**

**- వ్యవసాయ కార్యాలయం అందాల అరణ్యం**



**కనిగిరి, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

ఇప్పటి వరకు సాధారణ వ్యవసాయ గోదాంలా కనిపించే కనిగిరి మండల వ్యవసాయాధికారి కార్యాలయం ఇప్పుడు రైతుల హృదయాలను గెలుచుకునేలా రూపాంతరం చెందింది. దాతల సహకారంతో చేపట్టిన అభివృద్ధి పనులు కార్యాలయానికి నూతన అందాలను తెచ్చి పెట్టాయి. రైతులు సులభంగా వెళ్లి మాట్లాడుకునే, చూడగానే ఆనందం కలిగే విధంగా కార్యాలయాన్ని తీర్చిదిద్దడం విశేషం. కార్యాలయం ముందుభాగంలో నాపరాళ్లు పరచి, పూల మొక్కలతో పచ్చదనాన్ని పెంచి ఆకర్షణీయమైన వాతావరణాన్ని ఏర్పాటు చేశారు. ప్రహరి గోడలపై రైతు దంపతులు పంట కోయడం, అరక దున్నడం వంటి వ్యవసాయ జీవన విధానాన్ని ప్రతిబింబించే చిత్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.ఈ చిత్రాలు కార్యాలయాన్ని సందర్శించే ప్రతి రైతు మనసుకు చేరువవుతూ, వ్యవసాయ జీవనంలోని అసలు స్వరూపాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి.వ్యవసాయం లాభసాటిగా మారేలా రూపొందించిన పంచ సూత్రాలు– నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు– వంటి కీలక అంశాలను చిహ్నాల రూపంలో గోడలపై అందంగా తీర్చిదిద్దడం కార్యాలయానికి ప్రత్యేకత తెచ్చింది.



అలాగే, ప్రకృతి వ్యవసాయ నవసూత్రాలు, ఏరువాక ప్రారంభ దశలు వంటి శిక్షణాత్మక చిత్రాలు రైతుల్లో అవగాహన పెంచుతున్నాయి. ఇన్‌చార్జి ఏడీఏగా బాధ్యతలు స్వీకరించిన జైనులాబ్దిన్ కొద్ది కాలంలోనే ఆధునిక సౌకర్యాలు, పరిశుభ్రమైన వాతావరణం, రైతులకు ఆహ్లాదకరంగా అనిపించే వినూత్న అభివృద్ధి పనులతో కార్యాలయాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దిన ఆయన కనిగిరి మండల వ్యవసాయ అధికారిగా చేస్తూనే ఇన్‌చార్జి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులుగా పనులు చేయటం, కార్యాలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడం స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతుల ప్రశంసలను అందుకుంటున్నాయి. రైతుల సమస్యలు వినిపించే, పరిష్కారాలు లభించే కాకార్యాలయం ఇలా అందాల అరణ్యమై మారడం నిజంగా అభినందనీయం అని స్థానికులు పేర్కొన్నారు.

# కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర ఆదేశాలతో దాతృత్వం చాటుకున్న వడ్లమూడి



**పామూరు, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం లక్ష్మీనరసాపురం గ్రామానికి చెందిన గొల్లపల్లి శేషయ్య(46) ఇటీవల గుండెపోటుతో చెన్నైలోని వైద్యశాలలో మరణించారు. శేషయ్య సతీమణి గొల్లపల్లి ఎలిశమ్మ రోజువారి కూలీగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఎలిశమ్మ భర్త గొల్లపల్లి శేషయ్యగుండెపోటుతో హఠాన్మరణం చెందడంతో వారి కుటుంబానికి కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో వీఎన్ఆర్ మైన్స్ అండ్ మినరల్స్ అధినేత వడ్లమూడి నాగేంద్రబాబు 50 వేల రూపాయల నగదును ఎలిశమ్మకు వడ్లమూడి నాగేంద్రబాబు సన్నిహితులు, వడ్లమూడి ప్రతినిధి మన్నెం వెంకట స్వామి సోమవారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డిల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనరసాపురం టీడీపీ నాయకులు మద్దిశెట్టి రవిశంకర్, మోపాడు తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు మోరబోయిన గిడ్డయ్య యాదవ్, పామూరు మాజీ సర్పంచ్ కావిటి వెంకట సుబ్బయ్య, వీఎన్ఆర్ మేనేజర్లు సయ్యద్ బాబు, ఈర్ల ఏడుకొండలు, మోపాడు టీడీపీ నాయకులు యరశింగ్ రాయుడు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా వైసీపీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కదిరి



**సీఎస్‌పురం, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

వైద్య కళాశాలలను ప్రైవేటు పరం చేయాలని చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ప్రజలు ఆగ్రహంగా ఉన్నారని కనిగిరి మాజీ ఎమ్మెల్యే విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు అన్నారు. సోమవారం ఒంగోలులోని వైసీపీ కార్యాలయంలో ప్రకాశం జిల్లా విస్తృత స్థాయి సమావేశం రీజనల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు, జిల్లా పార్టీ అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో కదిరి బాబురావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యకళాశాలలను ప్రైవేటు పరం చేయడంపై నియోజకర్గాలలో జరిగిన కోటి సంతకాల సేకరణ పత్రాలను 10న జిల్లా కేంద్రాలకు పంపాలని, 15న జిల్లా కేంద్రం నుండి తాడేపల్లి కేంద్రకార్యాలయానికి పంపడం జరుగుతుందన్నారు. అదే విధంగా జిల్లాలో పార్టీ బలోపేతంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, కనిగిరి వైసీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్, నియోజకవర్గ ఇన్‌చార్జిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారులు ఆకస్మిక దాడులు

**- పలువురికి జరిమాన**



**వెలిగండ్ల, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

అక్రమ విద్యుత్ వాడకంపై విద్యుత్ శాఖ అధికారులు సోమవారం వెలిగండ్ల మండల పరిధిలో 28 బృందాలుగా విస్తృత తనిఖీలు చేపట్టి అనేక రకాల కేసులు నమోదు చేయాటమే కాకుండా 2,37,500 రూపాయలు అపరాధ రుసుం వేసినట్లు ఒంగోలు పర్యవేక్షక ఇంజనీర్లు కే.వెంకటేశ్వర్లు తెలిపారు. 12 మంది అధికారులు, 68 మంది సిబ్బంది.. 28 బృందాలుగా ఏర్పడి మండలంలో విద్యుత్ సర్వీసులు తనిఖీ చేశాఉ. మీటరు ఉండి విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న ఇద్దరికి రూ.20వేలు అనుమతించిన లోడు కంటే అధికంగా విద్యుత్ వాడుతున్న 17 మందికి రూ.1,25,000, మీటర్లు లేకుండా డైరెక్టుగా వాడుకుంటున్న నలుగురికి రూ.12,500, ఇతర సర్వీసులు రూ.80వేలు అపరాధ రుసుము విధించినట్లు తెలిపారు. విద్యుత్ సర్వీసుల తనిఖీలు విద్యుత్ చట్టంకు లోబడి ఉంటాయని అన్నారు. విద్యుత్ చౌర్యంపై ఫిర్యాదులకు 9440812358, 9440812359 అను నంబరుల ద్వారా పూర్తి సమాచారాన్ని నేరుగా గాని, వట్సప్ ద్వారా గాని తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ టి.హైమావతి, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఆర్.ఉమాకాంత్, పామూరు డీఈఈ వి.కృష్ణారెడ్డి, విజిలెన్స్ డీఈఈ కే.వెంకటేశ్వర్లు, ఏఈ కే.కోటయ్య, ఏఈ బి.కోటేశ్వరరావు, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుందేళ్ళు, పంది వేటగాళ్ళు అరెస్టు



**యర్రగొండపాలెం, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

కుందేళ్ళను, అడవి పందులను వేటాడిన వారిని అరెస్టు చేసినట్లు యర్రగొండపాలెం అటవీశాఖ రేంజ్ అధికారిణి ప్రసన్న జ్యోతి సోమవారం తెలిపారు. త్రిపురాంతకం మండలం అన్న సముద్రం గ్రామ శివారు మెట్ట వద్ద కుందేళ్ళను వేటాడుతూ వారు పట్టుబడినట్లు ఆమె తెలిపారు. వారి వద్ద నాలుగు కుందేళ్ళు, ఒక పంది కొన్ని వలలు మోటారు వాహనం దొరికినట్లు తెలిపారు. గుంటూరు జిల్లా వినుకొండ పట్టణానికి చెందిన హుసేన్ సాహెబ్, మాబు అనే ఇద్దరు యువకులు కుందేళ్ళతో పట్టుబడినట్లు ఆమె తెలిపారు. అదే విధంగా త్రిపురాంతకం మండలం రాజుపాలెం వద్ద మరో ఇద్దరు పట్టుబడినట్లు వారు పందిమాసం సరఫరా చేస్తూ దొరికినట్లు తెలిపారు. వీరి వద్ద ఆరు కేజీల పందిమాంసం, రెండు బైకులతో పట్టుబడినట్లు తెలిపారు. వీరు కూడా ఆ ప్రాంతానికి చెందిన కుంభా అరవింద్, ఏసుబాబుగా గుర్తించారు. వీరందరిని విచారించిన మీదట అటవీశాఖ చట్టం కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ దాడుల్లో డీఆర్వో శివశంకర్, బీట్ అధికారి వెంకటయ్య, ఎఫ్‌బీఓ చైతన్య, ఆదిత్య ఉన్నారు.

# కుంచేపల్లిలో టీడీపీ నాయకులు సంబరాలు

**- మార్కాపురంను జిల్లా ఏర్పాటు ప్రకటనపై హర్షం**



**కొనకనమిట్ల, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

వెనుకబడ్డ ప్రాంతమైన మార్కాపురాన్ని జిల్లా ఏర్పాటు ప్రకటనపై పలువురు టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మార్కాపురంను జిల్లాగా ప్రకటించడం పట్ల పొదిలి మండలంలోని కుంచేపల్లిలో ఆ గ్రావ సర్పంచ్ వరికుంట్ల కాంత్మమ్మ డేవిడ్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డిలు తమ మాటకు కట్టుబడి మార్కాపురంను జిల్లా చేశారన్నారు. దీంతో వెనుకబడ్డ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. అందుకు కృతజ్ఞతగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి చిత్రపటాలకు పెద్ద ఎత్తున పాలాభిషేకం చేశారు. టీడీపీ కార్యదర్శి గునుపూడి భాస్కర్, మండల కన్వీనర్ అంజిరెడ్డి, పట్టణ టీడీపీ కన్వీనర్ ముళ్ళ కుద్దూస్, పొదిలి మాజీ సర్పంచ్ స్వర్ణ గీత, నాయకులు ఎర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, రసూల్ పాల్గొన్నారు.

## జేఎన్టీయూకే కాకినాడ సెంట్రల్ జోన్ వాలీబాల్ విన్నర్‌గా సెయింట్ ఆన్స్



**వేటపాలెం, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

జేఎన్‌టీయూకే కాకినాడ సెంట్రల్ జోన్ ఉమెన్స్ వాలీబాల్ పోటీలలో సెయింట్ ఆన్స్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ఫైనల్లో సెయింట్ మేరీస్ ఇంజనీరింగ్ కళాశాల గుంటూరు వారితో తలపడిన సెయింట్ ఆన్స్ జట్టు అలవోకగా విజయం సాధించింది. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం విద్యార్థులను సత్కరించింది.ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు, ప్రిన్సిపాల్ కే.జగదీష్బఆబు,వ్యాయామ ఉపాధ్యాయులు అన్నం శ్రీనివాసరావు, అధ్యాపక సిబ్బంది విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- ప్రతి వాగ్దానాన్ని నెరవేరుస్తాం**

**- పరిశ్రమలు ఏర్పాటు ద్వారా యువతకు పెద్దపీఠ**

**- ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి**





**మార్కాపురం ,డిసెంబర్ 8,ప్రభాతవార్త**

రైతుల సంక్షేమే ప్రభుత్వ ధ్యేయమని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్పష్టం చేశారు.చంద్రన్న మార్కాపురం జిల్లా ప్రకటించడం పట్ల 15వ వార్డులో కార్యకర్తల ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన అభినందన సభలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను కూటమి ప్రభుత్వ అమలు చేస్తుందన్నారు. వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి పశ్చిమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు పెద్దపీట వేస్తామని హామీ ఇచ్చారు.మార్కాపురం జిల్లా ఏర్పాటు ద్వారా పేదల జీవితాల్లో వెలుగులు నింపుతామనన్నారు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్పష్టం చేశారు.గత ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి దోసుకుందని విమర్శించారు. రాష్ట్రం దివాలా తీయడం తప్ప పేద ప్రజలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. అన్ని రంగాల్లో వెనుకబడిన మార్కాపురం డివిజన్ ను తమ ప్రభుత్వం ప్రత్యేక జిల్లాగా ప్రకటించడం అదృష్టంగా భావిస్తున్నాను. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. వెలుగొండ ప్రాజెక్టు రెండవ టన్నుల కోసం పాదయాత్ర ద్వారా సాధించాన్నారు. ఐదేళ్ల వైకాపాలనలో వెలుగొండ ప్రాజెక్టును నిర్వీర్యం చేయడం జరిగిందన్నారు.ప్రాజెక్టును పూర్తి చేయకుండానే జాతికి అంకితం చేసి పచ్చి మోసం చేశారన్నారు. వెలుగొండ ప్రాజెక్టు రెండవ టన్నల్ రాకపోతే ఈ ప్రాంతం ఎండమావిగా మారుతుందని అలుపెరగని పోరాటం చేసి ఆనాటి ప్రభుత్వం ద్వారా సాధించానన్నారు. జిల్లా ఏర్పాటు ద్వారా మార్కాపురం జిల్లా సస్యశ్యామలం కానుందిఅన్నారు. నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాల కోసం కృషి చేస్తున్నన్నారు. ఈ ప్రాంతం వెనుకబడిందని, గత ప్రభుత్వం పట్టించుకోలేదని, కూటం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ప్రాంత అభివృద్ధికి పెద్దపీట వేయడం జరుగుతుంది అన్నారు. ఇందిరమ్మ కాలనీ అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. ఒకప్పుడు లక్ష యాభై వేలు పలికిన ఇందిరమ్మ ఇల్లు నేడు 10 లక్షలు పలుకుతుందని, ఆ కాలనీ అభివృద్ధికి పెద్దపీట వేస్తామన్నారు. పేదల కోసం అహర్నిశలు శ్రమించే తనను ఆశీర్వదించాలని కోరారు. ఆస్తులు కూడా పెట్టుకోవడం కోసం రాజకీయాల్లోకి రాలేదని, పుట్టిన గడ్డ రుణం తీర్చుకునేందుకు మాత్రమే తాను రావడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో అన్ని రంగాల్లో చంద్రన్న మార్కాపురం జిల్లా అభివృద్ధి జరుగుతుందన్నారు. జిల్లా ఏర్పాటు ద్వారానే ఈరోజు భూములకు విపరీతమైన ధరలు వచ్చాయన్నారు, ఇది కూటమి ప్రభుత్వం వల్ల సాధ్యమైంది కాదా అని ప్రశ్నించారు. పేదల జీవితాలకు వెలుగు నింపడమే తమ ధ్యేయమని, ప్రజా సంక్షేమం కోసమే నిరంతరం పనిచేస్తామన్నారు. నాణ్యమైన వైద్యం పేదలకు అందించాలన్న సంకల్పంతో జిల్లా వైద్యశాలను తీసుకురావడం జరిగిందన్నారు. పేదల కోసం తపించే తనకు పేదల ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షి ంచారు.జిల్లా ఏర్పాటు ద్వారా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు రావడం జరుగుతుందని ప్రజా పాలన కూడా మీ ముందుకు వస్తుందన్నారు. అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ఎల్లప్పుడూ అండగా నిలవాలన్నారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అంతకుముందు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కి పూల వర్షంతో మహిళలు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలోతెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసి నియోజకవర్గంలోని పలు సమస్యలపై వినతిపత్రాన్ని అందించిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్





**యర్రగొండపాలెం, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

ప్రకాశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలోని తాగునీటి సరఫరా బిల్లులు, పంచాయతీకి సంబంధించిన 15 ఆర్థిక సంఘం నిధుల ఉపసంహరణపై మండల అభివృద్ధి అధికారికి సూచనలు ఇవ్వాలని, అదే విధంగా సర్పంచ్‌లకు తెలియకుండా కొందరు కార్యదర్శులు నిధుల మళ్లింపులపై చర్యలు గైకొనాలని, రోడ్లు, అభివృద్ధి పనులతో పాటు పలు సమస్యల గురించి వారితో చర్చించారు. యర్రగొండపాలెం పట్టణంలోని బస్టాప్‌లో అభివృద్ధి పనులు, కనీస సౌకర్యాలు ఏర్పాటు గురించి అర్జీని సమర్పించారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో 1/11/22 నుండి 31/3/23 వరకు చెల్లించాల్సిన తాగునీటి సరఫరా బిల్లులు 945.88 లక్షలు విడుదల చేయాలని కోరారు. మండలంలోని పలు పంచాయతీల్లో జరిగిన నిధులు దుర్వినియోగంపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత అనేక పంచాయతీల్లో ఎలాంటి పనులు చేయకుండానే అడ్డగోలుగా నిధుల డ్రా చేసుకున్న విషయాన్ని ఆయన దృష్టికి తెచ్చారు. కూటమి ప్రభుత్వంలో నాయకులు ఒక పంచాయతీ కార్యదర్శిని నాలుగు పంచాయతీలకు ఇన్‌చార్జిగా వేసుకుని పనులు చేయకుండా అడ్డగోలుగా నిధులను డ్రా చేసుకున్నట్లు వివరంగా సమాచారం అందించారు.

**డీపీవోను కలిసి ఎంపీడీవోలపై ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే తాటిపర్తి :**

అదే విధంగా యర్రగొండపాలెం నియోజకవర్గంలో పంచాయతీ నిధులను పలు గ్రామాల సర్పంచ్‌లు విత్ డ్రా చేసుకోకుండా అడ్డుపడుతున్నా ఎంపీడీవోలపై చర్యలు తీసుకోవాలని జిల్లా డీపీవోకు వినతిపత్రం అందించారు. కొన్ని పంచాయతీలలో సర్పంచ్‌ల ప్రమేయం లేకుండా నిధులను అక్రమంగా విత్‌డ్రా చేసుకున్న కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలని డీపీవోను ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ కోరారు.ఎమ్మెల్యేతో పాటు చెన్నంపల్లి సర్పంచ్ సత్తిరెడ్డి పలు పంచాయతీలకు చెందిన సర్పంచ్‌లు ఉన్నారు.

# రెండో రోజు కొనసాగిన డ్రాయింగ్ పోటీలు



**చీరాల, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

చీరాల రోటరీ క్లబ్, ఇన్నర్ వీల్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో 2వ రోజుడ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. వివిధ పాఠశాలల నుండి 120 మంది విద్యార్థులు పోటీలకు హాజరయ్యారు. చీఫ్ ఆర్గనైజర్‌గా వలివేటి మురళీకృష్ణ, ఆర్గనైజర్స్ ఎంవీ రామారావు, మువ్వల వెంకట రమణారావు, పుల్లయ్య నాయుడు, ఆంజనేయులు వ్యవహరించారు. డ్రాయింగ్ టీచర్స్‌గా తిరుమల భవాని, బి.అరవింద్, నాగ శైలజ జడ్జిలుగా కొనసాగారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ జూనియర్స్ విజేతలు డి.శ్రీనివాసులు, డి.ప్రణీత, ఏ.వాసంతి, సీనియర్స్ డి.నంద విజయ కిషోర్, పి.కావ్యాంజలి, పి.వెంకట శృతిని ప్రకటించారు. కార్యక్రమంలో జాలాది కృష్ణమూర్తి, తిరుమలశెట్టి లక్ష్మీ ప్రతాప్, పోలుదాసు రామకృష్ణ, శివాంజనేయ ప్రసాద్, బాల వెంకటేశ్వరరావు, డీవీ సురేష్, డాక్టర్ బాబురావు, జాగర్లమూడి సురేష్, పొట్టి శ్రీనివాసరావు, విజయ కుమార్, హేమంత్ కుమార్, సుభాషిణి, భాను కుమారి, నళిని, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## యూరియా కొరత తీర్చాలంటూ పరిష్కార వేదికలో వైసీపీ నాయకులు అర్జీ అందజేత




**చీరాల, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

చీరాల నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్‌బాబు ఆదేశాల ప్రకారం బాపట్ల కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీ ఇవ్వడం జరిగింది. చీరాల నియోజకవర్గంలో ఈ యూరియా కొరత భాగా ఉంది. చీరాల వ్యవసాయ పరపతి సంఘం వారు ఇంత వరకు ఎరువులే తేలేదు. నియోజకవర్గంలో వేటపాలెం చీరాల మండలాలు రైతు భరోసా కేంద్రాలు మొత్తం 41 ఉన్నాయి. వాటిలో కొన్నింటికి మాత్రమే ఇచ్చారు. కనుక మిగిలిన అన్ని రైతు భరోసా కేంద్రంలో యూరియా ఇవ్వాల్సిందిగా అలాగే చీరాల వ్యవసాయ పరపతి సంఘం తప్పనిసరిగా ఎరువులు తెచ్చి రైతులకు ఇవ్వాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో చీరాల వైఎస్సార్‌సీపీ రైతు విభాగ అధ్యక్షులు కావూరి రమణారెడ్డి, దేవ సహాయం రైతులు పాల్గొన్నారు.

# అమెరికా, ఉక్రెయిన్ శాంతిచర్చలకు బ్రేక్!


## జెలెన్‌స్కీ ముందుకురావడం లేదంటూ ట్రంప్ వ్యాఖ్య



**ఫ్లోరిడా, డిసెంబరు 8:** ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా మధ్యవర్తిత్వంతో జరుగుతున్న శాంతి చర్చలకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. అమెరికా ప్రతిపాదించిన శాంతి ప్రణాళికను ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ ఇంకా చదవలేదని, చర్చలను ముందుకు తీసుకెళ్లేందుకు ఆయన సిద్ధంగా లేరని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. ఫ్లోరిడాలో మూడు రోజుల పాటు అమెరికా, ఉక్రెయిన్ అధికారుల మధ్య చర్చలు ముగిసిన తర్వాత ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. కెన్నెడీ సెంటర్ ఆనర్స్‌కు హాజరయ్యే ముందు ఆయన మీడియాతో మాట్లాడుతూ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఇంకా ప్రతిపాదనను చదవలేదని తెలిసి నేను కాస్త నిరాశ చెందాను. ఉక్రెయిన్ అధికారులు దీన్ని ఇష్టపడుతున్నారు. కానీ, ఆయన మాత్రం సిద్ధంగా లేరని అన్నారు. రష్యా ఈ ప్రతిపాదనకు అనుకూలంగానే ఉందని తాను భావిస్తున్నట్లు ట్రంప్ తెలిపారు. ఈ విషయంపై జెలెన్‌స్కీ స్పందించారు. చర్చల్లో పాల్గొన్న అమెరికా అధికారులతో తాను ఫోన్‌లో మాట్లాడానని, పూర్తి వివరాలు తెలుసుకున్నానని వెల్లడించారు. "శాంతిని సాధించడానికి అమెరికాతో కలిసి చిత్తశుద్ధితో పనిచేయడానికి ఉక్రెయిన్ కట్టుబడి ఉంది" అని ఆయన సోషల్ మీడియాలో పేర్కొన్నారు. అయితే, శాంతికి మార్గం చాలా సంక్లిష్టంగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. మరోవైపు ఈ ప్రతిపాదనను రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అధికారికంగా ఆమోదించలేదు. గత వారం ఆయన మాట్లాడుతూ, ఈ ప్రణాళికలోని కొన్ని అంశాలు ఆచరణ సాధ్యం కావని అన్నారు. కానీ, అమెరికా కొత్త జాతీయ భద్రతా వ్యూహాన్ని క్రెమ్లిన్ స్వాగతించింది. చర్చల ద్వారా సమస్యల పరిష్కారానికి మొగ్గు చూపడాన్ని తాము స్వాగతిస్తున్నామని తెలిపింది. ఈ రాజకీయ చర్చలు ఒకవైపు జరుగుతున్నప్పటికీ, ఉక్రెయిన్‌పై రష్యా దాడులు మాత్రం ఆగలేదు. వారాంతంలో జరిగిన దాడుల్లో నలుగురు మృతి చెందారు. నిన్న ఒక్కరోజే ఖార్కివ్ ప్రాంతంలో జరిగిన షెల్లింగ్‌లో ముగ్గురు పౌరులు ప్రాణాలు కోల్పోగా, మరో 10 మంది గాయపడ్డారు.

## ప్రియుడి నిర్లక్ష్యంవల్లనే పర్వతారోహకురాలు మృతి

### ఆస్ట్రియా పోలీసులు కేసు నమోదు



**వియన్నా, డిసెంబరు 8:** ఆస్ట్రియాలో అత్యంత ఎత్తైన గ్రాస్‌గ్లాక్నర్ పర్వతంపై జరిగిన ఒక విషాద ఘటనలో 33 ఏళ్ల కెర్‌స్టిన్ గర్ట్‌నర్ అనే మహిళ చలికి గడ్డకట్టి ప్రాణాలు కోల్పోయింది. ఆమె మృతికితీవ్ర నిర్లక్ష్యమే కారణమన్న ఆరోపణలపై ఆమె ప్రియుడు, అనుభవజ్ఞుడైన పర్వతారోహకుడు థామస్ ప్లాంబర్గర్ (39)పై అధికారులు హత్య కేసు నమోదు చేశారు. ఈ ఏడాది జనవరిలో కెర్‌స్టిన్, థామస్ ఇద్దరూ గ్రాస్‌గ్లాక్నర్ పర్వతాన్ని అధిరోహించడం ప్రారంభించారు. అనుకున్న సమయం కంటే రెండు గంటలు ఆలస్యంగా బయలుదేరడంతో వారు తీవ్ర ప్రతికూల వాతావరణంలో చిక్కుకున్నారు. మైనస్ 20 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత, పెనుగాలుల ధాటికి కెర్‌స్టిన్ తీవ్రంగా అలసిపోయి, నీరసించిపోయింది. పర్వత శిఖరానికి కేవలం 150 అడుగుల దూరంలో ఉండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రాసిక్యూటర్ల కథనం ప్రకారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో థామస్ సహాయం కోసం వెళ్తున్నానని చెప్పి కెర్‌స్టిన్‌ను అక్కడే ఒంటరిగా వదిలి వెళ్లాడు. చలి నుంచి రక్షణ కల్పించేందుకు తన వద్ద ఉన్న ఎమర్జెన్సీ దుప్పట్లు లేదా ఇతర సామగ్రిని కూడా ఆమెకు ఇవ్వలేదని వారు ఆరోపించారు. సహాయక బృందాలకు సమాచారం ఇవ్వడంలో గంటల తరబడి ఆలస్యం చేయడమే కాకుండా, తొలి కాల్ తర్వాత తన ఫోన్‌ను సైలెంట్‌లో పెట్టాడని తెలిపారు. తీవ్రమైన గాలుల కారణంగా సహాయక బృందాలు మరుసటి రోజు ఉదయానికి కానీ అక్కడికి చేరుకోలేకపోయాయి. అప్పటికే కెర్‌స్టిన్ మరణించింది. ఈ కేసులో థామస్‌పై తీవ్ర నిర్లక్ష్యంతో హత్యకు పాల్పడినట్లు అభియోగాలు మోపారు. నేరం రుజువైతే అతనికి మూడేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది. అయితే, ఇది కేవలం ఒక దురదృష్టకర ప్రమాదమని అతని తరఫు న్యాయవాది వాదిస్తున్నారు. ఈ కేసుకు సంబంధించిన విచారణ 2026 ఫిబ్రవరి 19న జరగనుంది.

## ఎస్సీఎస్టీలకూ క్రీమీలేయర్ వర్తింపచేయడంపై కట్టుబడి ఉన్నా!

### చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్



**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు కూడా క్రీమీలేయర్ విధానాన్ని వర్తింపజేయాలని తాను ఇచ్చిన తీర్పుపై సొంత వర్గం నుంచే తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నానని భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ వెల్లడించారు. రిజర్వేషన్ల ఫలాలు నిజంగా వెనుకబడిన వర్గాలకు చేరాలన్నదే తన ఉద్దేశమని ఆయన తన వైఖరిని గట్టిగా సమర్థించుకున్నారు. భారత ప్రధాన న్యాయమూర్తి కుమారుడికి, గ్రామ పంచాయతీ పాఠశాలలో చదివిన ఒక కూలీ కుమారుడికి ఒకే రకమైన కొలమానం వర్తింపజేయడం రాజ్యాంగం చెప్పిన సమానత్వం ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. రిజర్వేషన్ ప్రయోజనాలు పొంది సుప్రీంకోర్టు జడ్జి అయ్యాక, ఇప్పుడు ఇతరులకు ఆ ఫలాలు అందకుండా చేస్తున్నానని తనపై ఆరోపణలు చేశారని గవాయ్ గుర్తు చేసుకున్నారు. ఈ విమర్శలు రాజ్యాంగ నిబంధనలపై అవగాహన లేమితో చేస్తున్నారని ఆయన అన్నారు.



# నెహ్రూ సేవలకు మరకలంటించలేరు

స్వాతంత్ర్యపోరాటంలో బిజెపి పూర్వీకులేంచేశారు?

నెహ్రూ పేరు లేకుండా ఏ చర్చయినా జరపగలరా?

ప్రధాని మోడీ వ్యాఖ్యలకు గౌరవ్ గగోయ్ కౌంటర్

వందేమాతరంపై చర్చ ప్రజల దృష్టి మరల్చేవ్యూహమే: ప్రియాంకగాంధీ

అంతా రాజకీయమేనా? ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్

**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** వందేమాతరం 150వ వార్షికోత్సవం సందర్భంగా లోక్‌సభలో నిర్వహించిన చర్చ సందర్భంగా కాంగ్రెస్ ఉప నాయకుడు గౌరవ్ గొగోయ్ ఆవేశపూరితంగా మాట్లాడుతూ బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. జాతీయ గీతంపై కాంగ్రెస్ పార్టీ 1937 నిర్ణయంపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేసిన విమర్శలకు ప్రతిస్పందిస్తూ, స్వాతంత్ర్య పోరాటానికి బిజెపి రాజకీయ పూర్వీకుల సహకారాన్ని గొగోయ్ ప్రశ్నించారు. "మీ రాజకీయ పూర్వీకులు వందేమాతరం ఉద్దేశాన్ని ఎప్పుడు నెరవేర్చారో నేను అడగాలనుకుంటున్నా? మీరు బ్రిటిష వారికి వ్యతిరేకంగా ఎప్పుడు తిరుగుబాటు చేశారు? బెంగాల్, రవీంద్రనాథ్ ఠాగూర్ సాంస్కృతిక వారసత్వాన్ని అర్థం చేసుకోవడంలో పాలక పార్టీ విఫలమైంది" అని తీవ్ర ఆరోపణలు చేశారు. అసోంలో డి-ఓటర్ సమస్యను ఎదుర్కొంటున్న బెంగాలీల దుస్థితిని ఎత్తి చూపారు. వందేమాతరం గీతానికి కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రాధాన్యత ఇచ్చి జాతీయగీతం చేసిందని గౌరవ్ గొగోయ్ వివరించారు. చర్చ ఏదైనా జవహర్‌లాల్ నెహ్రూ పేరు వాడకుండా మోడీ ప్రసంగం ఉండటం లేదన్నారు. "వందేమాతరం గీతానికి కాంగ్రెస్ సపోర్ట్ చేసింది. ఎంతో ప్రాధాన్యతనిచ్చి జాతీయగీతం చేసింది. ప్రధాని ప్రతి డిబేట్‌లోనూ నెహ్రూ పేరు, కాంగ్రెస్ పేరు వాడుకుంటారు. ఆపరేష్ సింధూర్‌పై చర్చలో పండిట్ నెహ్రూ పేరును 14 సార్లు, కాంగ్రెస్ పేరు 50 సార్లు వాడారు. 75వ రాజ్యాంగ దినోత్సవంలో నెహ్రూ పేరు 15 సార్లు, కాంగ్రెస్ పేరు 26 సార్లు వాడారు. 2022లో రాష్ట్రపతి ప్రసంగంపై చర్చలో నెహ్రూ పేరు 20 సార్లు ఉపయోగించారు. మోడీకి, ఆయన టీమ్‌కు నేను ఒకటి చెప్ప దలచుకున్నాను. మీరెంత కష్టపడినా సరే పండిట్ నెహ్రూజీ దేశానికి అందించిన సేవలపై ఎలాంటి మరక అంటదు" అని గౌరవ్ గొగోయ్ అన్నారు. ప్రజలు ఎన్నో కష్టాలు పడుతున్నారని, వాటి గురించి ప్రధాని ఒక్క మాట కూడా మాట్లాడరని, ఢిల్లీ పేలుళ్ల ప్రస్తావనే లేద ని, ఢిల్లీ అయి నా పహల్గాం అయినా ప్రజలను రక్షించే పరిస్థితిలో మనం లేమని గొగోయ్ విమర్శించారు. దేశవ్యాప్తంగా విమానాల రద్దుతో రోజుల తరబడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ, దీనిపై పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఈ సభ ద్వారా ప్రజలకు పరిస్థితిని వివరించాలని కోరారు. ప్రయాణికుల్లో అనేక మంది డయాలసిస్ పేషెంట్లు ఉన్నారని, కొందరి ఇళ్లల్లో పెళ్లిళ్ల ఉన్నాయని, వృద్ధులైన బంధువులను చూసేందుకు వెళ్తున్న వారున్నారని, జనం డబ్బులు నష్టపోతున్నారని, విమానాశ్రయాల్లో ఎక్కడ చూసిన ఈ అలజడే కనిపిస్తోందని అన్నారు. వందే మాతరంపై చర్చను ప్రభుత్వం దృష్టి మరల్చే వ్యూహమని వయ నాడ్ కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ గీతం దేశ ఆత్మలో ఒక భాగ మని, దానిపై ఎటువంటి చర్చ జరగద న్నారు. సోమవారం లోక్‌సభలో ప్రియాంక గాంధీ మాట్లాడుతూ... బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కథనాన్ని ఏర్పాటు చేయడం, ప్రజల దృష్టిని మళ్లించడానికి స్వాతంత్ర్య సమరయోధులపై కొత్త ఆరోపణలు చేయడం అనే ద్వంద్వ ఉద్దేశ్యంతో అధికార పార్టీ ఈ అనవసరమైన చర్చను పిలిచిందని మండిపడ్డారు. "దేశం ఎదుర్కొంటున్న ప్రస్తుత సవాళ్ల గురించి, పేపర్ లీకేజీ లు, నిరుద్యోగం కారణంగా యువత బాధపడు తు న్నారు. పేదలకు రిజర్వేషన్లు నిరాకరించ బడు తున్నాయి. మహి ళలకు అన్యాయం జరుగుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం పెరిగిపోతున్నది. ప్రభు త్వం వీటిపై చర్చించ కూడదని, గతం నుండి వచ్చిన పరిణామాలను తవ్వి ప్రజల దృష్టిని మళ్లించాలని కోరుకుంటున్నది" అని ప్రియాంక గాంధీ ఘాటుగా సమాధానమిచ్చారు. మాజీ ప్రధాని నెహ్రూపై ప్రధాని మోడీ చేసిన విమర్శలను ప్రియాంక గాంధీ తిప్పికొడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, సుభాస్ చంద్రబోస్ వంటి జాతీయ నాయకులు పాటపై తీసుకున్న నిర్ణయాల గురించి ప్రధానమంత్రి కీలక విషయాలను పంచుకోలేదని, కథలోని ఒకవైపు మాత్రమే ప్రస్తావించారని అభ్యంతరం వ్యక్తం చేశారు. వందేమాతరంలోని కొన్ని భాగాలను తొలగించాలనే డిమాండ్‌కు మతతత్వ మనస్తత్వం ఉందంటూ నెహ్రూ రాసిన లేఖను సభలో ప్రియాంక గాంధీ చదవి వినిపించారు. జాతీయ గీతం కాంగ్రెస్ రక్తంలోనే ఉందని, అది అలాగే ఉంటుందని, గత పరిణామాలకు సంబంధించిన వ్యర్థమైన చర్చలోకి లాగకూడదని సూచించారు. ప్రతిదీ స్వంతం చేసుకోవడానికి బిజెపి ప్రయత్నిస్తోందని, తమది ప్రత్యేకమైన జాతీయ వాదమని చెప్పుకుంటోందని సమాజ్‌వాదీ పార్టీ అధినేత, ఎంపి అఖిలేష్ యాదవ్ ఆరోపణలు గుప్పించారు. ఇది నిజానికి జాతి వ్యతిరేకమని మండిపడ్డారు. వందేమాతరం జాతీయ గీతం ప్రతి భారతీయుడిదని, దానిని రాజకీయం చేయలేమన్నారు. అధికార బిజెపిని లక్ష్యంగా చేసుకుని యాదవ్ ఆరోపణలు గుప్పించారు. "మనదేశంలోని పాలక పార్టీ ప్రతిదీ సొంతం చేసుకోవాలనుకుంటోంది.

## చిన్నారుల్లో ఏకాగ్రతను దెబ్బతీస్తున్న సోషల్‌మీడియా!

### స్వీడన్ శాస్త్రవేత్తల పరిశోధనలో తేలిన నిజాలు



**స్టాక్‌హోమ్, డిసెంబరు 8:** ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, స్నాప్‌చాట్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లపై రోజుకు అరగంటకు మించి గడిపే పిల్లల్లో క్రమేపీ ఏకాగ్రత తగ్గుతున్నట్లు తాజా అధ్యయనంలో వెల్లడైంది. దాదాపు 8,000 మందికి పైగా చిన్నారులపై నాలుగేళ్లపాటు నిర్వహించిన ఈ పరిశోధనలో ఆందోళనకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. స్వీడన్‌కు చెందిన కరోలిన్‌స్కా ఇన్‌స్టిట్యూట్, అమెరికాలోని ఒరెగాన్ హెల్త్ సైన్స్ యూనివర్సిటీ పరిశోధకులు సంయుక్తంగా నిర్వహించిన అధ్యయనంలో 9 నుంచి 14 సంవత్సరాల వయసున్న 8,324 మంది పిల్లల స్క్రీన్ అలవాట్లపై చేసిన సర్వేలో ఏకాగ్రత తగ్గుతున్నట్లు తేలింది. 9 ఏళ్ల వయసులో సగటున 30 నిమిషాలుగా ఉన్న సోషల్ మీడియా వాడకం, 13 ఏళ్లు వచ్చేసరికి రోజుకు 2.5 గంటలకు పెరిగింది. అనేక ప్లాట్‌ఫామ్‌లు 13 ఏళ్ల వయసును కనీస అర్హతగా నిర్దేశించినప్పటికీ, వాడకం అంతకంటే ముందే మొదలవుతున్నట్లు తేలింది. ఆసక్తికరంగా, టీవీ చూడటం లేదా వీడియో గేమ్‌లు ఆడటం వల్ల పిల్లల్లో ఏకాగ్రత లోపం కనిపించలేదని పరిశోధకులు స్పష్టం చేశారు. కేవలం సోషల్ మీడియా వాడకం మాత్రమే వారి ఏకాగ్రత సామర్థ్యాన్ని దెబ్బతీస్తున్నట్లు గుర్తించారు. ఈ పరిశోధన బృందానికి చెందిన ప్రొఫెసర్ టోర్కెల్ క్లింగ్‌బర్గ్ మాట్లాడుతూ.. "సోషల్ మీడియాలో నిరంతరం వచ్చే సందేశాలు, నోటిఫికేషన్లు పిల్లల దృష్టిని మరల్చుతాయి. ఏదైనా మెసేజ్ వచ్చిందేమోనన్న ఆలోచన కూడా వారి ఏకాగ్రతను దెబ్బతీస్తుంది. ఇదే ఈ సమస్యకు ప్రధాన కారణమని వివరించారు. పిల్లల సామాజిక, ఆర్థిక నేపథ్యం లేదా వారికి జన్యుపరంగా ఏడీహెచ్‌డీ లక్షణాలు ఉన్నాయాలనే దానితో సంబంధం లేకుండా ఈ ప్రభావం కనిపిస్తోందని తెలిపారు. ఇప్పటికే ఏకాగ్రత లోపంతో బాధపడే పిల్లలు సోషల్ మీడియాను ఎక్కువగా వాడటం లేదని, సోషల్ మీడియా వాడకమే ఏకాగ్రత లోపానికి దారితీస్తోందని స్పష్టమైంది. వ్యక్తిగతంగా ఒక్కో చిన్నారిపై ఈ ప్రభావం తక్కువగా అనిపించినప్పటికీ, జనాభా స్థాయిలో చూస్తే ఇది సమాజంపై గణనీయమైన ప్రభావం చూపుతుందని పరిశోధకులు హెచ్చరించారు. ఈ అధ్యయన వివరాలు పీడియాట్రిక్స్ ఓపెన్ సైన్స్ జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.

## నటికిడ్నాప్, లైంగిక వేధింపుల కేసులో నటుడు దిలీప్‌కు రిలీఫ్

### నిర్దోషి అని తేల్చిన ఎర్నాకుళం కోర్టు



**ఎర్నాకుళం, డిసెంబరు 8:** మళయాళనటి కిడ్నాప్, ఆమెపై లైంగిక దాడికి పాల్పడిన కేసు ఎనిమిదేళ్లక్రితం కేరళలో సంచలనం సృష్టించింది. ఏళ్లుగా సాగుతున్న విచారణ ఈకేసు ఇపుడు కీలక మలుపు తిరిగింది. నిందితుల్లో ఒకరైన ప్రముఖ నటుడు దిలీప్‌ను కేరళలోని ఎర్నాకుళం కోర్టు సోమవారం నిర్దోషిగా తేల్చింది. అత్యాచారం కుట్ర వంటినేరాలకింద ఆరుగురిని న్యాయస్థానం దోషులుగా తేల్చింది. మళయాళం, తమిళం తెలుగుచిత్రాల్లో నటించిన ప్రముఖ నటి 2017 ఫిబ్రరి 17న కిడ్నాప్‌కు గురయింది. ఆరోజు రాత్రి రెండు గంటలపాటు ఆమెను తన కారులోనే లైంగిక వేధింపులకు గురిచేసిన దుండగులు తర్వాత అక్కడినుంచి పారిపోయారు. కోచ్చిలో జరిగిన ఈ ఘటనలో పోలీసులు పదిమందిపై కేసునమోదుచేసారు. వారిలో దిలీప్‌కూడా ఒకరు. వారిపై కిడ్నాప్ లైంగిక వేధింపులు గ్యాంగ్‌రేప్, ఉద్దేశ్యపూర్వకంగా ఆధారాలు చెరిపివేయడం వంటి అభియోగాలకింద కేసులునమోదయ్యాయి. ఈ కేసులో 2017లో తొలిఛార్జిషీటు నమోదయింది. అదే ఏడాదిజులైలో దిలీప్ అరెస్టు అయ్యాడు. నాలుగునెలల తర్వాత బెయిల్‌పై వచ్చాడు. కేరళపోలీసులు పక్షపాతంతో వ్యవహరిస్తున్నారనిఆరోపించిన దిలీప్ సిబిఐ దర్యాప్తునకు డిమాండ్‌చేసారు. ఆ అభ్యర్థన తిరస్కరించింది. ఈకేసులో తనకు ఎలాంటిప్రమేయం లేదని చెపుతూ వచ్చిన దిలీప్ తాజాతీర్పుపై స్పందించాడు. ఇదినాపై జరిగిన కుట్ర అన్నారు.

## సంక్షిప్తంగా..

### భారత్‌తో యుఎస్ బలమైన బంధంతోనే చైనాపై ఆధిపత్యం



**వాషింగ్టన్, డిసెంబరు 8:** ఇండో-పసిఫిక్ ప్రాంతంలో చైనాతో జరుగుతున్న వ్యూహాత్మక పోటీలో ఆధిపత్యం పొందేందుకు భారత్‌తో సంబంధాలు బలోపేతం చేసుకోవాలని అమెరికా వార్షిక డిఫెన్స్ పాలసీ బిల్లు పేర్కొంది. 'ది నేషనల్ డిఫెన్స్ ఆథరైజేషన్ యాక్ట్-2026ను కాంగ్రెషనల్ నాయకులు ఆదివారం విడుదల చేశారు. దీనిలో అమెరికా రక్షణ మంత్రి భారత్‌తో డిఫెన్స్ రంగంలో భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఇందుకోసం విదేశాంగ శాఖ మంత్రితో సమన్వయం చేసుకోవాలని వెల్లడించింది. అప్పుడే ఇండో-పసిఫిక్‌లో చైనాపై ఆధిపత్యం సాధ్యమవుతుందని వెల్లడించారు. ఇందుకు క్వాడ్ కూటమి వంటివి ఉపయోగపడతాయని వెల్లడించింది. అమెరికా విదేశాంగ మంత్రి యుఎస్-ఇండియా స్ట్రాటజిక్ సెక్యూరిటీ డైలాగ్ వంటి సంప్రదింపుల వ్యవస్థను ఏర్పాటు చేయాలని సదరు బిల్లులో పేర్కొంది. ఇది భారత్-అమెరికా మధ్య 2008లో జరిగిన పౌర అణుఒప్పంద పురోగతిని సమీక్షించాలని సూచించింది. ఇక ఈ చట్టం అమల్లోకి వచ్చిన 180 రోజుల్లో అమెరికా విదేశాంగ మంత్రి సంయుక్త అంచనాలను నివేదిక రూపంలో ఇవ్వాలని సూచించింది.

### హరిద్వార్ శౌర్యయాత్రలో ఉద్రిక్తతలు



**హరిద్వార్, డిసెంబరు 8:** ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. భజరంగ్ దళ్ నిర్వహించిన శౌర్య యాత్రపై గుర్తుతెలియని వ్యక్తులు రాళ్లు రువ్వడంతో జ్వాలాపూర్ ప్రాంతంలో వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. సమాచారం అందుకున్న పోలీసులు, ఉన్నతాధికారులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. భజరంగ్ దళ్ ఆదివారం సాయంత్రం హరిద్వార్‌లోని మూడు వేర్వేరు ప్రాంతాల నుంచి శౌర్య యాత్రను ప్రారంభించింది. ఈ యాత్ర జ్వాలాపూర్‌లోని రామ్ చౌక్ వద్దకు చేరుకోగానే కొందరు దుండగులు రాళ్లతో దాడి చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనతో ఆగ్రహానికి గురైన భజరంగ్ దళ్ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. ఇంతలో కొందరు కార్యకర్తలు బుల్డోజర్‌తో అక్కడికి చేరుకోవడంతో ఉద్రిక్తత మరింత పెరిగింది.

### కర్ణాటక సిఎం సిద్దరామయ్యకు సుప్రీం నోటీసులు



**బెంగళూరు, డిసెంబరు 8:** కర్ణాటక రాష్ట్రంలో ముఖ్యమంత్రి మార్పు అంశంపై చర్చ జరుగుతున్న వేళ, సీఎం సిద్ధరామయ్యకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో వరుణ నియోజకవర్గం నుంచి ఆయన ఎన్నికను సవాల్ చేస్తూ కె. శంకర అనే వ్యక్తి ఈ పిటిషన్ దాఖలు చేశారు. 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలోని నిబంధనల ప్రకారం సిద్ధరామయ్య అవినీతి కార్యకలాపాలకు పాల్పడ్డారని, వరుణ అసెంబ్లీ నుంచి ఆయన ఎన్నిక చెల్లదని ప్రకటించాలని పిటిషనర్ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. ఆ అభ్యర్థనను న్యాయస్థానం తిరస్కరించడంతో, ఆయన సుప్రీంకోర్టుకు వెళ్లారు. తాజాగా, శంకర పిటిషన్‌పై సమాధానం ఇవ్వాలని సిద్ధరామయ్యకు జారీ చేసిన నోటీసుల్లో పేర్కొంది.

### థాయ్ - కంబోడియా సరిహద్దుల్లో మళ్లీ ఘర్షణలు : సైనికుని మృతి



**బ్యాంకాక్, డిసెంబరు 8:** థాయ్‌లాండ్-కంబోడియా సరిహద్దుల్లో మరోసారి ఘర్షణలు భగ్గుమన్నాయి. ఉబోన్ రాట్చథాని ప్రావిన్స్‌లో థాయ్ దళాలపై కంబోడియా కాల్పులు జరిపాయి. దీంతో థాయ్ సైన్యం వైమానిక దాడులకు దిగింది. కంబోడియా పోస్టులు, ఆయుధ డిపోలే లక్ష్యంగా బాంబుల వర్షం కురిపించారు. ఈ క్రమంలో సరిహద్దుల్లో మరోసారి ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఈ ఘర్షణల్లో ఓ థాయ్ సైనికుడు మృతి చెందినట్లు థాయ్ సైన్యం వెల్లడించింది. ఈ ఘర్షణలకు సంబంధించి ఇరు పక్షాలు పరస్పరం విమర్శలు చేసుకుంటున్నాయి. కంబోడియా సైన్యం తొలుత దాడులను మొదలు పెట్టినట్లు థాయ్ అధికారులు చెబుతుండగా..ఈ వాదనను కంబోడియా ఖండించింది. థాయ్ దళాలే తొలుత కాల్పులు జరిపినట్లు కంబోడియా రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది.

# సిద్ధూ భార్యను మెంటల్ ఆసుపత్రిలో చేర్పించాలి!

## కర్ణాటక డిప్యూటి సిఎం డికెశివకుమార్



**బెంగళూరు, డిసెంబరు 8:** పంజాబ్ ముఖ్యమంత్రి పదవి కోసం కాంగ్రెస్ పార్టీలో తీవ్ర పోటీ ఉందని, రూ.500 కోట్లు చెల్లిస్తే ఎవరైనా ముఖ్యమంత్రి కావొచ్చని కాంగ్రెస్ నేత నవజ్యోత్ సింగ్ సిద్ధూ భార్య నవజ్యోత్ కౌర్ సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఐదారుగురు సీనియర్ నేతలు ఆ పదవిని ఆశిస్తున్నారని చెబుతూ సిద్ధూను వారు ఎదగనివ్వడం లేదని ఆరోపించారు. రూ.500 కోట్లు ఇచ్చే స్థోమత తమకు లేకపోవడంతో సిద్ధూకు సీఎం సీటు దక్కలేదని ఆమె చెప్పారు. ఈ వ్యాఖ్యలు అటు పంజాబ్ తో పాటు ఇటు కాంగ్రెస్ పార్టీలోనూ సంచలనంగా మారాయి. నవజ్యోత్ కౌర్ చేసిన ఆరోపణలపై బీజేపీ నేతలు స్పందిస్తూ పంజాబ్ సీఎం పోస్టుకే 500 కోట్లు ఉంటే కర్ణాటక సీఎం పోస్టుకు ఎంత చెల్లించాలో అంటూ ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో నవజ్యోత్ కౌర్ ఆరోపణలు, బీజేపీ నేతల విమర్శలపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పందించారు. సీఎం పోస్టుకు కోట్లు చెల్లించాలన్న వ్యాఖ్యలను ఖండిస్తూ అలాంటి ఆరోపణలు చేసిన వారిని వెంటనే మెంటల్ హాస్పిటల్ లో చేర్పించాలని అన్నారు. ఓ మంచి పిచ్చాసుపత్రి చూసి వారిని అందులో చేర్పించాలని, మంచి వైద్యం అందేలా చూడాలని డీకే శివకుమార్ వ్యాఖ్యానించారు. ఆమెను మంచి మానసిక ఆసుపత్రిలో చేర్చాల్సి అన్నారు. డీకే శివకుమార్ సోమవారం కర్ణాటక గవర్నర్ గులాబ్ చంద్ కటారియాను కలిశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎవరైనా డబ్బులు డిమాండ్ చేశారా అని ప్రశ్నించగా అందులో ఏమాత్రం నిజం లేదన్నారు. రూ.500 కోట్ల సూట్‌కేస్ ఇచ్చినవారు మాత్రమే సీఎం అవుతారనడంలో అర్థం లేదన్నారు. ఆమె చేసిన వ్యాఖ్యలల్లో నిజం లేదన్నారు.

# శ్రీకృష్ణుని పెళ్లాడిన యువతి! బరాత్, వైభవంగా వేడుక

**లక్నో, డిసెంబరు 8:** ఉత్తరప్రదేశ్‌లోని బదౌన్‌కు చెందిన యువతి ఏకంగా శ్రీకృష్ణుడినే పెళ్లాడింది. అమితంగా ఆరాధించే యువతి, సాక్షాత్తూ ఆ శ్రీకృష్ణుడినే భర్తగా ప్రకటించుకుంది. గ్రామమంతా తరలివచ్చి ఈ పెళ్లి తంతును ఆసక్తిగా తిలకించడం విశేషం. బుడాన్ జిల్లాకు చెందిన 28 యేళ్ల మహిళ హిందూ సంప్రదాయ వేడుకలో కృష్ణుడి విగ్రహాన్ని వివాహం చేసుకోవడం విస్తృత చర్చకు దారితీసింది. పోస్టు గ్రాడ్యుయేట్ అయిన పింకీశర్మ కుటుంబం, బంధువులు, గ్రామ నివాసితుల సమక్షంలో సంప్రదాయబద్ధంగా ఈ వివాహ తంతు ముగించారు. ఇస్లాంనగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని బైయూర్ కాశీమాబాద్ గ్రామంలో జరిగిన ఈ ప్రత్యేకమైన వేడుక పలువురి దృష్టిని ఆకర్షించింది. దైవిక వరుడితో సంప్రదాయ వివాహం ఈ సందర్భంగా పింకీ ఇంటిని అలంకరించారు. ఆమె సమీప బంధువు ఇంద్రేష్‌కుమార్ వరులి అలంకరించిన శ్రీకృష్ణుడి విగ్రహాన్ని వివాహ మండపానికి తీసుకొని వచ్చారు. దాదాపు 125 మందితో ఊరేగింపుగా తరలివచ్చారు. పింకీ విగ్రహాన్ని తన చేతులతో ఎత్తుకొని ఆచారాల కోసం వేదికపైకి అడుగుపెట్టింది. ఆమె దేవుడితో దండలు మార్చుకుంది. తరువాత సిందూర వేడుక జరిగింది. వేడుకల్లో భాగంగా బృందావనం నుంచి వచ్చిన కళాకారులు భక్తి నృత్యాలు చేశారు. మొత్తం గ్రామమంతా వివాహ విందును సిద్ధం చేశారు. పింకీ ఏడు సంప్రదాయ వివాహ రౌండ్ల కోసం కృష్ణ విగ్రహాన్ని మోసుకెళ్లి పవిత్ర అగ్ని చుట్టూ ప్రదక్షిణ చేసింది. వీడ్కోలు వేడుక మరుసటి రోజు ఉదయం జరిగింది. ప్రస్తుతం ఆమె తన తల్లిదండ్రుల ఇంట్లో నివసిస్తోంది. దాదాపు నాలుగు నెలల క్రితం, ఆమె దైవిక జోక్యంగా భావించిన ఒక అనుభవాన్ని అనుభవించిందట. బాంకే బిహారీ ఆలయంలో ప్రసాదం స్వీకరిస్తున్నప్పుడు, ఒక బంగారు ఉంగరం ఆమె కండువాలో పడింది. దీంతో ఇది వరమని పింకీ నమ్మింది. అందుకే తానిక ఏ మానవుడిని వివాహం చేసుకోనని, కృష్ణుడిని మాత్రమే వివాహం చేసుకుంటానని నిర్ణయించుకుంది. ఇటీవల అనారోగ్యంగా ఉన్నప్పుడు బృందానం ద్వారా బరువైన కృష్ణ విగ్రహాన్ని మోసుకెళ్లి గోవర్ధన పరిక్రమను పూర్తిచేసిన



తర్వాత కోలుకుంది. ఇది తన వివాహానికి మరొక సంకేతంగా భావించిదట. తన జీవితం దేవునికి అంకితమని పింకీ వెల్లడించింది. తన జీవితంలో విద్యతోపాటు, భక్తి, కృష్ణుడికి లొంగిపోవడంతోనే తనకు శాంతి అని తెలిపింది. కాగా ఇలా కృష్ణుడ్ని వివాహమాడిన ఘటనలు యుపిలో గతంలోనూ కూడ నమోదయ్యాయి.



ఎమ్మెల్యే మాధవి ప్రోటోకాల్ వివాదం

# ప్రివిలేజ్ కమిటీ గరంగరం

## - తప్పును అంగీకరించి కమిటీకి సూపరింటెండెంట్ క్షమాపణలు

విజయవాడ, డిసెంబరు 8 ప్రభాతవార్త ప్రతినిధి: కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి విషయంలో ప్రోటోకాల్ పాటించడంలో నిర్లక్ష్యంపై పివిలేజ్ కమిటీ విచారించింది. అసెంబ్లీ కమిటీ హాల్‌లో ప్రివిలేజ్ కమిటీ సోమవారం సమావేశమైంది. ప్రివిలేజ్ కమిటీ ఛైర్మన్ పితాని సత్యనారాయణ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి విషయంలో ప్రోటోకాల్ పాటించడంలో నిర్లక్ష్యంపై కమిటీ విచారించింది. రిమ్స్‌లో క్యాథ్‌ల్యాబ్ ప్రారంభోత్సవ శిలా ఫలకంలో ఎమ్మెల్యే పేరు లేకపోవడంపై చర్చ జరిగింది. ఈ వ్యవహారానికి సంబంధించి అప్పటి మెడికల్ సూపరింటెండెంట్, డీఆర్వోను కమిటీ ప్రశ్నించింది. గత వాయిదాకు ఇరువురు హాజరుకాకపోవటంపై తీవ్రంగా మందలించింది. ప్రభుత్వం మారిందనే స్పృహ లేకుండా పనిచేస్తున్నారా? అని కమిటీ మండిపడింది. తీరు మారకుండా ఎమ్మెల్యేల పట్ల అగౌరవంగా ఉంటున్నారని కమిటీకి మాధవీ రెడ్డి ఫిర్యాదు చేశారు. జరిగిన తప్పును అంగీకరించి కమిటీకి నాటి సూపరింటెండెంట్ క్షమాపణలు చెప్పారు. తప్పు పునరావృతం కాకుండా చూసుకుంటానని హామీ ఇచ్చారు. అయితే ఈ వ్యవహారంపై పొంతన లేని సమాధానాలు చెప్పిన నాటి డీఆర్వోపై కమిటీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మరోసారి విచారణకు రావాలని ఇరువురునీ ఆదేశించింది. అలాగే 2019- 24 మధ్య ఎమ్మెల్యేగా తనకు జరిగిన ప్రోటోకాల్ ఉల్లంఘనలపై జోగేశ్వరరావు ఇచ్చిన ఐదు ఫిర్యాదులపైనా కమిటీ చర్చించింది. ఐదు ఫిర్యాదులపై నాటి అసెంబ్లీ సిబ్బంది నోటీసులు కూడా పంపకపోవటంపై కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. నాటి ప్రభుత్వ పెద్దల ఒత్తిడికి తలొగ్గే ప్రోటోకాల్ పాటించలేకపోయామని అధికారులు వివరణ ఇచ్చారు. కమిటీని క్షమాపణలు కోరి, తప్పు పునరావృతం కాకుండా చూసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.

# రోడ్డెక్కిన 'కలువాయి సేవ్'

## • రోజురోజుకు ఉధృతమౌతున్న నిరసనలు • దాచూరు గ్రామపంచాయతీ ఏకగ్రీవ తీర్మానం • నేడు ఎమ్మెల్యేను కలవనున్న జెఏసి నేతలు




కలువాయి (నెల్లూరు), డిసెంబరు 8 ప్రభాతవార్త: "కలువాయి సేవ్" తిరుపతి మాకొద్దు- నెల్లూరు జిల్లానే ముద్దు అనే నినాదంతో జెఏసి ఆద్వర్యంలో నిర్వహిస్తున్న ఈకార్యక్రమాలకు నిరసన కారులు పెద్దఎత్తున చేరుకొని నిరసనలు తెలియజేస్తు న్నారు. సోమవారం స్దానిక బస్టాండ్ సెంటర్ నందు అన్ని వర్గాల వారు నల్ల బ్యాడ్జిలు దరించి బైటాయించి నిరసన తెలిపారు. అదే విధంగా ప్రధాన రోడ్లుపై చేరుకొని ఒంటి కాలితో నిరసన తెలుపుతు నినదించారు. కలువాయి మండలాన్ని నెల్లూరు జిల్లాలోనే ఉంచాలన్న నినాదంతో బస్టాండ్ కూడలి హోరెత్తింది. ఈ సందర్భంగా నిరసన కారులు మాట్లాడుతు ప్రజాభిప్రాయం లేకుండా విభజన ఎలా చేస్తారని వారు ప్రశ్నించారు. వీరితోపాటు మండలంలోని వికలాంగులు యూనియన్ సభ్యులు సేవ్ కలువాయి నినాదంతో బైతాయించారు. మండలంలోని దాచూరు,పర్లకొండ, చీపినాపి, కేశమనేనిపల్లి గ్రామాలతోపాటు పలు పంచాయితీల సర్పంచ్‌లు ఏకగ్రీవ తీర్మానంతో నెల్లూరు జిల్లాలోనే కలువాయి మండలాన్ని కొనసాగించాలంటూ తీర్మానం చేస్తూ గ్రామాలలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

### దాచూరు సర్పంచ్ ఏకగ్రీవ తీర్మానం

ఈ సందర్భంగా దాచూరు సర్పంచ్ రాజుల అనురాధ సచివాలయంలో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం కలువాయి మండలాన్ని నెల్లూరు జిల్లా నుండి తిరుపతి జిల్లాకు మార్చలనుకోవడం దారుణమని ఆమె ఖండించారు. ఆత్మకూరు రెవిన్యూ డివిజన్ నుండి గూడూరు రెవిన్యూకి డివిజన్‌కు కలువాయిని మారుస్తూ గెజిట్ నోటిపికేషన్ విడుదల చేయడం పట్ల ప్రజలు ఆందోళనకు గురౌతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు అన్ని విధాలా తీవ్ర నష్టాన్ని గురిచేసే ఈ విభజన కార్యక్రమాన్ని ప్రభుత్వం స్పందించి విరమించుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. కలువాయి మండలాన్ని నెల్లూరు జిల్లాలోనే కొనసాగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణను నేడు కలువాయి జెఏసి నాయకుల ఆద్వర్యంలో అన్ని వర్గాల వారు కలిసి కలువాయి సేవ్ నినాదాన్ని ఆయనకు తెలియజేయనున్నట్లు వారు తెలిపారు.




బిసిఎస్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభోత్సవ సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

# బాలచైతన్య స్ఫూర్తి క్రీడోత్సవాలు షురూ!

జగ్గయ్యపేట, డిసెంబరు 8 ప్రభాతవార్త: క్రీడలపట్ల ఆసక్తి, యువతకు నైతిక విలువలు తెలియజెప్పే కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణకు నడుంబిగించటం, ఆత్మస్థైర్యంలో వృద్ధిలోకి తీసుకురావాలనే తపనతో ఈ ఎమ్మెల్యే సొంత ఖర్చుతో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల బాలలతో మూడు రోజుల క్రీడోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సొంత ఖర్చుతో 14వ సంవత్సరం కూడా చేపట్టిన బాలచైతన్య స్ఫూర్తి (బిసిఎస్) క్రీడోత్సవాలు సోమవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర హైస్కూలు క్రీడా మైదానంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రైవేట్, ప్రభుత్వ విద్యాసంస్థలలకు చెందిన వేలాదిమంది బాలలు ఈక్రీడోత్సవాల్లో తమ ప్రతిభను చాటుతున్నారు. స్పోర్ట్స్ కమిటి కోఆర్డినేటర్ ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పిఇటీలు తమ టీమ్స్‌ను ఈస్పోర్ట్స్ మీట్‌లో ప్రవేశపెట్టారు. తొలుత ఎమ్మెల్యే తాతయ్య జ్యోతి ప్రజ్వలనచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా బాలల్లో పోరాటపటిమ పెరుగుతుందన్నారు. నవ్యాంధ్ర నిర్మాణం కోసం సమాజంలోని అందరికి కలుపుకుపోతూ సమగ్ర వ్యక్తిత్వ వికాసంతో బాలలు ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. బాలల్లో క్రీడా నైపుణ్యం-స్ఫూర్తిని పెంపొందించటం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కలిగించటం, నైతిక విలువలను ఆచరింపజేయటం లక్ష్యంగా శ్రీగురుధామ్ వ్యవస్థాపకులు, ప్రముఖ తాత్వికులు గెంటేల వెంకటరమణ ప్రేరణతో తాను 2008 నుండి బాలచైతన్యస్ఫూర్తితో (బిసిఎస్) కొనసాగిస్తున్నట్లు వివరించారు. ఈక్రీడోత్సవాలను నిర్వహించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ విద్యాసంస్థల ప్రతినిధులు అందిస్తున్న తోడ్పాటు మరువలేనిదన్నారు. ప్రముఖ తాత్వికులు గెంటేల వెంకటరమణ బాలచైతన్య స్ఫూర్తి (బిసిఎస్) స్పోర్ట్స్ మీట్ ఏర్పాటుచేయటంలో స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) చేస్తున్న కృషి అభినందిస్తూ శుభ సందేశం పంపారు. సభలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ శ్రీరాం సుబ్బారావు, ఉభయ తెలుగు రాష్ట్రాల సీనియర్ న్యాయవాది గెంటేల అశోక చక్రవర్తి, గోపాలకృష్ణ సొసైటీ అధ్యక్షులు దూళిపాళ లక్ష్మణరావు, నేతలు యలమంచిలి రాఘవేంద్రరావు (రాఘవ), కట్టా వెంకటనరసింహారావు, కన్నెబోయిన రామలక్ష్మి, కంచేటి గీతారాణి, కానూరి కిషోర్, ఎంఇఓ చిట్టిబాబు, హెచ్ఎం పి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయుడు అన్నాప్రగడ శివరామకృష్ణ ప్రసాద్ మృతి



విజయవాడ, డిసెంబరు 8 ప్రభాతవార్త ప్రతినిధి: సుప్రసిద్ధ రచయిత, సీనియర్ పాత్రికేయుడు అన్నాప్రగడ శివరామకృష్ణ ప్రసాద్ (ఏఎస్ఆర్ ప్రసాద్) మృతి చెందారు. ఆర్ఎస్ఎస్ క్రియాశీలక కార్యకర్త, బిజెపి కృష్ణా జిల్లా శాఖ వ్యవస్థాపక సంస్థాగత కార్యదర్శిగా వ్యవహరించిన ఏఎస్ఆర్ ప్రసాద్(72) గత రాత్రి బాగా పొద్దుపోయిన తరువాత మరణించారు. వృత్తిరీత్యా ఆడిటర్ అయిన ఏఎస్ఆర్ ప్రసాద్ గుంటూరు జిల్లా ప్రాంతం నుంచి వచ్చి ఎన్టీఆర్ జిల్లా నందిగామలో స్థిరపడ్డారు. అనంతర కాలంలో హైదారాబాద్‌కు మకాం మార్చారు. జాగృతి, జనసందేశ్ పత్రికల్లో ఆయనది క్రియాశీలక బాధ్యత. ఇప్పటికి బిజెపి అధికార పత్రిక జనసందేశ్‌కు కార్యనిర్వహక సంపాదకునిగా ఉన్నారు. దగ్గరదగ్గర 30 దశాబ్దాలు ఆయన ఒక దినపత్రికలో విలేకరిగాను పనిచేసారు. సుప్రసిద్ధ చలనచిత్ర సంగీత దర్శకుడు, గాయకుడు మాధవపెద్ది రమేష్‌కు ప్రసాద్ వియ్యంకుడు. ఆయన పెద్ద కుమారుడు చలనచిత్ర రంగంలో కీబోర్డు ఆపరేటర్‌గా మంచి గుర్తింపు పొందారు, ద్వితీయ కుమారుడు చిత్రకారునిగా గుర్తింపు పొందారు ప్రసాద్‌కు కుమార్తె ఉంది. ఆర్ఎస్ఎస్, బిజెపి ప్రచారగీతాలెన్నో రాసిన ప్రసాద్, దివంగత చలనచిత్ర గీత రచయిత విశ్వమోహినికి కావ్యానికి రాసిన పీఠిక గత శతాబ్దం 90వ దశకంలో సంచలనాత్మకమైంది. హోమియో వైద్యం చేయడంలో దిట్టయిన ప్రసాద్ మృతి పట్ల పలువురు తీవ్ర సంతాపం వ్యక్తం చేసారు.

# విగ్రహాల ఏర్పాటుపై బందరులో ఉద్రిక్తత

## - పోటాపోటీగా టిడిపి, బిజెపి శ్రేణుల ఆందోళన



విజయవాడ, డిసెంబరు 8 ప్రభాతవార్త ప్రతినిధి: కృష్ణా జిల్లా కేంద్రం మచిలీపట్నంలో టిడిపి, బిజెపి వర్గాల మధ్య తమ నాయకులు విగ్రహాల విషయంలో వివాదం తలెత్తింది. ఎన్టీఆర్, వాజ్ పేయూ పేర్ల వివాదం తలెత్తింది. ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి సర్కార్ అధికారంలో ఉంది. ఇందులో టిడిపి, బిజెపి భాగస్వాములుగా ఉన్నాయి. అయితే పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ కు వాజ్ పేయి పేరు పెట్టాలని బిజెపీ నిర్ణయించింది. దీనిపై టిడిపి నేతలు మండిపడుతున్నారు. ఈ ప్రయత్నాలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వారు నిరసనకు దిగారు. మచిలీపట్నంలోని న్యూహౌసింగ్ బోర్డు వద్ద దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహ నిర్మాణానికి తాజాగా స్థానిక బిజెపి నేతలు పావులు కదుపుతున్నారు. ఇందులో భాగంగా వారు అక్కడే ఉన్న ఎన్టీఆర్ సర్కిల్ లో ఆ విగ్రహం తీసేసి వాజ్ పేయ్ విగ్రహం తయారు చేయించి పెట్టాలని భావించారు. ఇందుకోసం వాజ్ పేయ్ విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపనకు ప్లాన్ చేశారు. దీన్ని చివరి నిమిషంలో టిడిపి నేతలు అడ్డుకున్నారు. రాష్ట్రంలో అధికార టిడిపి, కేంద్రంలో అధికార బిజెపి మధ్య ఇలా విగ్రహాల విషయంలో వివాదం చోటు చేసుకోవడం ఇదే తొలిసారి. కూటమిలో భాగస్వాములుగా ఉన్న ఇరు పార్టీల మధ్య రాష్ట్రంలో గతంలో ఎక్కడా ఇలాంటి వివాదం చోటు చేసుకోలేదు. కేవలం పార్టీలు, నేతల మధ్య వివాదాలు కాస్తా ఇప్పుడు విగ్రహాల వరకూ రావడంతో బందరులో ఏం జరుగుతుందని ఇరు పార్టీల సీనియర్ నాయకులు తెలుసుకుంటున్నారు.



హుండీ లెక్కింపులు పర్యవేక్షిస్తున్న ఇఓ, ఛైర్మన్లు


# దుర్గమ్మ హుండీ ఆదాయం రూ.5 కోట్లు

## - నూతన లడ్డూపోటు ప్రారంభం

## - భవానీ దీక్షల ఏర్పాట్లు పరిశీలించిన ఆర్‌డిఓ

ఇంద్రకీలాద్రి, డిసెంబరు 8 ప్రభాతవార్త: దుర్గమ్మవారి ఆలయంలో సోమవారం సంకటహర చతుర్ది సందర్భంగా శ్రీ గణేశునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయం వద్ద వున్న పాత యాగశాలలో గణేశునికి అభిషేకాది పూజాదికాలు నిర్వహించారు. ఇఓ, ఛైర్మన్‌లు పాల్గొన్నారు. దుర్గమ్మ వారి ఆలయంలో భక్తులు హుండీల ద్వారా 26 రోజుల్లో సమర్పించిన కానుకలను సోమవారం లెక్కించగా రు.5,22,18.647ల నగదు, 415 గ్రాముల బంగారం, 7కెజిల 465గ్రాముల వెండితో పాటు యుఎస్‌ఏ డాలర్లు 489, సింగపూర్ డాలర్లు 109, కెనడా డాలర్లు 125, యుఎఇ దిర్హామ్స్ 860, సౌదీ రియాల్స్ 125, మలేషియా రింగెట్స్ 4, ఖతార్ రియాల్స్ 3, ఆస్ట్రేలియా డాలర్లు 105, ఇంగ్లాండ్ పౌండ్లు 10, స్టెర్లింగ్ పౌండ్లు 10, మాల్దీవులు రుపియా 20, బహ్రెయిన్ దినార్ 1, యూరప్ యూరోలు 20 లభించాయని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. లెక్కింపు లను ఇఓ, ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, పాలకమండలి వారు పర్యవేక్షించారు.

### నూతన లడ్డూపోటు ప్రారంభం



సంకటహర చతుర్ది పూజల్లో గణేశునికి అభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీ దుర్గమ్మ వారి ఆలయంలో సోమవారం నూతన లడ్డూపోటును ఇఓ వికె శీనా నాయక్ లాంఛనంగా ప్రారంభించారు. ఆలయ స్థానాచార్యులు వి. శివప్రసాద్, అర్చక బృందం వేద మంత్ర పఠనాల నడుమ ప్రత్యేక పూజాదికాలు నిర్వహించారు. ఈఓ కొబ్బరికాయ కొట్టి పోటును ప్రారంభించారు. అనంతరం శీనా నాయక్ మాట్లాడుతూ భవానీ దీక్షలకు తరలివచ్చే భక్తులకు రుచికరమైన శ్రీ అమ్మవారి లడ్డూ ప్రసాదం అందించడానికి ఈ పోటు సిద్ధం చేశామన్నారు. దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి రు.1,00,023ల విరాళాన్ని విశాకపట్నంకు చెందిన కె వరప్రసాద్ కుటుంబసభ్యులతో కలిసి అందించారు.

### ముమ్మరంగా భవానీ దీక్షల విరమణల ఏర్పాట్లు

దుర్గమ్మవారి ఆలయంలో ఈనెల 11 నుండి 15 వరకు జరగబోయే శ్రీ భవానీ దీక్షల విరమణలకోసం త్వరితంగా ఏర్పాట్లను ఆర్‌డిఓ కావూరి చైతన్య, ఏడిసిపి రామకృష్ణతో కలిసి పరిశీలించారు. సోమవారం ఇఓ వికె శీనా నాయక్‌తో కలిసి పరిశీలించిన అనంతరం ఆయన లడ్డూ ప్రసాదం పోటును, అన్నదాన కేంద్రం, హోమగుండాలు, కేశఖండనశాల తదితర ఏర్పాట్లు పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ భక్తులకు నిరంతరం అన్నప్రసాదం అందించాలన్నారు. పరిశుభ్రతపై శ్రద్ధ వహించాలన్నారు. ఏర్పాట్లలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పటిష్టంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆటో క్యాడ్ ద్వారా అదికారులు ఆయనకు వివరించగా పలు సూచనలు చేశారు.

# కాణిపాకంలో వేదపాఠశాల ఏర్పాటు

## • రూ.2.50 కోట్లతో ఆలయ పుష్కరిణి పునర్నిర్మాణం • భక్తులకు అందుబాటులోకి నూతన వంద గదులు • పాలక మండలి సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం



కాణిపాకం, డిసెంబరు 8 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో నిత్య పారాయణంలో భాగంగా వేద పాఠశాలను ఏర్పాటు చేయాలని పాలకమండలి ఏకగ్రీవంగా తీర్మానించింది. కాణిపాకం దేవస్థానం నూతన పాలకమండలి తొలి సమావేశం సోమవారం స్థానిక ఈవో కార్యాలయ సమావేశ మందిరంలో పాలకమండలి ఛైర్మన్ మణి నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈసమావేశానికి పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవస్థానం విధివిధానాలు ఆలయంలో పూజా విధానాలు, సాంప్రదాయాలు, మాస్టర్ ప్లాన్ అమలు తదితర అంశాలపై పాలకమండలిలో సుదీర్ఘంగా చర్చించారు. పాలకమండలిలో తీసుకున్న నిర్ణయాలను ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ పాలకమండలి ఛైర్మన్ మణి నాయుడు, ఈవో పెంచల కిషోర్‌లతో కలిసి విలేకరులకు వివరించారు. ఈ సందర్భంగా మాస్టర్ ప్లాన్‌లో భాగంగా భవిష్యత్తులో సుమారు 60, 70 ఏళ్ళ వరకు బహుళ ప్రయోజనాలను దృష్టిలో వుంచుకుని ఆలయం ముందు భాగంలోని స్వామివారి పుష్కరిణిని సుమారు 70 అడుగుల వరకు ముందుకు జరిపి పునర్నిర్మించాలని సమావేశంలో తీర్మానించినట్లు తెలిపారు. అలాగే దేవస్థానంలో అతిథి గృహాలు,సామూహిక కళ్యాణ మండపాల నిర్మాణం కోసం 20 కోట్ల రూపాయలను ఆర్థిక సాయం అందించిన టిటిడి ఛైర్మన్, ఈవోలకు ధన్యవాదాలు తెలియజేస్తూ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. అలాగే ఆలయ ప్రాశిస్త్యాన్ని, హిందూ ధర్మాన్ని ప్రచారం చేసేందుకు వీలుగా పాత ప్రచార రథం స్థానంలో నూతన ప్రచార రథం వాహనాన్ని సుమారు 13 లక్షల రూపాయలతో కొనుగోలు చేయాలని తీర్మానం చేసినట్లు ఎమ్మెల్యే మురళీమోహన్ తెలిపారు. దేవస్థానం పరిపాలన సౌలభ్యంలో భాగంగా సుమారు ఐదు లక్షల రూపాయలతో అవసరమైన నూతన కంప్యూటర్లను కొనుగోలు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే నిర్మాణం పూర్తయిన వంద గదుల సత్రాన్ని భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని పాలకమండలి తీర్మాంచినట్లు ఎమ్మెల్యే మురళీమోహన్ తెలిపారు. అలాగే పెరుగుతున్న భక్తుల రద్దీ దృష్ట్యా ఉభయదారుల అంగీకారంతో దేవస్థానంలో అమలు జరుగుతున్న పలు రకాల ఆర్జిత సేవా కార్యక్రమాల్లో మార్పులు చేర్పులపై చర్యలు తీసుకోవాలని కూడా సమావేశం తీర్మానించినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం పూర్తయిన వంద గదులను 10 లక్షల రూపాయలు చెల్లించే దాతల పేరున మార్చాలని కూడా సమావేశంలో తీర్మానించినట్లు ఎమ్మెల్యే మురళి తెలిపారు. ముఖ్యంగా ఆలయ దర్శనార్థం వచ్చే భక్తులకు సకల సౌకర్యాలతో స్వామివారి సంతృప్తికర దర్శనం కలి ్పంచాలని తీర్మానించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ ఛైర్మన్ మణినాయుడు, ఈఓ పెంచల కిషోర్, డిప్యూటీ ఈవో సాగర్ బాబు, ఈఈ వెంకటనారాయణ, ఏఈఓలు ధనంజయ, ప్రసాద్, రవీంద్రబాబు, ధనపాల్, హరి మాధవరెడ్డిలతోపాటు బోర్డు సభ్యులు కత్తి సుధాకర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, డాక్టర్ బివి.నరేష్, చంద్రకళ, కెఎస్.అనుసూయమ్మ, సంధ్యారాణి, సునీత, కొత్తపల్లె శివప్రసాద్, టివి.రాజ్యలక్ష్మి, ఊట్ల నాగరాజు నాయుడు, శ్రీపతి సతీష్, పెరుమాళ్ సుబ్రమణ్యంరెడ్డి, చల్లా కృష్ణవేణి, పద్మలత, వసంత, వి.శ్రావణి తదితరులు పాల్గొన్నారు.



# శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్య కల్యాణం మృత్యుంజయ అభిషేకాలు

## భక్తులతో ఆలయం కళకళ

శ్రీకాళహస్తి, డిసెంబరు 8 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిటకిట లాడింది. ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబ డుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతు దోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుం జయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది. ఆలయాధికారులు అందించిన సమాచారం మేరకు సోమవారం సుమారు పాతికవేల మంది స్వామి అమ్మవార్లను దర్శించుకోగా రాహుకాల సమయంలో సుమారు 5వేల మంది భక్తులు పూజలు జరిపించుకున్నట్లు సమాచారం. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకల్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది. గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్య ధారణ కార్యక్రమూలు నిర్వహించారు.

### మృత్యుంజయునికి షోడషాభిషేకాలు

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయ స్వామికి సోమవారం ప్రత్యేకాభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పచ్చ కర్పూరంతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం పలు రకాల సుగంధ పరిమళపుష్పాలు, గజమాలలు, వెండి నాగాభరణలతో శోభాయ మానంగా అలంకరించి ధూప, దీపనైవేద్యాలను మహా మంగళ హారతులిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులందరికీ తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## నేలపాడులో సిఆర్‌డిఏ అడిషనల్ కమిషనర్ పర్యటన


విజయవాడ, డిసెంబరు 8 ప్రభాతవార్త ప్రతినిధి: రైతుల సమస్యలు, సూచనలు తీసుకునే క్రమంలో రాజధాని అమరావతి పరిధిలోని నేలపాడులో సీఆర్డీఏ అడిషనల్ కమిషనర్ ఏ.భార్గవ తేజ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.ఎస్.భాగ్యరేఖ పర్యటించారు. సోమవారం వారు ఈ గ్రామంలో పలు అంశాలను పరిశీలించారు. రాజధాని రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్, మున్సిపల్ శాఖా పి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్‌తో త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసింది. త్రిసభ్య కమిటీ రైతుల సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించి గ్రామకంఠాల సమస్యను నెలరోజుల్లో పరిష్కరిస్తామని చెప్పింది. నేపథ్యంలో అధికారులు గ్రామకంఠాలను పరిశీలించారు. గ్రామకంఠాల సమస్యల గురించి రైతులు, స్థానికులు అడిషనల్ కమిషనర్‌కు వివరించారు. ఈ సందర్భంగా రైతులు పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకుని వెళ్ళారు.

## సావిత్రి బాయిపూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలి

విజయవాడ, డిసెంబరు 8 ప్రభాతవార్త ప్రతినిధి: సావిత్రి భాయిపూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఉపాధ్యాయుల టీచర్స్ అసోసియేషన్ కోరింది. ఈ మేరకు అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె ప్రకాష్‌రావు, ఎంజి మెహిది ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. దేశంలోనే తొలిసారిగా 1848లో బాలికల పాఠశాలను సావిత్రిభాయి ప్రారంభించారని తెలిపారు. ఆమె జయంతి జనవరి 3వ తేదిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా అధికారికంగా ప్రకటించిందని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఆమె జయంతిని జరపడంతో పాటు మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రిని కోరారు.

# పంట వ్యర్థాలను కాల్చకుండా, పొలాల్లోనే కలియదున్నటం మేలు

## వ్యవసాయ సంచాలకులు మనజీర్ జిలాని సమూన్



సచివాలయం, డిసెంబర్ 8 ప్రభాత వార్త: పంట వ్యర్థాలను కాల్చకుండా, పొలాల్లోనే కలియదున్నటం మేలని వ్యవసాయ సంచాలకులు డాక్టర్ మనజీర్ జిలాని సమూన్ తెలిపారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ వరిపంటలో కోతలు ముమ్మరంగా జరుగుతున్నాయని, ఇప్పటికే కోతలు పూర్తయిన చోట కొందరు రైతులు రబీ పంట సాగు కోసం వరి కొయ్యలను, దుబ్బలను కాల్చే పనుల్లో నిమగ్నమై ఉన్నారని, దీనివల్ల వచ్చే పొగతో పర్యావరణానికి నష్టం కాలుష్యం పెరగటమే కాకుండా పంట పొలాలకు అంతకు మించి నష్టంజరుగుతుందని శాస్త్రవేత్తలు తెలియజేశాయరన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక సూచన మేరకు గ్రామస్థాయి సచివాలయ రైతు సేవా కేంద్రం సిబ్బందిచే రైతులకు పంట వ్యర్థాలను తగుల పెట్టవద్దు భూసారానికి, పర్యావరణానికి హాని తలపెట్టవద్దనే అంశంతో అవగాహన పెంచేలా ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. కాల్చడం వల్ల నేలకు పర్యావరణానికి పౌరసమాజానికి కలిగే నష్టాలను తెలియజేస్తూ... పోషకాలు నశిస్తాయని, భూమిలోని సేంద్రీయ కర్బనం తగ్గుతుంది. సూక్ష్మ జీవులు నశిస్తాయి, తేమను నిలుపుకునే శక్తి తగ్గుతుంది. నేలల్లో ఆమ్ల గుణం పెరుగుతుంది. పర్యావరణ కాలుష్యం పెరిగి ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని తెలిపారు. వీటికి భిన్నంగా వ్యర్థాలను నేలలోనే కలియబెట్టడం వల్ల కలిగే లాభాలను తెలియజేస్తూ పైరు ఎదుగుదలకు దోహదపడే అన్ని రకాల పోషకాలు భూమిలో కలిసి భూసారం పెరుగుతుందని, నేలలోని కార్బన్ శాతం పెరిగి తదుపరి పంటల దిగుబడులు పెరుగుతాయని తెలిపారు.

9-12P g7exHMNWJQE 11_9-12P g7exHMNWJQE.qxd 09/Dec/25 12:54 AM Page 1





# ప్రజలన్నా, దేవుడు అన్నా జగన్‌కు భయం లేదు

### తిరుమలలో మాఫియా రాజ్యం నడిపారని మంత్రి రామానాయుడు ఆరోపణలు

పాలకొల్లు, డిసెంబరు 8 ప్రభాతవార్త: పవిత్ర తిరుమలలో మాఫియా రాజ్యం నడిపిన వ్యక్తి జగన్ అని రాష్ట్ర జలవనుర్ల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ఆరోపించారు. పాలకొల్లులో మీడియాతో మాట్లాడుతూ పరకామణిలో చోరీని చిన్న దొంగతనమని జగన్ మాట్లాడటం భక్తుల నమ్మకాన్ని అవమానించడమేనన్నారు. పరకామణిలో 75 వేలు చిన్నపాటి చోరీకే శిక్ష వేస్తారా అని జగన్ ప్రశ్నిస్తున్నాడని, దేవుడు హుండీ సొమ్ము చిన్నదవుతుందా అని మంత్రి ప్రశ్నించారు. పరకామణిలో చిన్న చోరీ అనడం గజదొంగ, ఇంకో దొంగను సపోర్టు చేసినట్టుగా ఉందన్నారు. దేవుడు హుండీ దొంగతనాన్ని కూడా జగన్ సమర్థించడం సిగ్గుచేటన్నారు. 16చార్జిషీట్లలో ఎ1గా ఉన్న వ్యక్తి, రాష్ట్రంలో స్వేచ్ఛగా తిరుగుతుంటే 75 వేలు చోరీ చిన్నదిగా కనిపిస్తుంది కాబోలన్నారు. జగన్‌కు ప్రజలన్నా, దేవుడు అన్నా భయం లేదన్నారు. దొంగ చేతికి అధికారం ఇస్తే ఏమవుతుందో జగన్ పాలనే నిదర్శనమన్నారు. జగన్‌కు ప్రజల మీద కన్నా, నేరగాళ్ళు, దోపిడీదారులు, బెట్టింగ్ మాఫియా, లిక్కర్ మాఫియా మీదే ప్రేమ ఎక్కువన్నారు. ప్రతిపక్ష హోదా కూడా లేకుండా, ప్రజలు తీర్పిచ్చినా జగన్ వైఖరిలో మార్పు కనిపించడం లేదన్నారు. వైసీపీ బ్రతుకంతా అబద్ధాలు, అసత్య లేనన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని ఇరవై ముప్పై ఏళ్లు వెనక్కి తీసుకెళ్లి రాష్ట్రాన్ని ఆర్థికంగా విచ్ఛిన్నం చేశాడన్నారు.

# ఢిల్లీ విమానాశ్రయంలో రూ.4.8 కోట్ల విదేశీ గంజాయి జప్తు

హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త: ఢిల్లీలో ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆదివారం రాత్రి బ్యాంకాక్ నుంచి ఢిల్లీ వచ్చిన ఒక ప్రయాణీకుడి వద్ద నుంచి 4.08 కిలోల విదేశీ గంజాయిని కస్టమ్స్ అధికారులు జప్తు చేశారు. సదరు ప్రయాణీకుడి లగేజిని తనిఖీ చేస్తుండగా ఒక బ్యాగుపై అనుమానం వచ్చిన కస్టమ్స్ అధికారులకు దానిని స్కానింగ్ చేయగా విదేశీ గంజాయి ప్యాకెట్లు చక్కగా ప్యాక్ చేసి వుండడం కనిపించింది. చిన్నపాటి సంచుల్లో దీనిని ప్యాక్ చేసి వుండగా పట్టుకున్నారు. దీని విలువ 4.8 కోట్ల రూపాయలుగా కస్టమ్స్ అధికారులు తెలిపారు. పట్టు బడ్డ ప్రయాణీకుడు భారత్‌కు చెందిన వాడుగా తేలింది. అతనిపై ఎన్‌డిపిఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి, రిమాండుకు తరలించారు. దేశంలోని అంతర్జాతీయ విమానాశ్రయాలలో విదేశీ గంజాయి పట్టుబడడం ఇటీవల కాలంలో ఎక్కువయ్యింది. శంషాబాద్, ముంబాయి, బెంగళూరు, చెన్నై అంత ర్జాతీయ విమానాశ్రయాలలో పదుల కిలోల విదేశీ గంజాయి పట్టుబడగా పదుల సంఖ్యలో స్మగ్లర్లు అరెస్టయ్యారు. ఇందులో కొందరు విదేశీయులు కూడా ఉన్నారు.

# సికింద్రాబాద్‌లో యువతి హత్య

### పెళ్లికి నిరాకరించిందని కత్తితో పొడిచి చంపిన బావ



పవిత్ర (ఫైల్)

హైదరాబాద్ (సికిందరాబాద్), డిసెంబరు 8, ప్రభాతవార్త: పెళ్లికి నిరాకరి స్తుందన్న కోపంతో ఓ యువకుడు.. యువతిని తల్లి ముందే దారుణంగా కత్తితో పొడిచి చంపాడు. ఈ సంఘటన వారాసిగూడ పోలీస స్టేషన్ పరిధి లోని బాపూజీనగర్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇంటర్ మీడియట్ పూర్తిచేసిన పవిత్ర (19) ఇంట్లోనే ఉంటోంది. వరుసకు బావ అయిన రహమత్‌నగర్‌లో నివాసం ఉండే ఉమాశంకర్(25) టైల్స్ పని చేసేవాడు. కాగా తరచుగా బాపూజీనగర్‌లోని పవిత్ర ఇంటికి వచ్చి ఆమె తనను వివాహం చేసుకోవాలని ఒత్తిడి తెచ్చాడు. అతని ప్రవర్తన నచ్చని కారణంగా పెళ్లి చేయడానికి పవిత్రకు, ఆమె తల్లితండ్రులకు ఇష్టం లేదు. సోమవారం కూడా పవిత్ర తల్లిముందే తనను వివాహం చేసుకోవాలని ఒత్తిడి తెచ్చాడు. అంగీకరించకపోవడంతో తనవెంట తెచ్చుకున్న కత్తితో పవిత్ర మెడపైన తీవ్రంగా పొడిచి హత్యచేసి పారిపోయాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

# పిహెచ్‌సి స్థాయిలోనే స్క్రబ్ టైఫస్ నిర్ధారణ పరీక్షలు

**● 9 మరణాలు అనుమానిత కేసులు మాత్రమే ● లోతైన పరీక్షల కోసం జీనోమ్ స్వీకెన్సీ చేయిస్తాం ● ప్రభావిత ప్రాంతాలకు ఆర్ఆర్ టీములు పంపుతున్నాం ● రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ స్పష్టీకరణ**



విజయవాడ, డిసెంబరు 8 ప్రభాతవార్త ప్రతినిధి: స్క్రబ్ టైఫస్ జ్వరాల నిర్ధారణ పరీక్షల నమూనాలను జ్వర పీడితుల్లో అవసరమైన వారి నుంచి పీహెచ్ సీల స్థాయిలోనూ సేకరిస్తున్నట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ వెల్లడించారు. స్క్రబ్ టైఫస్ జ్వరాలు సాధారణమైన వాటిల్లో ఒకటని తెలిపారు. స్క్రబ్ టైఫస్ వల్లే మరణాలు జరిగినట్లు ఇప్పటివరకు నిర్ధారణ జరగలేదని స్పష్టంచేశారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 1,566 స్క్రబ్ టైఫస్ జ్వరాల కేసులు (పాజిటివ్) నమోదైనట్లు తెలిపారు. ఈ జ్వరం వచ్చి మరణించిన వారిలో తొమ్మిది మంది ఉన్నా, ఇవి దేనివల్ల జరిగాయన్న దానిపై పరిశోధన జరగాల్సి ఉందని వెల్లడించారు. ఇందుకు కనీసం రెండు నెలల నుంచి మూడు నెలల వరకు సమయం పట్టే అవకాశం ఉందని సూత్రప్రాయంగా తెలిపారు. బాధితుల నుంచి సేకరించిన నమూనాలను జీనోమ్ స్వీకెన్సీ (గుంటూరు, తిరుపతి) ద్వారా పరీక్ష చేయించేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో కంటే రాష్ట్రంలో స్క్రబ్ టైఫస్ పాజిటివ్ కేసులు తక్కువగా ఉన్నాయన్నారు. పరీక్షలు విస్తృతంగా చేస్తున్నందువల్లే ఇవి ఎక్కువగా బయటపడుతున్నాయని చెప్పారు. గత మూడేళ్లలో నమోదైన కేసులు పరిశీలించినప్పుడు ఈ సారి అసాధారణ పరిస్థితులు కనిపించలేదన్నారు. అధికారికంగా మరణాలు జరగలేదని తెలిపారు.

### ఆర్.ఆర్.టీంల ద్వారా లోతైన పరిశీలన!

మంగళగిరిలోని వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయంలో సోమవారం సాయంత్రం వైద్య నిపుణులు, ఉన్నతాధికారులతో కలిసి ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో కమిషనర్ వీరపాండియన్ మాట్లాడారు. బోధనాసుపత్రుల్లో ఉండే ర్యాపిడ్ రెస్పాన్స్ టీం (ఆర్ఆర్)లు అధిక కేసులు లేదా అసాధారణ మరణాలు సంభవించినచోట పరిశోధన (ఎపిడెమీయలాజికల్ ఇన్వెస్టిగేషన్) చేస్తాయని తెలిపారు. ఈ క్రమంలోనే స్క్రబ్ టైఫస్ బారినపడిన వారి కేసుల వివరాలు, నివాస పరిసరాల ప్రాంతాలను సైతం ఆర్ఆర్టీ టీమ్లు పరిశీలించి ప్రభుత్వానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియచేయనున్నాయని వెల్లడించారు. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో ఆర్ ఆర్ టీంలు ఉన్నాయని తెలిపారు. అన్ని బోధనాసుత్రుల్లో స్క్రబ్ టైఫస్ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నామన్నారు. వీటితోపాటు హిందూపురం, టెక్కలి, పాడేరు, తెనాలి జిల్లా ఆసుపత్రుల్లోనూ ఈ పరీక్షలు జరుగుతున్నాయని తెలిపారు. దిగువ స్థాయి ఆసుపత్రుల నుంచి వచ్చే నమూనాలను ఈ ల్యాబ్‌లో పరీక్షిస్తున్నారని తెలిపారు. అధిక కేసులు నమోదైన ప్రాంతాలను గుర్తించి వ్యవసాయ, పంచాయతీరాజ్, ఇతర శాఖలతో కలిపి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు.

### శరీర భాగంపై నల్లటి మచ్చ కనిపించి... జ్వరం వస్తే జాగ్రత్తపడాలి"

కీటకం కుట్టిన శరీర భాగంపై నల్లటి మచ్చ దద్దురుతో వస్తుంది. ఈ మచ్చ స్క్రబ్ టైఫస్ సంకేతం. దీనికి అనుగుణంగా వైద్యులు రోగుల ఇతర అనారోగ్య వివరాలు పరిగణనలోకి తీసుకుని వైద్యం అందిస్తారు. అవసరమైన రక్త నమూనాలు సేకరించి, పరీక్షలు కూడా చేయిస్తారు. ముఖ్యంగా ఎలీశా పరీక్ష చేయించి, స్క్రబ్ టైఫస్‌అవగాహనకు వస్తారు. గుంటూరు జీజీహెచ్‌లో గడిచిన 38 రోజుల్లో 26 స్క్రబ్ టైఫస్ కేసులు వచ్చాయి. ఇందులో ముగ్గురు ఐసీయూలో ఉన్నారు. ఇతర దీర్ఘకాల వ్యాధులు ఉండి, చనిపోయిన వారిలో న్యూరాలజికల్ సమస్యలు కూడా కనిపించాయి. ఇక్కడికి రాకముందు. సరైన వైద్యాన్ని పొంద కుండా విషమించిన పరిస్థితుల్లో రావడం, ఉన్నత చికిత్సకు శరీరం సహకరించక ప్రాణాలు విడుస్తున్నారు. దీర్ఘకాల వ్యాధులు లేనివారు వెంటనే నాలుగైదురోజుల్లో కోలుకున్నారని గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వీ వెల్లడించారు. "మా వద్దకు ఎన్టీఆర్, బాపట్ల, కృష్ణా, ప్రకాశం, పల్నాడు జిల్లాల నుంచి కేసులు వచ్చాయి. పల్నాడు, బాపట్ల జిల్లాలకు ఆర్ఆర్ టీంలు పంపాం. రొటీన్‌గా రోగులకు ఇచ్చే డాక్సిసైక్లిన్, అజిత్రోమైసిన్ మాత్రలతో స్క్రబ్ టైఫస్ బాధితులు పూర్తిగా కోలుకుంటున్నారు బాధితుల నుంచి సేకరించిన రక్త నమూనాల్లో స్క్రబ్ టైఫస్‌వచ్చిందా? లేదా అన్న దాని గురించి ఎలిశా టెస్టు ద్వారా 24 గంటల్లో తెలిసిపోతుందని డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డాక్టర్ పద్మావతి, అదనపు సంచాలకులు డాక్టర్ సుబ్రహ్మణ్యేశ్వరి, జాయింటు డైరెక్టర్ మల్లీశ్వరి వెల్లడించారు. ఇన్ఫెక్షియస్ డీసీజెస్ వైద్య నిపుణులు డాక్టర్ కల్యాణచక్రవర్తి మాట్లాడుతూ మరణాలు స్క్రబ్ టైఫస్ ద్వారానే జరిగినట్లు నిర్ధారించాలంటే సదరు వ్యక్తుల నుంచి సేకరించిన రక్త నమూనాలను జీనోమ్ స్వీకెన్సీ ద్వారానే నిర్ధారించాల్సి ఉందన్నారు. భవిష్యత్తు అవసరాలకు ఇది చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత సమాచారంతో 9 మరణాలు స్క్రబ్ టైఫస్ ద్వారా జరిగిందని చెప్పలేమన్నారు. విలేకర్ల సమావేశంలో డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ రఘునందన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### కర్ణాటక, తమిళనాడుల్లో కేసులు అత్యధికం!

కర్ణాటకలో 2024లో 1,689, తమిళనాడులో 6,925, తెలంగాణాలో 195 రాగా ఏపీలో 1,613 కేసులు వచ్చాయి. 2025లో ఇప్పటివరకు కర్ణాటకలో 1,870, తమిళనాడులో 7,308, తెలంగాణాలో 309, ఏపీలో ఇప్పటివరకు 1,566 చొప్పున కేసులు వచ్చాయని కమీషనర్ వీరపాండియన్ వివరించారు.





# నెల్లూరు జిల్లాలో విభజనను వ్యతిరేకిస్తూ కలెక్టరేట్ ముట్టడి

నెల్లూరు కలెక్టరేట్, డిసెంబరు 8 ప్రభాతవార్త: సోమవారం నెల్లూరు జిల్లాలో విభజనను వ్యతిరేకిస్తూ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో నెల్లూరు నుండి మండలాల విభజనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు జవాబు చెప్పాలని బిజెపి నేత మిడతల రమేష్ డిమాండ్ చేశారు. కండలేరు జలాశయం విభజన మూలంగా జలవివాదాలు నెలకొంటాయి. కరువు సమయంలో నెల్లూరు జిల్లాలో పొదలకూరు మనుబోలు ఆయ కట్టుదారులు నీటి సమస్యను ఎదుర్కొంటారు.

తిరుపతి నెల్లూరు అధికారుల మధ్య జలవివాదాలు ఏర్పడతాయని రమేష్ తెలిపారు. కండలేరు ముంపు నిరుద్యోగుల ఉద్యోగాల సమస్య జటిలమవుతుందని కలవాయి నుండి నెల్లూరు 60 కిలోమీటర్లు తిరుపతికి 140 కిలో మీటర్లు దూరంలో ఉన్నందున ప్రజలు ప్రయాణ భారాన్ని ఎదుర్కొంటారని వివరించారు. 1882 బ్రిటిష్ కాలం నుండి రాపూర్ అటవీ క్షేత్రం కలువాయి మండలాలు ఒకే డివిజన్లో ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యంత నాణ్యత కలిగిన ఎర్రచందనం నెల్లూరు జిల్లా రాపూర్‌లో మాత్రమే ఉన్నందున ప్రపంచంలోనే నెల్లూరుకు గుర్తింపు ఉందని మిడతల రమేష్ వివరించారు. 44 లక్షల సంవత్సరాల నుండి పెనుశీల లక్ష్మినరసింహస్వామి ఆలయం నెల్లూరు జిల్లాలోనే ఉందని. వీటిని దూరం చేసుకునేందుకు నెల్లూరు జిల్లా ప్రజల సిద్ధంగా లేరని పేర్కొన్నారు. ఎందుకు విభజన చేస్తున్నారో ఎవరి కోసం చేస్తున్నారో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నెల్లూరు ప్రజలకు జవాబు చెప్పాలని రమేష్ డిమాండ్ చేశారు. చేనేత ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ బుధవరపు బాలాజీ మాట్లాడుతూ నెల్లూరు జిల్లా ప్రజలకు అన్యాయం జరుగుతుంటే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎందుకు మౌనంగా ఉన్నారు అని ప్రశ్నించారు. ఇద్దరు ముగ్గురు వ్యక్తుల కోసం నెల్లూరు నుండి రాపూరు కలువయి సైదాపురం వేరు చేయడం బ్రిటిష్ పాలన కంటే దుర్మార్గంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు కందికట్ల రాజేశ్వరి, బైరి శ్రీనివాస్, నరాల సుబ్బారెడ్డి, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్ష ఉపాధ్యక్షులు సమాధి శ్రీనివాసులు, సోమ అనురాధ, బీసీవై పార్టీ నేతలు హజరత్ యాదవ్, సోమ గోపాల్, మనోహర్ హింద్, ఆనందు, నరేష్, చింత గింజల సుబ్రమణ్యం, పూల ప్రశాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాలివుడ్ దర్శకుడు విక్రమ్‌భట్ దంపతుల అరెస్టు



జైపూర్, డిసెంబరు 8: ప్రముఖ బాలీవుడ్ ఫిల్మ్‌మేకర్ విక్రమ్ భట్, ఆయన భార్య శ్వేతాంబరి భట్‌ను రాజస్థాన్ పోలీసులు అరెస్ట్ చేశారు. సుమారు రూ. 30 కోట్ల మోసం కేసుకు సంబంధించి వారిని అదుపులోకి తీసుకున్నారు. ఉదయ్‌పూర్‌కు చెందిన ఇందిరా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ యజమాని డాక్టర్ అజయ్ ముర్డియా చేసిన ఫిర్యాదు మేరకు ఈ చర్యలు తీసుకున్నారు. విక్రమ్ భట్ దంపతులను కస్టడీలోకి తీసుకున్న పోలీసులు, వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ట్రాన్సిట్ రిమాండ్ పొందిన తర్వాత వారిని ఉదయ్‌పూర్‌కు తరలించారు. ఈ కేసులో ఆరుగురు నిందితులకు పోలీసులు గతంలోనే నోటీసులు జారీ చేసారు. డాక్టర్ అజయ్ ముర్డియా దివంగత భార్య జీవితంపై బయోపిక్ తీస్తామని విక్రమ్ భట్, ఆయన బృందం నమ్మించారని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఈ సినిమా ద్వారా రూ. 200 కోట్ల లాభాలు వస్తాయని చెప్పి, తన నుంచి రూ. 30 కోట్లు తీసుకుని మోసం చేశారని అజయ్ ముర్డియా ఆరోపించారు. ఈ మేరకు ఉదయ్ పూర్‌లోని భూపాల్‌పురా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఆరోపణలపై విక్రమ్ భట్ స్పందించారు. మీడి యాతో మాట్లాడుతూ, తనపై నమోదైన ఎఫ్ఐఆర్ తప్పుదారి పట్టించేలా ఉందని, అందులోని ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని కొట్టిపారేశారు. పోలీసులను నమ్మించడానికి నకిలీ పత్రాలు సృష్టించి ఉండవచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. విరాట్ అనే సినిమాను డాక్టర్ అజయ్ ముర్డియానే మధ్యలో ఆపేశారని, టెక్నీషియన్లకు ఇంకా రూ.250 కోట్లు చెల్లించాల్సి ఉందని విక్రమ్ ఆరోపించారు. ఆ బకాయిలు ఎగ్గొట్టేందుకే ఈ ఎఫ్ఐఆర్ నమోదు చేయించారని ఆయన అన్నారు. తాను విచారణకు పూర్తిగా సహకరిస్తానని, తన వద్ద ఉన్న అన్ని ఆధారాలను పోలీసులకు చూపిస్తానని, అప్పుడు నిజానిజాలు బయట పడతాయని విక్రమ్ భట్ తెలిపారు

# తెలంగాణలో అనూహ్యంగా పడిపోయిన ఉష్ణోగ్రతలు

### 12 జిల్లాల్లో సింగిల్ డిజిట్‌కు దిగజారిన వైనం

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణలో చలి తీవ్రత మరింత పెరిగింది. ఒక్కరోజులోనే అనూహ్యంగా పలు జిల్లాలలో నాలుగు డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు పడిపోయాయి. 12 జిల్లాలలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవడంతో పాటు సింగిల్ డిజిట్‌కు పడిపోయాయి. సంగా ఒడ్డిలో అత్యల్పంగా 7.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా వికారాబాద్‌లో 7.8, ఆదిలాబాద్ లో 7.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. జోగుళాంబ గద్వాల్ జిల్లాలోనే అత్యధికంగా 14.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యింది. వచ్చే వారం రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింతగా పడిపోయే అవకాశం వుందని వా తావరణ శాఖ అ ధికారులు తెలిపారు. రాష్ట్రంలో చలి పులి వణికిస్తోంది. శనివారంతో పోలిస్తే ఆదివారం రాత్రి, సోమవారం ఉదయం 12 జిల్లాలలో ఉష్ణోగ్రతలు మరింత తగ్గాయి. ఉత్తరాది రాష్ట్రాల నుంచి చలిగాలుల తీవ్రత పెరగడంతో పాటు హిమాలయాల నుంచి శీతలగాలుల ప్రభావం కారణంగా తెలంగాణలో చలి తీవ్రత పెరిగిందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. చలి తీవ్రత పెరగడం వల్ల చాలాచోట్ల ప్రజలు చలి మంటలను ఆశ్రయించాల్సి వస్తోంది. గ్రామీణ ప్రాంతాలలో చలి ప్రభావం ఎక్కువగా వుంది. ఇదే సమయంలో పొగమంచు రహదారులను కమ్మేస్తుండడంతో వాహనదారులు రహదారులపై వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఆదివారం రాత్రి ఆయా జిల్లాలలో నమోదైన ఉష్ణోగ్రతల వివరాలు ఇలావున్నాయి. సంగారెడ్డిలలో శని వారం రాత్రి 11.1 డిగ్రీలుగా వున్న ఉష్ణోగ్రత ఆదివారం రాత్రి ఒక్కసారిగా 3.9 డిగ్రీలు తగ్గి 7.2 డిగ్రీలకు పడిపోయింది. వికారాబాద్‌లో శనివారం రాత్రి 11.8 డిగ్రీల ఉష్ణోగ్రత వుండగా ఆదివారం రాత్రి నాలుగు డిగ్రీలు తగ్గి 7.8 డిగ్రీలకు పడిపోయింది. ఆదిలాబాద్‌లో శనివారం రాత్రి ఎని మిది డిగ్రీల ఉష్ణోగ్రత వుండగా ఆదివారం రాత్రి 7.9 డిగ్రీలుగా వుంది. కామారెడ్డిలో శనివారం రాత్రి 11.2 డిగ్రీల ఉష్ణోగ్రత వుండగా ఆదివారం రాత్రి మూడు డిగ్రీలు తగ్గి 8.2 డిగ్రీలుగా వుంది. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 9.1 డిగ్రీల నుంచి 8.2 డిగ్రీలకు, మెదక్‌లో 11.5 డిగ్రీల నుంచి 8.5 డిగ్రీలకు, నిజామాబాద్‌లో 11.3 నుంచి 8.4 డిగ్రీలకు, రంగారెడ్డి జిల్లాలో 12.2 డిగ్రీల నుంచి 8.4 డిగ్రీలకు, సిద్దిపేటలో 11.3 డిగ్రీల నుంచి 8.9 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పడిపోయాయి. నిర్మల్‌లో 10.5 డిగ్రీల నుంచి 9 డిగ్రీలకు, సిరిసిల్లాలో 10.9 డిగ్రీల నుంచి 9.2 డిగ్రీలకు, జగిత్యాలలో 11.4 డిగ్రీల నుంచి 9.9 డిగ్రీలకు, పెద్దపల్లిలో 11.8 డిగ్రీల నుంచి 10.1 డిగ్రీలకు, మేడ్చల్ 12.9 డిగ్రీల నుంచి 10.2 డి గ్రీలకు, భూపాల పల్లిలో 12.1 డిగ్రీల నుంచి 10.3 డిగ్రీలకు, భువనగిరిలో 13.2 డిగ్రీల నుంచి 10.4 డిగ్రీలకు, మంచిర్యాలలో 11.4 డిగ్రీల నుంచి 10.4 డిగ్రీలకు, కరీంనగర్ 12.2 డిగ్రీల నుంచి 10.4 డిగ్రీలకు, ములుగులో 12 డిగ్రీల నుంచి 10.5 డిగ్రీలకు, జనగాంలో 12.4 డిగ్రీల నుంచి 10.7 డిగ్రీలకు, హనుమకొండలో 12.1 డిగ్రీల నుంచి 11.2 డిగ్రీలకు, మహబూబ్‌నగర్‌లో 15.2 డిగ్రీల నుంచి 11.4 డిగ్రీలకు, వరంగల్‌లో 12.5 డిగ్రీల నుంచి 11.7 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పడిపోయాయి.నారాయణ్‌పేట్‌లో 14.3 డిగ్రీల నుంచి 11.8 డిగ్రీలకు, మహబూబాబాద్‌లో 13.1 డిగ్రీల నుంచి 11.8 డిగ్రీలుగా నమోదైంది.

# 'ఫీనిక్స్' పక్షి స్ఫూర్తితోనే 'తెలంగాణ రైజింగ్'కు శ్రీకారం





### ప్రతి అడుగు, ఆలోచన భావితరాల కోసమే.. ఫ్యూచర్ సిటీలో ఎఐ యూనివర్సిటీ

### గ్లోబల్ సమ్మిట్‌లో మంత్రి శ్రీధర్‌బాబు ప్రసంగం

హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త: 'ఫీనిక్స్' పక్షిస్ఫూర్తితోనే 'తెలంగాణ రైజింగ్'కు శ్రీకారం చుడతామని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చేలా దార్శనికతతో కూడిన అడుగులు వేస్తామన్నారు. 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2047 ప్రారంభోత్స వంలో మంత్రి శ్రీధర్ బాబు భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా... దానిని మనం నిర్మించాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. మేం వేసే ప్రతి అడుగు... చేసే ఆలోచన భావితరాల ఆశయాలు, అవసరాలకు అనుగుణంగా 'రేపటి తెలంగాణ' కోసమేనిని వివరించారు.

'ఫీనిక్స్' పక్షి స్ఫూర్తితో ఇన్నోవేషన్, హ్యూమన్ క్యాపిటల్, సస్టైనబులిటీ, గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ డెస్టినేషన్‌గా తెలంగాణను మార్చాలనే లక్ష్యంతోనే "తెలంగాణ రైజింగ్"కు శ్రీకారం చుట్టామన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఎదురవుతున్న ఎకనామిక్ రీ అలైన్‌మెంట్స్, టెక్నలాజికల్ డిస్రప్షన్, క్లైమేట్ అన్‌సెర్టెనిటీ లాంటి సవాళ్లను అవకాశాలుగా మార్చుకొని 2047 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చేందుకు దార్శనికతతో కూడిన అడుగులు వేస్తున్నామన్నారు.

ఈ ప్రయాణంలో తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో తమ ప్రభుత్వం వేసిన తొలి అడుగు "తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025" అన్నారు. భౌగోళిక విస్తీర్ణం, జనాభాలో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ చిన్నదే అయినప్పటికీ దేశ జీడీపీలో మాత్రం 5 శాతం వాటాను కలిగి ఉందన్నారు. 2024-25లో రాష్ట్ర జీఎస్డీపీ వృద్ధి రేటు 10.1 శాతం కాగా, జాతీయ సగటు 9.9 శాతంగా నమోదు అయ్యిందన్నారు. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.3.79 లక్షలు, జాతీయ సగటు కంటే 1.8 రెట్లు ఎక్కువ అని వివరించారు.

రాష్ట్ర ఇండస్ట్రియల్, మాన్యుఫ్యాక్చరింగ్ ఎకానమీ వృద్ధి రేటు 7.6 శాతం కాగా, జాతీయ సగటు 6.6 శాతం మాత్రమే అన్నారు. రాష్ట్ర సేవల రంగం వృద్ధి రేటు 11.9 శాతంగా కాగా, అదే జాతీయ సగటు 10.7 శాతంగా ఉందన్నారు. రాష్ట్ర ఇండస్ట్రియల్ జీఎస్ వీఏ 12.6 శాతం వృద్ధి రేటుతో రూ.2.46 లక్షల కోట్ల నుంచి రూ.2.77 లక్షల కోట్లకు పెరిగిందన్నారు. మాన్యు ఫ్యాక్చరింగ్, కన్ స్ట్రక్షన్, మైనింగ్, క్వారీయింగ్, ఎలెక్ట్రిసిటీ, గ్యాస్, వాటర్, ఇతర యుటిలిటీస్ లాంటి ఇండస్ట్రియల్ సబ్ సెక్టార్లలోనూ తెలంగాణ వృద్ధి రేటు జాతీయ సగటు కంటే ఎక్కువగా నమోదు కావడం తమ ప్రభుత్వ పనితీరుకు నిలువెత్తు నిదర్శనమన్నారు. దేశంలోనే తొలి ఏఐ పవర్డ్ విలేజ్‌గా మారిన మంథని నియోజకవర్గంలోని ఒక మారుమూల గ్రామం "రేపటి తెలంగాణ"కు మార్గదర్శిగా నిలిచిందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

భారత్ ఫ్యూచర్ సిటీ, తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్, ఏఐ ఆధారిత తెలంగాణ డేటా ఎక్స్ఛేంజ్, ఏఐ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీ, అడ్వాన్స్డ్ ఐటీఐలు, ఏఐ ఆధారిత అకడమిక్ కరిక్యులం, యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్, లైఫ్ సైన్సెస్ హబ్ "వన్ బయో", సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ఇన్ క్వాంటం టెక్నాలజీ లాంటి విప్లవాత్మక అడుగులు ప్రపంచపటంలో "తెలంగాణ"ను ప్రత్యేకంగా నిలుపుతాయన్నారు. రేపటి కోసం, భవిష్యత్ తరాలకు భరోసాగా తెలంగాణతో కలిసి భవిష్యత్తును నిర్మించేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలు, నిపుణులకు మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానం పలికారు.

ఆట

# సూపర్ కప్ ఛాంపియన్‌గా గోవా



**న్యూఢిల్లీ:** ఎఐఎఫ్‌ఎఫ్ సూపర్ కప్ ఛాంపియన్‌గా గోవా ఫుట్‌బాల్ జట్టు నిలిచింది. పెనాల్టీ షూటౌట్‌లో ఈస్ట్ బెంగాల్ ఎఫ్‌సిని 6-5 తేడాతో ఓడించి, ఎఫ్‌సి గోవా రికార్డు స్థాయిలో మూడోసారి ఎఐఎఫ్‌ఎఫ్ సూపర్ కప్ ఛాంపియన్‌గా అవతరించింది. రెండు జట్లు గోల్ చేయడంలో విఫలమవడంతో పెనాల్టీ షూటౌట్‌కు వెళ్లింది. సూపర్ కప్ ఫైనల్‌లో ఇలా జరగడం ఇదే మొదటిసారి. గోవా కెప్టెన్ బోర్జా హెర్రెరా, మొహమ్మద్ బాసిమ్ రషీద్ రెగ్యులేషన్ పెనాల్టీలలో తమ స్పాట్‌కిక్‌లను మిస్ చేసుకున్నారు. కెవిన్ సిబిల్లె, కెప్టెన్ సౌల్ క్రెస్పో, మిగ్యుల్ ఫెర్రీరా మరియు అన్వర్ అలీ తూర్పు బెంగాల్ తరపున తమ పెనాల్టీలను గోల్ చేయగా, జేవియర్ సివేరియో, డెజాన్ డ్రాజిక్, ముహమ్మద్ నెమిల్, డేవిడ్ టిమోర్ నీది గోవా తరపున గోల్ చేయడంతో మ్యాచ్ సడన్ డెత్‌కు చేరుకుంది. ఉదంత కుమామ్ మరియు సాహిల్ తవోరా ఆతిథ్య జట్టు తరపున తమ పెనాల్టీలను గోల్స్‌గా మార్చగా, తూర్పు బెంగాల్ తరపున హమీద్ అహదద్ గోల్స్ చేశారు, కానీ విష్ణు గోల్స్ చేయడంలో విఫలమయ్యాడు. తూర్పు బెంగాల్‌కు మొదటి అవకాశం 12వ ఆటలో వచ్చింది. మొదటి అర్ధభాగం చివరిలో మహేష్ కు మరో రెండు క్లోజ్ అవకాశాలు వచ్చాయి. 43వ ఆటలో బిపిన్ తో కలిసి రెండోసారి గోల్ చేశాడు. ఆయుష్ ఛెత్రి లాంగ్ రేంజ్ నుండి తన అదృష్టాన్ని ప్రయత్నించినా ఫలించలేదు. 49వ నిమిషంలో తైమూర్ డ్రాజిక్‌ను గోల్ గా మార్చింది. రెండోది ఆఫ్‌సైడ్‌గా మారింది. 81వ నిమిషంలో గౌర్స్ డిఫెండర్ పోల్ మోరెనో దాదాపు గోల్ చేశాడు. సివేరియో రీబౌండ్ నుండి చేసిన ప్రయత్నాన్ని 107వ నిమిషంలో గిల్ పాయింట్‌బ్లాంక్ రేంజ్‌లో సేవ్ చేశాడు. ఈస్ట్ బెంగాల్ గోల్ కీపర్ 114వ నిమిషంలో తైమూర్ హెడర్‌ను పట్టుకుని తన జట్టును పోటీలో నిలుపుకున్నాడు.

మహిళల ప్రపంచ కప్

# భారత్ ఘన విజయం




**న్యూఢిల్లీ:** ఎఫ్ఐహెచ్ జూనియర్ మహిళల ప్రపంచ కప్ 2025 ప్లేఆఫ్స్‌లో వేల్స్‌ను భారత్ ఓడించింది. సోమవారం శాంటియాగోలోని ఎస్టాడియో నేషనల్‌లోని సెంట్రో డిపోర్టివో డి హాకీ సెస్పెడ్‌లో జరిగిన టోర్నీలో భారత జూనియర్ మహిళల హాకీ జట్టు తన ప్లేఆఫ్‌లో వేల్స్‌పై 3-1 తేడాతో ఘన విజయం సాధించింది. దూకుడుగా ఆడిన భారత్, తొలి 30 సెకన్లలోనే పెనాల్టీ కార్నర్‌ను సంపాదించింది. గోల్‌ను నియంత్రించుకుని, లైన్ల మధ్య ఆడి రెగ్యులర్ ఓపెనింగ్స్‌ను సృష్టించింది. కానీ ప్రారంభంలోనే స్ట్రైక్ చేయలేకపోయింది. వేల్స్‌కు పెనాల్టీ స్ట్రోక్ ద్వారా ఆధిక్యంలోకి వెళ్లే అవకాశం లభించి గోల్ కీపర్ నిధి పదునైన సేవ్ చేసి స్కోర్‌లను సమం చేశాడు. సాక్షి రాణా రాణించడంతో, 14వ నిమిషంలో హినా బానో ట్యాప్‌ఇన్ ద్వారా తొలి క్వార్టర్ చివరిలో భారత్ ప్రతిష్టంభనను ఛేదించింది. రెండవ క్వార్టర్ వరకు ఒత్తిడి కొనసాగింది. సాక్షి ప్రారంభ ప్రయత్నం సునెలిటా టోప్పో (24)కు దగ్గరగా ముగిసింది. బ్రేక్ తర్వాత వెంటనే వెల్ష్ గోల్ కీపర్ షాట్‌ను పట్టుకోవడంలో విఫలమైన తర్వాత ఇషికా (31) రీబౌండ్‌ను గోల్‌గా మార్చడంతో ఆధిక్యం పెరిగింది. 52వ నిమిషంలో ఎలోయిస్ మోట్ ద్వారా వేల్స్ ఒక గోల్ చేసింది, కానీ భారత్ చివరి దశలను బాగా నిర్వహించి విజయాన్ని ఖాయం చేసింది.



ప్రపంచ కప్ ఫైనల్..

# సిమ్రాన్‌కు స్వర్ణం

**న్యూఢిల్లీ:** ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ కప్ ఫైనల్‌లో ఒలింపిక్ ఛాంపియన్‌ను ఓడించి సిమ్రాన్‌ప్రీత్ బ్రార్ స్వర్ణంతో మెరిసింది. ఖతార్‌లోని దోహాలో జరిగిన ప్రపంచ కప్ ఫైనల్ 2025లో 21 ఏళ్ల సిమ్రాన్‌ప్రీత్ కౌర్ బ్రార్ మహిళల 25 మీటర్ల స్పోర్ట్స్ పిస్టల్ విభాగంలో బంగారు పతకాన్ని గెలుచుకుంది. ఆమె 50 షాట్లలో 41 హిట్‌లతో పారిస్ ఒలింపిక్స్ ఛాంపియన్ దక్షిణ కొరియాకు చెందిన యాంగ్ జిఇన్ జూనియర్ ప్రపంచ రికార్డును కూడా సమం చేసింది. ఫైనల్‌లో, ఆమె తన తొలి మేజర్ సీనియర్ అంతర్జాతీయ బంగారు పతకాన్ని సాధించే మార్గంలో ఎయిర్ పిస్టల్‌లో పారిస్ ఒలింపిక్ ఛాంపియన్ యాంగ్ మరియు ఓహ్ యేజిన్‌లను అధిగమించింది. మరోవైపు, ఈ ఈవెంట్‌లో భారత్ తరపున పోటీ పడిన మరో ఫైనలిస్ట్ ఈషా సింగ్ 25 షాట్‌లలో 15 హిట్‌లతో 7వ స్థానానికి పరిమితమైంది. దీంతో ఐశ్వరీ ప్రతాప్ సింగ్ తోమర్ రజతం గెలుచుకుంది. ఇక ఈ సీజన్ ఫైనల్‌లో పురుషుల 50 మీటర్ల 3 పొజిషన్స్ ఈవెంట్‌లో రజత పతకంతో అనుభవజ్ఞురాలైన క్రీడాకారిణి ఐశ్వరీ తోమర్ భారత్‌కు మొట్టమొదటి, ఏకైక రైఫిల్ పతకాన్ని గెలుచుకుంది. అతను కొత్తగా ప్రవేశపెట్టిన 50 ఎం 3 పి ఫైనల్స్ ఫార్మాట్‌లో 413.3 స్కోర్‌చేశాడు. ఇంతలో, ఆసియా క్రీడల ఛాంపియన్ సిఫ్ట్‌కౌర్ సమ్రా మరోసారి నిరాశపరిచింది, మహిళల 50 మీటర్ల 3 పాయింట్‌లో 10వ స్థానంలో నిలిచి ఫైనల్‌కు చేరుకోలేకపోయింది.

డబ్ల్యూటిసి పాయింట్లలో..

# అగ్రస్థానంలో ఆస్ట్రేలియా

టీమిండియా ఔట్..?



**న్యూఢిల్లీ:** యాషెస్ సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో జరిగిన రెండో టెస్టులో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించడంతో ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటిసి) పాయింట్ల పట్టికలో పెను మార్పులు చోటుచేసుకుని భారత జట్టు ర్యాంకింగ్స్‌లో కిందకు పడిపోయింది. బ్రిస్బేన్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఇంగ్లాండ్‌ను ఎనిమిది వికెట్ల తేడాతో ఓడించి యాషెస్ సిరీస్‌లో 2-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఈ విజయంతో ఆస్ట్రేలియా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో అగ్రస్థానంలో కొనసాగుతుండగా, ఇంగ్లాండ్ ఏడో స్థానానికి పడిపోయింది. ఈ నిర్ణయాత్మక విజయం ప్రస్తుత డబ్ల్యూటిసి ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా అగ్రస్థానాన్ని మరింత పటిష్టం చేసింది. ఆస్ట్రేలియా 2025-27 డబ్ల్యూటిసి స్టాండింగ్స్‌లో 100 శాతం పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. వారి ఐదు మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించింది.

ఇంతలో, ఇంగ్లాండ్ ఈ ఓటమితో గణనీయమైన ఓటమిని చవిచూసింది, వారి మునుపటి ఆరవ స్థానం నుండి ఏడవ స్థానానికి పడిపోయింది. మరోపక్క ఆస్ట్రేలియా విజయంతో భారత జట్టుకు పాయింట్ల పట్టికలో భారీ నష్టం వాటిల్లింది. దాయాది దేశం పాకిస్తాన్ జట్టు తర్వాత భారత జట్టు ఏకంగా ఐదోస్థానానికి పడిపోయింది. ఈ సైకిల్‌లో భారత్ ఇప్పటివరకు 9 టెస్టులు ఆడగా, అందులో 4 గెలిచి, 4 ఓడిపోయింది. ఫలితంగా ర్యాంకింగ్స్‌లో వెనుకబడింది. ప్రస్తుత సమీకరణాలను బట్టి చూస్తే, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా జట్లు జూగిది ఫైనల్ చేరే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఆస్ట్రేలియా అద్భుతమైన ఫామ్‌లో ఉండగా, దక్షిణాఫ్రికా కూడా నిలకడగా రాణిస్తోంది. భారత్ ఫైనల్ రేసులో నిలవాలంటే రాబోయే టెస్టుల్లో అద్భుత ప్రదర్శన చేయాల్సి ఉంటుంది. స్వదేశంలో భారత్‌కు దారుణమైన ఓటమిని చవిచూసింది. గౌహతి టెస్ట్‌ను దక్షిణాఫ్రికా 408 పరుగుల తేడాతో గెలిచింది. రెండు మ్యాచుల టెస్ట్ సిరీస్‌లో భారత్‌ను వైట్‌వాష్ చేసింది. కోల్‌కతా టెస్ట్‌ను దక్షిణాఫ్రికా 30 పరుగుల తేడాతో గెలిచిన బావుమా నేతృత్వంలోని ప్రొటీస్ జట్టు గౌహతి టెస్టులో భారత్‌కు 549 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లో భారత్‌ను 140 పరుగులకు ఆలౌట్ చేసి 408 పరుగుల తేడాతో సిరీస్‌ను గెలిచింది. ఇది టెస్ట్ క్రికెట్‌లో, స్వదేశంలో పరుగుల పరంగా భారత్‌కు అతిపెద్ద ఓటమి. ఇక శ్రీలంక పాయింట్ల పట్టికలో మూడోస్థానంలో కొనసాగుతున్నది. డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి.

# మూడోసారి చైనాకు వరల్డ్ కప్ టైటిల్

**న్యూఢిల్లీ:** వరుసగా మూడోసారి ఐటీటీఎఫ్ మిక్స్‌డ్ టీమ్ ప్రపంచ కప్ టైటిల్-2025ను చైనా గెలుచుకుంది. అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ సమాఖ్య మిక్స్‌డ్ టీమ్ ప్రపంచ కప్‌లో చైనా 8-1 తేడాతో జపాన్‌ను ఓడించి వరుసగా మూడోసారి టైటిల్‌ను గెలుచుకుంది. అంతకుముందు జరిగిన సెమీఫైనల్లో దక్షిణ కొరియా, జర్మనీలను ఓడించిన తర్వాత చైనా, జపాన్ తుది పోరుకు సిద్ధమైంది. బెస్ట్‌ఆఫ్ 15 ఫైనల్లో, చైనా జంట వాంగ్ చుకిన్-సన్ యింగ్షా మిక్స్‌డ్ డబుల్స్‌లో సోరా మట్సుషిమా-సత్సుకి ఓడోపై 11-4, 11-4, 11-6 తేడాతో విజయం సాధించారు. ఆ తర్వాత మహిళల సింగిల్స్‌లో వాంగ్ మాన్యు 11-6, 11-7, 11-6 తేడాతో మివా హరిమోటోను ఓడించి చైనా ఆధిక్యాన్ని 6-0కి పెంచడంలో సహాయపడింది. ఆ తర్వాత పురుషుల సింగిల్స్‌లో చైనాకు చెందిన లిన్ షిడోంగ్ 6-11, 11-5, 11-6 తేడాతో టోమోకాజు హరిమోటోను ఓడించి జట్టు విజయాన్ని ఖాయం చేశాడు.

# ఐబిపిఎల్ విన్నర్ ముంబై స్మాషర్స్

## ఫైనల్‌లో 5-1తేడాతో హైదరాబాద్ రాయల్స్ ఓటమి




**హైదరాబాద్, డిసెంబరు 8,ప్రభాతవార్త:** ఇండియన్ పికిల్‌బాల్ లీగ్ (ఐబీపీఎల్)లో ముంబై స్మాషర్స్ విజేతగా నిలిచింది. గ్రాండ్ ఫైనల్‌లో స్మాషర్స్ అద్భుత విజయాన్ని నమోదు చేసింది. భారత యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ గుర్తింపుతో జరిగిన ఈ లీగ్ టైటిల్ పోరులో ముంబై జట్టు 5-1 తేడాతో హైదరాబాద్ రాయల్స్‌ను చిత్తు చేసింది. లీగ్ దశలో ఆరో స్థానంలో నిలిచి, చివరి మ్యాచ్ వరకు ఒక్క విజయం కూడా లేని ముంబై, నాకౌట్ దశలో వరుస విజయాలతో అనూహ్యంగా ఫైనల్ చేరి ఛాంపియన్‌గా నిలవడం విశేషం. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సమక్షంలో కేడీ జాదవ్ ఇండోర్ హాల్‌లో ఆదివారం రాత్రి జరిగిన ఈ మ్యాచ్‌లో ముంబై తమ సత్తా చాటింది. ముంబై స్టార్ ప్లేయర్ క్వాంగ్ డుయోంగ్ సింగిల్స్‌లో తేజస్ గులాటిని, డబుల్స్‌లో అమోల్ రామ్‌చందానీతో కలిసి హైదరాబాద్ జోడీని ఓడించి జట్టుకు 20 ఆధిక్యాన్ని అందించారు. నిర్ణయాత్మకమైన గ్రాండ్ ర్యాలీలో కూడా ముంబై 21-14 స్కోరుతో గెలిచి ట్రోఫీని కైవసం చేసుకుంది. లీగ్ ఆద్యంతం అద్భుతంగా రాణించిన క్వాంగ్ డుయోంగ్ పురుషుల విభాగంలో మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్ (ఎంవీపీ) బెస్ట్ సింగిల్స్ ప్లేయర్‌గా నిలవగా, మేగన్ ఫడ్జ్ మహిళల ఎంవీపీ అవార్డును దక్కించుకున్నారు.

# మార్కెట్లకు ఫెడ్‌రిజర్వు భయాలు!

## ఒక్కరోజే బిఎస్ఇలో రూ.7 లక్షలకోట్లు నష్టం

## భారీ నష్టాలతో ముగిసిన సెన్సెక్స్ నిఫ్టీ




**ముంబయి, డిసెంబరు 8:** ఫెడ్‌రిజర్వు వడ్డీరేట్ల భయాలతో ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులు భారీగా విత్‌డ్రా చేయడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ నష్టాలను చవిచూశాయి. ఈ వారం వెలువడనున్న అమెరికా ఫెడరల్ రిజర్వ్ పాలసీ నిర్ణయంపై ఇన్వెస్టర్లు అప్రమత్తత వహించడం, విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు అమ్మకాలు కొనసాగించడంతో అన్ని రంగాల్లో అమ్మకాల ఒత్తిడి పెరగడంతో సూచీలు భారీగా పతనమయ్యాయి. ఒక్కరోజులోనే బిఎస్ఇలో లిస్ట్ అయిన కంపెనీలవిలువ సుమారు రూ.7 లక్షలకోట్లు ఆవిరి అయింది. రూ.463 లక్షలకోట్లకు క్షీణించింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి, బిఎస్ఇ సెన్సెక్స్ 609.68 పాయింట్లు నష్టపోయి 85,102.69 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్ సమయంలో ఒక దశలో 84,875.59 కనిష్ఠ స్థాయిని కూడా తాకింది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ నిఫ్టీ 225.90 పాయింట్లు క్షీణించి 25,960.55 వద్ద ముగిసింది. ఈ వారం యూఎస్ ఫెడ్ పాలసీ నిర్ణయం ఉండటంతో ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరించారు. దేశీయ వృద్ధి గణాంకాలు బలంగా ఉన్నప్పటికీ, ఆర్బీఐ వడ్డీ రేట్లు తగ్గించినా.. అంతర్జాతీయ ద్రవ్య విధాన ఆందోళనలు, ఎడతెరిపిలేని ఎఫ్ఐఐల అమ్మకాలు, రూపాయి బలహీనత వంటివి మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయని జియోజిత్ ఇన్వెస్ట్‌మెంట్స్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ విశ్లేషించారు. జపాన్ బాండ్ల అంశం కూడా ఆందోళనను మరింత పెంచిందన్నారు. సెన్సెక్స్ 30 షేర్లలో టెక్ మహీంద్రా మినహా మిగిలినవన్నీ నష్టాల్లోనే ముగిశాయి. టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్, పవర్‌గ్రిడ్, ఏషియన్ పెయింట్స్, టాటా మోటార్స్, టైటాన్, ఎన్‌టిపిసి, కోటక్ బ్యాంక్ వంటివి ప్రధానంగా నష్టపోయాయి. రంగాల వారీగా చూస్తే నిఫ్టీ ఫైనాన్షియల్ సర్వీసెస్, బ్యాంక్, ఆటో, ఎఫ్ఎంసిజి, ఐటి సూచీలన్నీ పతనమయ్యాయి. బ్రాడర్ మార్కెట్‌లోనూ అమ్మకాల ఒత్తిడి కనిపించింది. నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 2.61 శాతం, నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 1.83 శాతం మేర పడిపోయాయి. మరోవైపు, డాలర్‌తో రూపాయి మారకం విలువ 13 పైసలు క్షీణించి 90.06 వద్ద స్థిరపడింది. ఈ వారంలో వెలువడనున్న ఫెడ్ పాలసీ, భారత ద్రవ్యోల్బణ గణాంకాల నేపథ్యంలో మార్కెట్లలో అస్థిరత కొనసాగే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. బిఎస్ఇ మిడ్‌క్యాప్‌సూచీ 1.73శాతం, స్మాల్‌క్యాప్ సూచీలు 2.20శాతం చొప్పున క్షీణించాయి. బిఎస్ఇలో 950 షేర్లు లాభాలతో ముగిస్తే 3348 కంపెనీలషేర్లు పతనం అయ్యాయి. మరో 198 కంపెనీలషేర్లు స్థిరంగా కొనసాగాయి. ఇక ఎంసిఎక్స్‌లో బంగారం ఫ్యూచర్స్ రూ.1.30,584వద్ద స్థిరపడింది. బ్రెంట్‌ముడిచమురు బ్యారెల్ ఒక్కంటికి 8 సెంట్లు పెరిగి 63.83 డాలర్లుగా కొనసాగాయి.

# స్టార్‌లింక్ సేవలు షురూ!

## నెలవారీ చందా రూ.8600 మాత్రమే!




**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన స్టార్‌లింక్ సంస్థ శాటిలైట్ వ్యవస్థ ద్వారా ఇంటర్నెట్ సేవలు అందించేందుకు భారత్‌లో రంగం సిద్ధమైంది. ఇప్పటికే మన దేశానికి చెందిన జియో, ఎయిర్‌టెల్‌తో స్టార్‌లింక్ సంస్థ ఒప్పందం కుదుర్చుకున్న విషయం తెలి సిందే. త్వరలో ఇండియాలో కమర్షియల్ సేవలు అందించేందుకు సంస్థ సిద్ధమవుతోంది. ఇందులో భాగంగానేనెలవారీ సబ్‌స్క్రి ప్షన్ ప్లాన్ ధరలను సంస్థ తాజాగా వెల్లడించింది. స్టార్‌లింగ్ ఇండియా వెబ్‌సైట్ వెల్లడించిన వివరాల ప్రకారం ఈ సేవలు పొందాలంటే రెసిడెన్షియల్ కస్టమర్లు నెలకు రూ.8,600 చెల్లించాల్సి ఉంటుంది. హార్డ్‌వేర్ కిట్‌కు అదనంగా రూ.34వేలు చెల్లించాలి. ఈప్యాకేజీలో సాటిలైట్ డిష్, వైఫై రౌటర్, మౌంటింగ్ స్టాండ్, కేబుల్స్, పవర్ అడాప్టర్‌తో కూడిన ప్లగ్‌అండ్‌ప్లే కిట్ వినియోగదారులకు ఇవ్వనున్నారు. ఈప్లాన్‌లో అపరిమిత డేటాతోపాటు 30 రోజులపాటుఫ్రీ ట్రయల్‌ను ఆస్వాదించొచ్చు. 99.9 శాతం కంటే ఎక్కువ నెట్‌వర్క్ అప్‌టైమ్‌తో ఎలాంటి ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనైనా నిర్విరామంగా ఇంటర్నెట్‌సేవలు అందుబాటులో ఉంటాయి. వినియోగదారులు దీన్ని కొనుగోలు చేసిన వెంటనే ప్లగ్‌ఇన్ చేసి సేవలను ప్రారంభిం చొచ్చు. అయితే బిజినెస్‌కేటగిరీ చందాలు వివరాలు వెల్లడించలేదు. బంగ్లాదేశ్, భూటాన్, శ్రీలంకల్లో ఈ సేవలు అందుబాటులో ఉన్నట్లు వెబ్‌సైట్‌లో చూపుతోంది. ముందుగా హైదరాబాద్, చండీగఢ్, కోల్‌కత్తా, లక్నో, ముంబయి, నోయిడా వంటినగరాల్లో గేట్‌వే ఎర్త్‌స్టేషన్లను స్పేస్ ఎక్స్ ఏర్పాటుచేస్తున్నట్లు ప్రకటించింది.

# నిలకడగా పసిడి, వెండి ధరలు

**ముంబయి, డిసెంబరు 8:** కొంతకాలంగా పెరుగుతున్న బంగారం ధరలకు సోమవారం స్వస్తి పలికింది. దేశీయ మార్కెట్లో పసిడి ధరలు స్థిరంగా కొనసాగుతుండగా, వెండి ధర స్వల్పంగా పెరిగింది. అంతర్జాతీయంగా నెలకొన్న భౌగోళిక, రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడిగా భావిస్తున్నారు. దీనికి తోడు డాలర్‌తో రూపాయి మారకం విలువ క్షీణించడం కూడా పసిడి ధరలు అధిక స్థాయిలో నిలకడగా ఉండటానికి కారణంగా భావిస్తు న్నారు. సోమవారం ఉదయం మార్కెట్ ధరప్రకారం హైదరాబాద్, విజయవాడ మార్కెట్లలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,30,140 వద్ద స్థిరంగా ఉంది. అదేవిధంగా, 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 1,19,300గా కొనసాగుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి రూ. 1,30,290 పలుకుతుండగా, 22క్యారెట్ల బంగారం రూ.1,19,440 వద్ద ఉంది. ముంబై, చెన్నై, బెంగళూరు వంటి ప్రధాన నగరాల్లో కూడా దాదాపు ఇవేధరలు కొనసాగుతున్నాయి. మరో వైపు వెండిధరలో స్వల్ప పెరుగుదల కనిపించింది. నిన్నటితోపోలిస్తే కేజీ వెండిపై రూ.100 పెరిగింది. దీంతో హైదరాబాద్, విజయవాడలలో కేజీ వెండిధరరూ.1,95,800కి చేరింది. అయితే ఢిల్లీ, ముంబైలలో దీని ధర రూ. 1,89,900గా ఉంది. బంగారం, వెండి ధరలు ప్రాంతాన్ని బట్టి, పన్నులను బట్టి మారుతుంటాయి. కొనుగోలుదారులు గమనించి, తాజా ధరలను తెలుసుకున్న తర్వాతే కొనుగోలు చేయడం మంచిది.

# ఐటి రిఫండ్‌లపై అపోహలు వద్దు

## సిబిడిటి -చీఫ్ రవి అగర్వాల్




**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** ఐటీ రిటర్న్లు ఫైల్ చేసి నెలలు గడుస్తున్నా ఇప్పటికీ చాలామందికి రిఫండ్ రాలేదు. నిత్యం కొన్ని వేల మంది ఇంకా రిఫండ్ కోసం ఎదురుచూస్తూనే ఉన్నారు. ఐటీ రిటర్న్లు కోసం దాఖలు చేసిన వివరాలను సరిచూసుకుని అధికంగా కట్టిన మొత్తాన్ని పన్నుదారుడికి తిరిగివ్వడం చాలా పెద్ద ప్రక్రియ అని సిబిటిడి చీఫ్ రవి అగర్వాల్ తెలిపారు. రిటర్న్లు ఫైలింగ్‌లో పేర్కొన్న లావాదేవీలను పరిశీలించడం, సరిచూసుకోవడానికి కొంత ఆలస్యం జరగడం సాధారణమేనని చెప్పారు. పెద్ద మొత్తంలో రిటర్న్లు కోసం దాఖలు చేసిన వాటిని, అనుమానిత వ్యవహారాలను మరింత నిశితంగా పరిశీలించాల్సి వస్తుందన్నారు. అయితే, ఈ నెలాఖరులోగా అందరికీ టాక్స్ రిఫండ్ చేస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రిటర్న్లు కోసం ఫైలింగ్ చేసినప్పుడు పన్నుదారుడు చేసే ఐదు పొరపాట్ల కారణంగా కూడా రిఫండ్ ఆలస్యం కావొచ్చని ఆయన చెప్పారు. రిఫండ్ కోసం ఎదురుచూస్తుండడం కాకుండా పొరపాట్లు ఉన్నాయా అనేది చెక్ చేసుకోవాలని, ఐటీ శాఖనుంచి వచ్చే మెయిల్స్‌ను ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలని సూచించారు. ఐటీఆర్ ఫైలింగ్‌లో చాలామంది చేసే సాధారణ పొరపాటు బ్యాంకు ఖాతా వివరాల్లో తప్పులు.

ఖాతా నెంబర్ కానీ, ఐఎఫ్ఎస్‌సీ కోడ్ తప్పుగా ఎంటర్ చేయడం వల్ల కానీ రిఫండ్ ఆలస్యమవుతుంది. బ్యాంకు ఖాతాలోని పేరుకు, పాన్ కార్డు మీద ఉన్న పేరు సరిగ్గా మ్యాచ్ కాకపోతే రిఫండ్ ఆలస్యమవుతుంది. ఇన్ కంటాక్స్ పోర్టల్‌లో ప్రి వాలిడేట్ అయిన బ్యాంకు ఖాతాల్లోనే రిఫండ్ జమవుతుంది. ప్రి వాలిడేట్ కాని ఖాతాల విషయంలో రిఫండ్ ఆగిపోతుంది. పాన్ కార్డ్‌ను ఆధార్ కార్డుతో లింక్ చేసుకోవడం తప్పనిసరి. కార్డులను లింక్ చేయని ఖాతాదారులకు చెల్లించాల్సిన రిఫండ్‌ను ఐటీ శాఖ విత్ హోల్డ్ చేస్తుంది. రిఫండ్ కోసం దాఖలు చేసిన మొత్తాన్ని లెక్కించడంలో పొరపాటు చేసినా, మినహాయింపు కోరిన లావాదేవీలు వాలిడ్ కాకపోయినా రిఫండ్‌ను ఆపేసి అధికారులు విచారణ చేపడతారు. ఇన్ కం టాక్స్ ఇ ఫైలింగ్ పోర్టల్‌లోకి వెళ్లి యూజర్ ఐడీ, పాస్ వర్డ్‌తో లాగిన్ కావాలి. ఇ ఫైల్ సెక్షన్‌లో ఇన్‌కంటాక్స్ రిటర్న్లుపై క్లిక్ చేసి వ్యూ ఫైల్డ్ రిటర్న్లును సెలక్ట్ చేయాలి. అక్కడ అసెస్‌మెంట్ ఇయర్ ఆధారంగా రిఫండ్ స్టేటస్ చెక్ చేసుకోవచ్చు.

# ఆనాణేలన్నీ చెల్లుబాటవుతాయ్

## వీడియో విడుదలచేసిన ఆర్బీఐ



**ముంబయి, డిసెంబరు 8:** 50 పైసల నాణేంతో సహా వివిధ విలువలు కలిగిన నాణేలు,నోట్లు చలామణిలోఉన్నాయని భారత రిజర్వుబ్యాంకు స్పష్టం చేసింది. నకిలీ నోట్ల గుర్తింపు, కరెన్సీకి సంబంధించిన అపోహల గురించి ప్రజలకు ఆర్బీఐ ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ ఉంటుంది. తాజాగా, నాణేలపై ప్రజల నెలకొన్న అనుమానాలను నివృత్తి చేసే ప్రయత్నం చేసింది. ఇందులో భాగంగా వాట్సాప్‌ద్వారా వ్యక్తిగతసందేశాలు పంపుతోంది. నాణేలపై అవగాహన కల్పిస్తూ ఒక వీడియోను రూపొందించింది. ఈ వీడియో ప్రకారం, ఒక కొనుగోలుదారు రూ.10నాణేన్ని తీసుకువస్తే, దుకాణదారు అది చెల్లదని చెబుతాడు. అయితే ఆనాణేలు చెల్లుబాటు అవుతాయని కొనుగోలుదారుడు దుకాణదారుకు సమాధానమిస్తాడు. చివరగా, అన్నీ నాణేలు చెల్లుబాటు అవుతాయని రూ.10నాణేంతో మాట్లాడిస్తున్నట్లుగా ఈ వీడియో ఉంటుంది. నాణేలు వేర్వేరు డిజైన్‌లతో ఉన్నప్పటికీ అవన్నీ చలామణిలో ఉన్నాయని ఆర్బీఐ ఈ వీడియో ద్వారా స్పష్టం చేసింది. 50పైసలు, రూ.1, రూ.2, రూ.5, రూ.10, రూ.20 నాణేలు అన్నీ చెల్లుబాటు అవుతాయని ఆర్బీఐ తెలిపింది. నాణేల గురించి తప్పుదోవపట్టించే సమాచారంలేదా వదంతులను నమ్మవద్దని సూచించింది.

# రిజర్వేషన్ వ్యవస్థలో ఎయిరిండియా మార్పులు




**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** విమానయాన సంస్థ ఇండిగోలో కార్యకలాపాలు నిలిచిపోయి, విమానాలు రద్దు కావడంతో టికెట్ ధరలు అమాంతం పెరిగాయి. ఈ పరిణామంపై స్పందించిన పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఎకానమీ క్లాస్ టికెట్ ధరలపై పరిమితులు విధిస్తూ 6న ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలకు అనుగుణంగా ఎయిర్ ఇండియా గ్రూప్ తమ రిజర్వేషన్ సిస్టమ్స్‌లో కొత్త ధరల విధానాన్ని అమలు చేయడం ప్రారంభించింది. ఇప్పటికే ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ఈ మార్పులను పూర్తి చేయగా, ఎయిర్ ఇండియా విమానాల్లో కూడా అన్ని బుకింగ్ ఛానళ్లలో కొత్త ధరలను క్రమంగా అందుబాటులోకి తెస్తున్నట్లు వెల్లడించింది. మరికొన్ని గంటల్లో ఈ మార్పులు అన్ని సిస్టమ్స్‌లో కనిపిస్తాయని తెలిపింది. థర్డ్‌పార్టీ రిజర్వేషన్ ప్లాట్‌ఫామ్‌లతో సమన్వయం చేసుకోవాల్సి ఉన్నందున, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దశలవారీగా ఈ ప్రక్రియను అమలు చేస్తున్నామని ఎయిర్ ఇండియా వివరించింది. ఈ మార్పుల సమయంలో, ప్రభుత్వం నిర్దేశించిన పరిమితి కంటే ఎక్కువ బేస్ ఫేర్‌తో టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికులకు అదనంగా చెల్లించిన మొత్తాన్ని తిరిగి చెల్లిస్తామని కూడా ఎయిర్ ఇండియా స్పష్టం చేసింది. ఇండిగో సంక్షోభం తర్వాత విమానయాన సంస్థల ధరలపై ప్రభుత్వం నిఘా పెట్టింది. పరిస్థితి సాధారణ స్థితికి వచ్చే వరకు టికెట్ ధరలను అదుపులో ఉంచాలని అన్ని సంస్థలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps